చేయడమనే పద్ధతి చాలా ఉచితంగా ఉన్నది. ఇక రెండవ క్లాజులో Three man committee sending the panel of three names విషయంలో కొన్ని మార్పులుచేయవలసి ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఇక ఆర్టికల్ 12 లోని ఐదవ క్లాజుప్రకారం Vice-Chancellor is also an interpreter అనునది అనవసరం. గాన దానిని తొలగించాలని భావిస్తున్నాను. తరువాత ఛార్టర్ 4 ఆర్టికల్ 15 లో సెనేట్‌లో ఉండువారి పేర్లలో విద్యాశాఖ మంత్రిగారి పేరు ఎక్కడా కనుపించలేదు. వారుగూడ సెనేట్‌లో ఉండవలసిన అవసరం ఉంటుందని భావిస్తున్నాను...

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు . అలాంటి సాంప్రదాయం ఎక్కడా లేదు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ : ఆర్టికల్ 15 లోని క్లాజులో లెజస్లేటివ్ అసెంబ్లీయొక్క ప్రాతినిధ్యమే కనుపిస్తున్నది. గాని కౌన్సిల్ ప్రాతినిధ్యం కూడ ఉండుట ముఖ్యమని భావిస్తున్నాను ఇక సెనేట్, సిండికేట్, ఎకడమిక్ కౌన్సిలులోని సభ్యత్వకాలమును ఐదు సంవత్సరములవరకు పొడిగించాలని సూచిస్తున్నాను. ఈ బిల్లును పరిశీలించిన తరువాత ఇది చాలా చక్కగా ఉన్న దని, రాజకీయాలకు అతీతంగా ఉండగలదని భావిస్తూ ఇలాంటి బిల్లును తీసుకు వచ్చిన వారిని అభినందిస్తున్నాను.

"Article II లోని మొదటి రెండు విభాగాలలో యీవిధంగా ఉన్నది : (1) ఛాన్సెలరుచే, (2) ఉపవిభాగము క్రింద ఏర్పరుపబడిన కమిటీ ఎంచిన ముగ్గురువ్యక్తులకు తక్కువ కాకుండ నుండు జాబితానుండి వైస్-ఛాన్సెలరు నియమింపబడవలెను. అయితే ఆవిధముగా ఎంచిన వ్యక్తులలో ఎవరినిగాని ఛాన్సెలర్ ఆమోదించనియెడల ఆయన కమిటీని కొత్తజాబితా పంపవలసిందిగా కోరవచ్చును." అంటే వైస్‌ఛాన్సెలర్ నియామకం విషయంలో కమిటీ ముగ్గురిపేర్లను Governor గారి పరిశీలనకు పంపిస్తుంది ; అయితే Governor గారికి యీ మూడుపేర్లలోని ఎవరిని ఆయన ఎంచనిపక్షంలో మరల పేర్లు పంపించవలసిందని ఆయన కోరవచ్చును.

ఆ Article లోనే 2 వ Clause లో 'ఉప విభాగము (1) లో పేర్కొన బడిన కమిటీలో ముగ్గురు వ్యక్తులుండవలెను, వారిలో ఇద్దరు యూనివర్సిటీలో గాని, ఏదైనా కళాశాలలోగాని, గుర్తింపబడిన సంస్థతోగాని సంబంధములేని వ్యక్తులనుండి నామనిర్దేశము చేయబడవలెను. అన్నారు.

ఈ బిల్లులో ప్రధానమైన విషయం - వైస్‌ఛాన్సెలర్ పదవికి ఎన్నిక లేకపోవడమేనని నేనింతకుముందు మనవిజేసియున్నాను. ఇది చాలా గొప్ప విషయం. యూనివర్సిటీవంటి పెద్ద విద్యాసంస్థలోని Executive Head కు ఎన్నిక పెట్టడంవలన చాలా అనర్థాలు వస్తాయని నేను అనుకొంటున్నాను ఈవిష యాన్ని గురించి చాలా విపులంగా యింతకుముందే శ్రీ రామకృష్ణరాజుగారు మాట్లాడారు. ఈనాడు ప్రజాస్వామ్యంగురించి మనం ఎన్నోవిషయాలు మాట్లాడవచ్చు, కాని ఆచరణదృష్ట్యా, శ్రీ రామకృష్ణరాజుగారు చేసిన ఉపన్యాసమునుండి వైస్‌ఛాన్సెలర్ నియామకం సందర్భంలో election పద్ధతి కంటె selection పద్ధతివుండడమే శ్రేయస్కరమని విశదమవుతుంది. ఒకవేళ election పద్ధతిగనుక వున్నట్లయితే ఛాన్సిలర్ ప్రతివిషయంలోను అసహా యుడుగా, నిర్బంధింపబడినవాడుగా merit ను అనుసరించి తన decision యివ్వలేని పరిస్థితిలో బాధపడడం జరుగుతుంది. అందువలన selection పద్ధతే ఆమోదింపబడ్డది. యూనివర్సిటీవంటి విద్యాసంస్థ విషయంలో యీ పద్ధతి ప్రవేశపెట్టడం మంచిదిగనుక అన్నిపార్టీలవారు, విమర్శకులు, యీవిషయాన్ని పునరాలోచించి, ఏకగ్రీవంగా ఒప్పుకోగలరని ఆశిస్తున్నాను. Election పద్ధతి లేనందువల్ల వైస్-ఛాన్సెలర్ యూనివర్సిటీ విద్యాసంబంధమైన కార్యకలాప ములలో సమర్థవంతంగా పనిచేయడానికి అవకాశం కలుగుతుంది. తరువాత clause : "The Vice-chancellor shall be appointed by the Chancellor from a panel of not less than three persons selected by a committee" అని ఉన్నది.

ఈ విధంగా కాకుండా ముగ్గురు సభ్యులుగల కమిటీవారు విద్యావేత్త లైన ముగ్గురిని పంపించడం వలన, ఈ ముగ్గురిలో ఎవరిని select చేసుకోవా లనే విషయంలో గవర్నరు కొంత యిబ్బంది పడవచ్చు; ఎందుకంటే, పంపిం చిన ముగ్గురూ సమర్థవంతులు, విద్యావేత్తలు అయి ఉంటారు గనుక అందులో ఒకరిని ఏరుకొనే విషయములో గవర్నరు సందిగ్ధావస్థలో పడడానికి కొంత అవకాశ మున్నది. అందువలన కమిటీవారు పేర్లు పంపినప్పుడే ముగ్గురిని గాక, ఇద్దరిని గనుక గవర్నరుగారి సమక్షమునకు పంపించిన యెడల ఆయన ఇబ్బంది కొంతవరకు తీరడానికి అవకాశ మున్నది.

ఇక Article 12, Clause 5 లో ఈ విధముగా నున్నది. "ఈ చట్టము యొక్కయు, శాసనముల యొక్కయు, ఆర్డినెన్సుల యొక్కయు, రెగ్యు లేషన్సు యొక్కయు నిబంధనలకు అర్థవివరణ చేయుటకు ఆయన అధికార మును కలిగి యుండవలెను; నష్టపడిన వ్యక్తి లేదా అధికార వర్గము నిర్ణ యింపబడు కాలములోపల ఛాన్సెలరుకు అప్పీలు చేసుకొనవచ్చును. వారి

నిర్ణయము అంతిమ మైనదిగా నుండవలెను." అని ఉన్నది. దీనివలన వైస్-ఛాన్సెలర్‌కు విస్తృతమైన అధికారాలు యివ్వబడినట్లు విశద మవుతున్నది. వైస్-ఛాన్సెలర్ executive authority గనుక యీ article లో ఉండే అన్ని విషయాలు సక్రమంగా అమలు జరిగేట్లు చూడవలసియున్నది. ఆయనకు వీటికి interpret చేసే అధికారం యిస్తే మొత్తం, executive and judiciary powers రెండు ఒకరి అధీనంలోనే వున్నట్లు అవుతుంది. He is the executive authority and it is not necessary that he should be the interpreting authority also. The judicial function of the laws should not be with the Head of the University. ఒకవేళ ఆ విధంగా లేకపోతే అది మన policy కే విరుద్ధం అవుతుంది. నష్టపడిన వ్యక్తే మరల అధికార వర్గము నిర్ణయింపబడిన కాలములోపల ఛాన్సెలరుకు appeal చేసుకోవచ్చునని అవకాశం కల్పించబడినది. ఇది superfluous గా వుంటుంది. మొదట యిక్కడ interpret చేయడం, మరల పంపించిన పేర్లు నచ్చకపోతే వారు ఛాన్సెలర్‌కు అప్పీలు చేసుకోవడం యిదంతా అనవసరమైనదిగా కనబడుతున్నది గనుక 5 వ Clause లోని మొదటి వాక్యం తీసివేయగలరని భావిస్తున్నాను.

ఛాప్టర్ 4 లోని 14, 15 Clauses ననుసరించి నా అభిప్రాయములు తెలియజేయుచున్నాను. ఒకవేళ విద్యామంత్రిగారు యీ విషయంతో ఏకీభవించకపోవచ్చునేమో. విద్యామంత్రి విద్యాశాఖ విషయంలో ముఖ్యమైన వ్యక్తే గనుక ఆయనకూడ యూనివర్శిటీతో సంబంధం కలిగివుండడం మంచిదని నేను భావిస్తున్నాను. 15 వ Clause (1) ని అనుసరించి కనీసం ఆయన ex-officio member గా నైనా వుండగలరని ఆశిస్తున్నాను

Article 15 లోని 3 వ Clause లో Legislative Assembly నుండి అయిదుగురిని Senate కు ఎన్నుకోవచ్చునని తెలిపారు. మొన్ననే మనం Upper House ను ఎన్నుకున్నాం. Upper House లోని వారంతా పెద్దలు, Body of Elders. అందువలన వారినుండి ప్రతినిధులు ఎవరూ లేకపోవడం బాగుండదు. గనుక కనీసం యిద్దరి సభ్యులను Upper House నుండి ఎన్నుకోవలయునని నేను సూచిస్తున్నాను. ఈ బిల్లు ప్రవేశపెట్టడంవలన యూనివర్శిటీలో వారు సమర్థవంతంగా, విద్యా విషయాలు పరిశీలించగలరని ఆశిస్తున్నాను. మొత్తం మీద యీ బిల్లు చాలా తగింది. Syndicate, Senate, Academic Council లోని కార్యకలాపాలకు ప్రాముఖ్య మివ్వడం చాలా సమంజసంగా వుంది.

Select Committee లో అవసరమైన చిన్న మార్పులతో యీ బిల్లును అంగీకరింపగలరని ఆశిస్తూ, యిటువంటి బిల్లును ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను

* శ్రీ కె. పున్నయ్య (చీపురుపల్లి-రిజర్వుడు): అధ్యక్షా, మన ఎదుట ఉంచిన బిల్లులో ఉన్న వైస్ చాన్సలర్ నియామక పద్ధతి విషయమై చాలా తీవ్రంగా ఆలోచించవలసియున్నది. తొందరపడి పపని చేయరాదని నా అభిప్రాయము. బిల్లులో చెప్పబడిన విషయాలనుబట్టిచూస్తే ఛాన్సలరు విశ్వవిద్యాలయ వ్యవహారాలలో ఎక్కువగా జోక్యం కలిగించుకునే అవకాశం ఉన్నది. ఇదివరలో ఛాన్సలరు విధులు ఇట్లా ఉండేవి: "He shall be the Head of the University and the President of the Senate and shall when present, preside at the meeting of the Senate and at the Convocations of the University" అంతవరకే ఇదివరలో ఉన్న పద్ధతి ప్రకారం. క్రొత్త పద్ధతిప్రకారం వైస్ ఛాన్సలరు నియామక సందర్భంలో కూడా ఎక్కువ జోక్యం కలిగించుకోనడానికి అవకాశం కల్పించారు, ఇది తీవ్రంగా ఆలోచించవలసిన విషయం. ఛాన్సలరు అనేవారే రాష్ట్రమునకు గవర్నరుగా ఉంటారు రాష్ట్రప్రభుత్వమునందు గవర్నరుగా ఉంటూ, విశ్వవిద్యాలయాలకు సంబంధించి ఛాన్సలరుగా సినేటు సమావేశాలకు అధ్యక్షతవహిస్తే బాగా ఉంటుంది. అంతేకాని వైస్ ఛాన్సలరు ఎన్నిక విషయంలో జోక్యం కలిగించుకునే పద్ధతి ఉంటే గవర్నరుకు ఉన్న background, రాజకీయ సాంఘిక సంబంధాలు విశ్వవిద్యాలయాలపై కూడా పనిచేస్తాయని చెప్పకతప్పదు. గవర్నరు అనేవారు creator of politics గా ఉంటున్నారు. వారి రాజకీయ సాంఘిక సంబంధాలు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలరు నియామక సందర్భంలో పనిచేస్తాయని భయంగా ఉన్నది. ఈ పద్ధతిని మనం అమోదించకూడదని నా అభిప్రాయం. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఈ పద్ధతి ఉన్నది; అక్కడి రాజకీయ, సాంఘిక సంబంధాలు, influences పనిచేయుటలేదుకదా అనే వాదను ఉన్నది. ఢిల్లీ విశ్వవిద్యాలయం సంగతి ఎట్లున్నదో తెలియదు. ఆంధ్ర ప్రదేశ్‌లోని రాజకీయాలనుబట్టిచూస్తే ఛాన్సలరుగా ఉన్న గవర్నరుగారు రాజకీయ ప్రభావాలకు లొంగక తప్పదనే అభిప్రాయం నాకు బలంగా ఉన్నది. వైస్ ఛాన్సలరు పదవి చాలా ముఖ్యమైనపదవి. ఇప్పటివరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలోను వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోను వైస్ ఛాన్సలరులు సర్వస్వతంత్ర ప్రతిపత్తిని కలిగి గౌరవింపబడుతూ వస్తున్నారు. ఇకమీదట రాజకీయాలు విశ్వ విద్యాలయాలలో నిత్యం తాండవమాడుతూ ఉంటాయేమో

అనిపిస్తున్నది. వైస్ ఛాన్సలరు పదవి ఆంధ్ర తిరుపతి విశ్వవిద్యాలయములలో వలే ఎన్నికద్వారా నిర్ణయింపబడినట్లయితే మంచిదని నా విశ్వాసం. Uniformity కోసము ఇట్లా చేసినామని ఒక అభిప్రాయం చెబుతున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నిమిత్తమై వేసిన కమిటీ ఇచ్చిన సలహాలను ఉస్మానియా విశ్వ విద్యాలయమునకు అమలు చేయవచ్చును. ఆంధ్ర విశ్వవిద్యాలయాల గురించి కాని తిరుపతి విశ్వవిద్యాలయం గురించి కాని సలహాలనిచ్చే competence ఆ కమిటీకి ఉన్నదా అని నాకు సందేహం కలుగుతున్నది. వారు ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని పద్ధతి సమంజసముగా ఉన్నది, ఆరోగ్యకరంగా ఉన్నది అని ఆ అభిప్రాయపడినట్లయితే ఆ పద్ధతినే ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు అమలు చేస్తే బాగుంటుందని సలహా చెప్పినట్లయితే, ఆ పద్ధతిని ఉస్మానియా విశ్వవిద్యాలయ పొలిమేరలకే confine చేస్తే బాగుంటుంది. కాని ఇతర విశ్వవిద్యాలయ వ్యవహారలలో ఎందుకు కల్పించుకోవాలి? Uniformity అనే పేరుతో old order ను ఎందుకు distrub చేయాలి? ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు సంబంధించికాని తిరుపతి విశ్వవిద్యాలయమునకు సంబంధించికాని వైస్ ఛాన్సలర్ల ఎన్నిక వ్యవహారాల విషయంలో ఇంతవరకు ఎట్టి ఆరోపణలు రాలేదు; ఎట్టి అపవాదులు లేవు, ఇప్పుడు అమలులో ఉన్న పద్ధతియే బాగా ఉంటుందని అందరూ అనుకుంటున్నారు. Uniformity అన్నపుడు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కూడా ఆంధ్ర, తిరుపతి విశ్వవిద్యాలయములలో ఉన్న ఎన్నిక పద్ధతి ప్రవేశపెడితే బాగుంటుంది. కాని క్రొత్తగా నామినేషన్ పద్ధతిని తెచ్చి మూడు విశ్వవిద్యాలయాలకు పెట్టడం సమంజసంగాలేదు. ఇటువంటి uniformity regimentation కు దారి తీస్తుంది. ఇదే మంచి పద్ధతి అనుకుంటే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దీనిని ప్రవేశపెట్టి experiment చేయవచ్చును, మిగిలిన రెండు విశ్వవిద్యాలయాలలోను status quo maintain చేస్తే బాగుంటుంది. Unity in diversity విభిన్న దృక్పథాలలో ఏకత్వానికి మనం అలవాటుపడే ఉన్నాము; అది మన సంస్కృతిలో ఉన్న విషయమే, అంతేకాని uniformity అన్న పేరుతోనో, రంగారెడ్డిగారికి కోపం వస్తుందేమో, ఆవేశపడతారేమో అనే ఉద్దేశంతోనో ఇతర విశ్వవిద్యాలయాలకు ఈ నామినేషన్ పద్ధతిని వ్యాపింపచేయడం మంచిది కాదని నాఅభిప్రాయం. ప్రజాభిప్రాయాన్ని కూడా ఈ సందర్భంలోగమనించాలి. ఇటీవలనే ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ విషయమై చాలా తీవ్రంగా చర్చించింది. వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కూడా తీవ్రమైన చర్చలు జరిగాయి. విశ్వవిద్యాలయ సెనేటులు ఈ పద్ధతిని ఆమోదించరాదని తెలియజేసి యున్నారు.

ఈ పద్ధతికి విద్యావేత్తలు వ్యతిరేకంగా అభిప్రాయ పడుతున్నారు. ప్రజలు కూడా outside the Univertsity and the legislature వ్యతిరేకిస్తున్నారు. ప్రజలు వ్యతిరేకిస్తున్న పద్ధతిని సెనెటర్లు వ్యతిరేకిస్తున్న పద్ధతిని అమలు చేయా లనుకుంటున్నామంటే మనకు ఉన్న అధికారాలనుబట్టి అమలు చేయగలమేమో కాని ప్రజల అభిప్రాయం అందుకు అనుకూలంగాలేదు. ప్రభుత్వం ప్రజల సానుభూతిని కోల్పోతుంచేమో అనిపిస్తుంది. మరొక ముఖ్యవిషయం. Vice-Chancellor being the academic head and the principal executive officer, he should better be elected than nominated ఇదికూడా గమ నించవలసి యున్నది. ఇటువంటి ప్రధానమైన బాధ్యతలను నిర్వహించేవారు సెనేటు అభిమానం చూరగొన్నవారుగా ఉండాలి కాని పైనఉన్నవారు నామి నేట్ చేయడంవల్ల వచ్చినవారుగా ఉండకూడదు. వారు వివిధ కార్యక్రమాలకు సెనేటర్ల ఆమోదం పొందడంకూడా కష్టమే. ఎన్నికద్వారా వైస్ చాన్సలరు వచ్చే పద్ధతి మంచిదికాని నామినేషన్లద్వారా వచ్చేపద్ధతిని అంగీకరించరాదని కోరుతున్నాను.

ఈ Class 2 members విషయంలో donations యిచ్చిన వారిని కూడా చేర్చుకోవాలని చెప్పబడిఉంది. దానిలో ఆక్షేపణలేదు. కొంతమంది మిత్రులు దీనివల్ల దుష్ఫలితాలు వస్తాయంటున్నారు కనుక ఆ membership ని limitd membership చేస్తే బాగుంటుందేమో ఆలోచించాలి. లెజిస్లేటివ్ కౌన్సిలుకు కూడా దీనిలో representation యివ్వాలన్నారు. అదికూడా యీ బిల్లులో పొందుపరచాలని నా అభిప్రాయం. ఉస్మానియా యూనివర్సిటీలో language interest కు Academic Council లో గాని Senate లో గాని ప్రాతినిధ్యం ఉండేటట్లు కనబడడంలేదు. ఆంధ్ర యూనివర్సిటీ, శ్రీ వెంకటేశ్వర యూని వర్సిటీలలో ఉన్నట్లు యిక్కడకూడా ప్రాతినిధ్యం యిస్తే బాగుంటుంది. వైస్ ఛాన్సలరు నియామకం విషయంలో నేను చెప్పిన సలహాలను మంత్రివర్గంవారు తీవ్రంగా ఆలోచించి ప్రజాభిప్రాయాలను, సెనేటర్ల అభిప్రాయాలను మన్నించి ఈ బిల్లులలో సవరణలు తీసుకురావాలని కోరుతున్నాను.

*శ్రీ బి. రత్నసభాపతి (బద్వేలు) : అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మూడు బిల్లులు చాలా ముఖ్యమైనవి. అంతవరకు మనమందరము పరీక్షించిన విషయమే. ఈ బిల్లుమూలంగా ఆంధ్ర యూనివర్సిటీకి సంబంధిం చిన కొన్ని సాంప్రదాయాలను శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి సంబంధించిన కొన్ని సాంప్రదాయాలను మనం మార్పు చేయబోతున్నాం. ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించినంతవరకు ఒక క్రొత్త సాంప్రదాయాన్ని తెచ్చి

చట్టాన్ని కూడా మనం తయారు చేస్తున్నాం విద్యావిధానానికి సంబంధించి నంతవరకు తలచినప్పుడల్లా చట్టాలు చేయడం, వాటిని సవరించడం సాధ్యం కాని విషయం.

[*Smt. T. Lakshmikanthamma in the Chair*]

ఈ బిల్లును మనం చట్టం చేయబోయేముందు ఇందులో ఉన్న విషయాలపై అభిప్రాయం తెలుపడానికి ఒక్క శాసనసభకే కాకుండా, శాసనసభకు బైట ఉన్న మేధావులకు, eminent educationists కు, తదితర ప్రజానీకానికి తగినంత అవకాశం ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ బిల్లులోని క్లాజులపై రాష్ట్రంలోని ప్రజానీకానికి తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చే అవకాశం కలుగలేదని నేను భావిస్తున్నాను. అంతే కాక, ఈ బిల్లును తీసుకువచ్చే ముందు మన ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. ఆ కమిటీవారు చాలా విషయాలు దీర్ఘంగా చర్చించారు. కాని వారి రిపోర్టుయొక్క సారాంశము, వారు చేసిన సిఫార్సులను, ప్రభుత్వం తెచ్చే సవరణలపై వారి అభిప్రాయాలను ఈ శాసనసభ వారికి అందజేయలేదు. ఇందులకు మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఇంతవరకు ఎందుకు అందజేయలేదో కారణాలు అటుంచి కనీసం యీ బిల్లు సెలెక్టు కమిటీలో చర్చకువచ్చే ముందయినా ఆ రిపోర్టు సభ్యులకు అందజేయవలసిన అవసరం ఉంది. ఆ కమిటీవారు ఆంధ్ర యూనివర్సిటీ, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలకు సంబంధించి ప్రభుత్వం తీసుకురాదలచిన సవరణలను ఆమోదిస్తున్నారా? వైస్-ఛాన్సలర్ ఎన్నికకు బదులు నామినేటు చేసే పద్ధతిని ఆ కమిటీవారు ఆమోదిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా? ఏ కారణాల వల్ల ఆ వ్యతిరేకతను త్రోసిపుచ్చి nomination పద్ధతి తీసుకురావలసి వచ్చింది. కొన్ని శతాబ్దాలుగా, తరతరాలుగా ఆంధ్ర యూనివర్సిటీలో వైస్-ఛాన్సలర్‌ను ఎన్నుకునే పద్ధతి అమలులో ఉంది.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : శతాబ్దాలనుంచి ఎక్కడుంది ? ఆంధ్ర యూనివర్సిటీ స్థాపించి సుమారు 30 సంవత్సరాలేకదా అయినది.

శ్రీ బి. రత్నసభాపతి : చిన్న పొరపాటు. కాని ఆంధ్ర యూనివర్సిటీ పుట్టింది మొదలు యిప్పటివరకు వైస్‌ఛాన్సెలరు నామినేషన్ పద్ధతి ఎప్పుడూ అనుసరించలేదు. ఎన్నికపద్ధతి సక్రమంగా నడచినది. అది మంచిదికాదని సెనేటు సభ్యులెవరూ చెప్పలేదు. ఈ సవరణను ఆంధ్ర యూనివర్సిటీ Senate చర్చించి నప్పుడు వ్యతిరేకించారనేది తెలిసినవిషయమే. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ senate వారుకూడా వ్యతిరేకిస్తున్నారు. ఉస్మానియా యూని

వర్సిటీ విషయం తెలియదుగాని ఇక్కడ తెలంగాణా పెద్దల ఉపన్యాసాలు విన్నతరువాత వారికికూడా యీ పద్ధతి యిష్టంలేదని తెలుస్తున్నది. ఇంతమందికి యిష్టంలేని యీ నామినేషన్ పద్ధతిని వారిపైన రుద్దాలనే అభిప్రాయం ప్రభుత్వానికి ఎందుకు కలిగిందో తెలియదు. తరువాత Students Unions కూడా యీ పద్ధతిని వ్యతిరేకిస్తున్నాయి. ఇది చాలా కాలం వుండాల్సిన వ్యవహారం. దీనిని యింత త్వరపడి తీసుకురావలసిన తొందరలేదు. దీనిని దీర్ఘంగా చర్చించి సముచితమైన సవరణలు తీసుకురావలసిన అవసరం వుంది. కనుక ఈ బిల్లును ప్రజాభిప్రాయ సేకరణకు పంపాలనే శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి సవరణను బలపరుస్తున్నాను. 1949 లో డాక్టరు రాధాకృష్ణన్‌గారి అధ్యక్షతను ఒక కమీషనును వేశారు. వారు అన్ని యూనివర్సిటీలకు పోయారు. అక్కడి సెనేటుసభ్యులతో సంప్రదించారు. అక్కడి Vice-Chancellor లను సంప్రదించారు. చాలా evidence ను సంపాదించారు. తరుహాతి దానిపైన సుదీర్ఘమైన రిపోర్టు వ్రాశారు. ప్రత్యేకించి University autonomy గురించి యీ విధముగా వ్రాశారు.

"Freedom of individual development is the basis of demo cracy. Exclusive control of education by the State has been an important factor in facilitating the maintenance of totalitarian tyrannies. In such States institutions of higher learning controlled and managed by Governmental agencies act like mercenaries, promote the political purposes of the State, make them acceptable to an increasign number of their populations and supply them with weapons they need. We must resist in the interests of our own democracy the trend towards the Governmental domination of the educational process. Higher education is undoubtedly an obligation of the State, but State aid is not to be confused with State control over academic policies and practices. Intellectual progress demands the maintennce of the spirit of free enquiry. The pursuit and practice of truth regardless of consequences has been the ambition of Universities.

నేడు ప్రభుత్వం యూనివర్సిటీలకు కొంతవరకు ఆర్థికసహాయం చేయవచ్చు. అంతమాత్రాన autonomous గా వున్న యూనివర్సిటీ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోకూడదని వారు మొట్టమొదటనే చెప్పారు. ఆ ఆశయాలనే యీ బిల్లును రూపొందించే సమయంలో దృష్టిలో పెట్టుకోవాలి. ఈ బిల్లులో University లకు సంపూర్ణమైన autonomy యిచ్చే అవకాశం కనపడడంలేదు.

ఇదివరకు ఉస్మానియా యూనివర్శిటీలో workers strike జరిగింది. ఆ రోజులలో మంత్రిగారితో సంప్రతింపులు జరిపాము. వాళ్ళ grievances, కోరి

కలు accept చేయించడానికి ప్రయత్నము చేశాము. కాని మంత్రిగారు— "కేవలం యూనివర్శిటీ autonomous" అని, "మేము చేయగలిగింది ఏమీ లేదు" అని చెప్పారు. వైస్-ఛాన్సలరుతో మాట్లాడి చేసుకోమన్నారు. నిజానికి వైస్-ఛాన్సలరు చేతులలో ఏమాత్రం అధికారం లేదు. వైస్-ఛాన్సలరును కలిస్తే — titular head గా (నామ్‌కేవాస్తే) ఉన్నానని కార్మికుల విషయమై ప్రభుత్వమే పరిష్కారము చేయాలని చెప్పారు. కాబట్టి మంత్రిగారు యూనివర్శిటీని autonomous అని చెప్పి, యిప్పుడు అధికారాలన్నీ ప్రభుత్వమే తీసుకొనేట్లు మిత్రుడు చెప్పినట్లు glorified గా చేస్తున్నారు. యూనివర్శిటీకి సంపూర్ణంగా autonomous powers యివ్వడానికి ఇందులో క్లాజెస్ ఏమీ లేవు. వైస్-ఛాన్సలరు నియామకం విషయమై ఇందులో అవలంబించబోతున్న విధానం ఏమిటో ముఖ్యంగా పరిశీలించాలి. ఇతర యూనివర్శిటీలలోని అనుభవాన్ని మనము చూడాలి. బెనారస్ యూనివర్శిటీని గురించి శ్రీ ఎ. యల్. మొదలియారుగారు ప్రెసిడెంటుకు ఒక రిపోర్టు యిచ్చారు. అందులో కమిటీని సస్పెండుచేసి వైస్-ఛాన్సలరును ప్రసిడెంటు నామినేట్ చేసేపద్ధతి తీసుకువచ్చారు. ఆరిపోర్టు మంత్రిగారు చదివారనుకుంటాను ఈరోజున ఆంధ్ర యూనివర్శిటీగాని, వెంకటేశ్వర యూనివర్శిటీగాని, ఉస్మానియా యూనివర్శిటీగాని. వైస్-ఛాన్సలరును ఎన్నుకొనే పద్ధతి మనము ఏ విధంగా చేయాలని చూస్తున్నామో, ఆదేపద్ధతి బెనారెస్ యూనివర్శిటీలో యింత కాలంగా ఉంటూవచ్చింది. దానివల్ల వచ్చిన ఫలితం, సారాంశం, లక్ష్మణస్వామి మొదలియార్ గారి రిపోర్టుతో clear గా చెప్పారు.

"This system has created.......The office of the Vice-Chancellor is to be filled by a person selected from among a panel of at leas; three persons recommended by the Executive Council has given rise to the emergence of rival parties."

ఆ రిపోర్టులో ఉన్న ముఖ్యాంశం ఇది:

"That this is the verdict...That the Univerrity has become a hotbed of intrigue, nepotism, corruption and even crimes of various description that it has lost its all-India character."

ఇది లక్ష్మణస్వామి మొదలియార్ గారు ఇచ్చిన రిపోర్టు. ఉస్మానియా యూనివర్సిటీ, వెంకటేశ్వర యూనివర్శిటీ, ఆంధ్రయూనివర్శిటీలలో యిది వరకు ఉన్న సాంప్రదాయాలు తీసేసి, యిప్పుడు ఉస్మానియా యూనివర్శిటీకి క్రొత్తగా ప్యాస్ చేయబోతున్న చట్టములో కూడ బెనారెస్ యూనివర్శిటీలో ఉన్న పద్ధతిని తీసుకువస్తున్నారు. బెనారెస్ యూనివర్శిటీలోని అనుభవం

లక్ష్మణస్వామి మొదలియార్ గారి రిపోర్టువల్ల తెలుస్తోంది. అదేవిధంగా ఈ యూనివర్శిటీస్‌లో కూడ intrigue, nepotism, coruption కు స్థానము యిస్తారా అని అడుగుతున్నాను. అక్కడ విధానమును మనము అనుసరిస్తూ అవేతప్పలు చేసి బాధపడటమా అని అడుగుతున్నాను.

1949-50 సంవత్సరము రాధాకృష్ణన్‌గారి కమీషన్ విచారణ జరిపే రోజులలో ఆంధ్ర యూనివర్శిటీ సెనేటువారు యిచ్చిన సాక్ష్యము ఇక్కడ ఉన్నది. ఆ రోజుల్లో మన మంత్రి పట్టాభిరామారావుగారు సెనేటు మెంబరుగా ఉంటూవచ్చారు. వారు ఆరోజున చెప్పిన అభిప్రాయాలు తెలుపుతున్నాను. ఆరోజున చెప్పిన అభిప్రాయాన్ని వదులుకొని, ఈరోజున ఎందుకు యింత తీవ్రమైన మార్పులు చేయవలసి వచ్చినదో చెప్పమని కోరుతున్నాను. అప్పటి కమీషన్ ముందు వారు సాక్ష్యం యిస్తూ ఈవిధంగా చెప్పారు.

"*Constitution and Control*: Mr. S B. P. Pattabhi Rama Rao moved that the Senate do express the following opinions on the recommendations of the Commission relaving to Constitution and Control. The Senate is of the view that a uniform Constitution for all Universitics or for each type of University is not desirable. That constitution should be framed with reference to local conditions and traditions built up, but that the acadamic element may be strengthened..... ..."

Mr. Pattabhi Rama Rao, the Mover, by way of explanation said that while the University Commission had really taken away the role of the Senate in the Vice-Chancellor election, the Syndicate had made.

వైస్ ఛాన్సలరు నియామకం విషయంలో ఎలెక్షను ఉండితీరాలని పట్టాభి రామారావుగారు యూనివర్శిటీ కమిషన్ విచారణ జరిపే రోజుల్లో స్పష్టంగా చెప్పారు. ఇంతవరకు ఆంధ్రయూనివర్శిటీలో గాని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీలో గాని వైస ఛాన్సలరు పదవికి ఎలెక్షను విధానంవల్ల నష్టములేకపోగా మంచి సాంప్రదాయము సృష్టించబడినటువంటి గౌరవము, ప్రతిష్ట ఆ యూనివర్శిటీసుకు దక్కినది. ఇంత అనుభవం ఉండికూడా, యిప్పుడు unformity అనే పద్ధతి తీసుకువచ్చి, ఉస్మానియా యూనివర్శిటీలో ఒకపద్ధతి అమలుపెట్టబోతున్నాము కనుక ఆంధ్ర యూనివర్శిటీ, వెంకటేశ్వర యూనివర్శిటీలలో కూడ అదే పద్ధతి తీసుకువస్తున్నామంటున్నారు. అది ఉస్మానియా యూనివర్శిటీకి చాలా మంచి పద్ధతిఅయితే, ఇక్కడి పరిస్థితులకు అనుగుణ్యంగా ఉంటుందని సెనేట్ కోరితే పంచుటలో అర్థము ఉన్నదిగాని ఆంధ్ర యూనివర్శిటీకి, వెంక

టేశ్వర యూనివర్సిటీకి సంబంధించినంతవరకు గతములో అనుభవమునుబట్టి ఎలెక్షన్ పద్ధతి బాగున్నదని అనుకొన్నాము, పట్టాభిరామారావుగారు కూడా యూనివర్సిటీస్ కమిషన్‌ముందు అదే (ఎలెక్షన్) పద్ధతి బాగున్నదని చెప్పారు. తెలంగాణాకు సంబంధించినంతవరకు, ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి నంతవరకు ఇక్కడివారి అభిప్రాయాలు తీసుకొని చేయవలసి యుంటుంది. ఆంధ్ర యూనివర్సిటీ, వెంకటేశ్వర యూనివర్సిటీకి సంబంధించి defer చేయండి Public opinon అడగండి, Senates ను అడగండి— అని కోరుతున్నాను. ఆ రెండు యూనివర్సిటీస్‌కు సంబంధించినంతవరకు ఎలెక్షను విధానం మన అనుభవమునుబట్టి బాగానే ఉన్నది. ఆ Principle మంచిదే. అందువల్ల ప్రజాభిప్రాయము, ప్రముఖ విద్యావేత్తల అభిప్రాయము, సెనేట్స్ అభిప్రాయము సేకరించేవరకు దీనిని ప్రక్కనపెట్టమని చెబుతున్నాను.

యూనివర్శిటీస్‌కు సంబంధించినంతవరకు మన విద్యా సంస్థలకు సంబంధించినంతవరకు భాషా ప్రాధాన్యత కూడా చర్చించవలసిన అవసరం ఉన్నదనుకుంటాను. భాషకు సంబంధించినంతవరకు యీ బిల్లులో ఎట్టి ప్రసక్తిలేదు. ఈ భాష విషయం వచ్చినప్పుడల్లా, ముఖ్యమంత్రిగారు విద్యా మంత్రిగారు ఇంగ్లీషు భాషకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేటట్లు మాట్లాడుతున్నారు సెంటిమెంటల్ పాయింట్స్‌తో, ఎకడమిక్ పాయింట్స్‌తో చూడటమేకాకుండా, ఎకనమిక్ పాయింట్ ఆఫ్ వ్యూ తో చూచినప్పటికీ, మన రాష్ట్రంలో మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వవలసిఉన్నదని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ప్రభుత్వం తన ప్రిస్టేజ్ కొరకు ఏమాట చెప్పినప్పటికీ, ఆ మాటనే ఎప్పుడూ పట్టుకోవలసిన అవసరంలేదని చెబుతున్నాను. ఇంగ్లీషు అఫిషియల్ లాంగ్వేజిగా ఉన్నంతవరకు మన రాష్ట్రం అభివృద్ధి చెందదని మనవిచేస్తున్నాను. కాబట్టి, వ్యక్తి అభివృద్ధికొరకు అవసరమైన భాష ఏదైతే ఉన్నదో, ఆ భాషలో మాతృభాషలో యూనివర్శిటీ విద్యాబోధన జరగాలని కోరుతున్నాను. ప్రభుత్వ వ్యవహారాలు కూడ తెనుగు భాషలో.........

మిస్టర్ చైర్‌మన్ : మీ టైమ్ అయిపోయింది.

శ్రీ పి. సుందరయ్య : నా టైమ్‌లో ఐదు నిమిషాలు ఇస్తున్నాను. మాట్లాడనివ్వండి.

శ్రీ బి. రత్నసభాపతి : ఎకనమిక్ పాయింట్ ఆఫ్ వ్యూ తో యీ భాషా సమస్యను ఆలోచించాలి. ఈరోజు ఇంగ్లీషుభాష వచ్చినవారికిమాత్రమే ఉద్యోగాలు లభిస్తున్నాయి. కేవలం ధనవంతులకు, ప్రివిలేజ్‌డు పొజిషనులో

ఉన్నవారికి, మంత్రుల కొడుకులకు మాత్రమే ఉద్యోగాలు దొరికే అవకాశం కలుగుతున్నది. ప్రతి వ్యక్తియొక్క ఆర్థిక సమస్యలు పరిష్కారం కావాలంటే, ప్రతివాడికి అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలంటే, మాతృభాషలో ప్రభుత్వ వ్యవహారాలు, కాలేజీలలో, హైస్కూల్సులో విద్యాబోధన జరగాల్సి ఉన్నది మాతృభాషను ప్రధాన భాషగా ఏర్పాటుచేసి ప్రభుత్వ యంత్రాంగాన్ని నడపవలసి ఉన్నది వ్యక్తి అభివృద్ధి కావాలన్నా, జాతి అభివృద్ధి కావాలన్నా ప్రభుత్వం వెంటనే మాతృభాషను అఫీషియల్ లాంగ్వేజిగా చేయవలసిన అవసరం ఉన్నది. కొందరు ఉన్మాదులు హిందీని ఆల్ ఇండియా భాషగా పెట్టాలని వాదించటంవల్ల ప్రజలయొక్క అసలు సమస్య మఱ్యపెట్టబడుతున్నదని రావి నారాయణరెడ్డిగారు చెప్పారు. వారు చెప్పిన ఉన్మాదులు దేశంలో ఉన్నారని నేను చెప్పనుగాని, ఒక విషయం మాత్రం జరుగుతున్నది. ఇంగ్లీషు భాష ఉండాలని ఉన్మాదంతో వాదనచేసే వారు కొందరు, వారికి వ్యతిరేకంగా హిందీ ఉండాలని వాదించేవారు కొందరు. వీరిద్దరి వాదనలమధ్య. ప్రజలయొక్క అసలు సమస్య - తమ మాతృభాష- మఱ్యపడిపోతోంది. వారి వాదనలవల్ల మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వకపోవటం జరుగుతున్నది. దానివల్ల వ్యక్తి అభివృద్ధి అవటానికి అవకాశం లేకుండా పోతోంది. ఆర్థిక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నవి. ఈ ఎకనమిక్ పాయింట్ ఆఫ్ వ్యూతో ప్రభుత్వం ఆలోచించి చూస్తే కాలేజీలలో, స్కూల్సులో, యూనివర్సిటీలలో, ప్రభుత్వ యంత్రాంగంలో మాతృభాషను ప్రవేశపెట్టవలసి ఉన్నది. యూనివర్సిటీలలో, కాలేజీలలో విద్యాబోధన మాతృభాషలో జరగటానికి అవసరమైన సవరణ చేయటానికి సెలక్టుకమిటీకి తగినటువంటి అవకాశం ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ పరిపాలనలో, యూనివర్సిటీలలో మాతృభాష ప్రవేశపెట్టనంతవరకు ఏ సమస్య పరిష్కారం కావటానికి అవకాశము లేదని చెబుతున్నాను. మాతృభాషలో అన్ని వ్యవహారాలు జరగకపోతే ప్రజాస్వామ్యం వర్ధిల్లదని నేను మనవి చేస్తున్నాను. ఏ రోజు అయితే, ప్రభుత్వ యంత్రంలో, యూనివర్సిటీలలో, కాలేజీలలో, స్కూల్సులో మాతృభాషలో వ్యవహారం సాగింపబడతాయో, ఆ రోజున మాత్రమే ప్రతి సమస్య పరిష్కారం కావటానికి అవకాశం ఉన్నది. అప్పుడే మనం ఆశించిన డెమాక్రసీ వర్ధిల్లటానికి అవకాశం ఉన్నది. వైస్-ఛాన్సలర్ ఏ విధంగా నియమింపబడాలి అనే విషయం సెలక్టుకమిటీ బాగా పరిశీలనచేసి, నిర్ణయం చేయాలని, యూనివర్సిటీలలో

తెలుగు భాషలో విద్యాబోధన జరగటానికి వీలైనవిధంగా సవరించాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఈ యూనివర్సిటీ బిల్లుమీద మా పార్టీ తరపున రావి నారాయణరెడ్డిగారు కొన్ని అభిప్రాయాలు వెల్లడించారు. వాటిని నేను తిరిగి పునరుద్ఘాటించవలసిన అవసరం లేదు. వారి ఉపన్యాసంలో రానటువంటి విషయాలు నేను ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. యూనివర్సిటీల యొక్క అటానమీ కాపాడుతూ విద్యావిధానాన్ని చాలా జాగ్రత్తగా ముందుకు తీసుకుపోయేదానికి నామినేషన్ పద్ధతి ద్వారా వైస్-ఛాన్సలర్ నియామకం చేస్తామని, ఆ విధంగా విశ్వవిద్యాలయాల అటానమీ కాపాడుతామని ప్రభుత్వం చెబుతోంది. రామకృష్ణరాజుగారు ఎన్నికలవల్ల వచ్చే ప్రమాదాలను చెబుతూ, ఎన్నికలలో వోట్లు ఇచ్చేవారు అదిచేయమని, ఇది చేయమని అడుగుతారు అని అన్నారు. ఈ వైస్-ఛాన్సలర్ నియామకం ఎన్నిక ద్వారా జరిగితే, వారికి వోటు యిచ్చినవారంతా "అవి చేయమని, ఇవి చేయమని" వారిని బాధపెడతారని, వైస్-ఛాన్సలర్‌గారు ఆ బాధ పడలేరని, అందువల్ల ఎన్నికల పద్ధతిన వారిని నియమించటం తృణీకరించాలని, రామకృష్ణ రాజుగారు చెప్పారు. అదే వాదాన్ని కొంతవరకు లాగి చూస్తే, ఒక సంగతి బోధపడుతుంది. ప్రజలచేత ఎన్నుకోబడిన శాసన సభ్యులను కూడా "మాకు ఆ పనులు చేయండి, ఈ పనులు చేయండి" అని ప్రజలు అడుగుతుంటారు. అటువంటప్పుడు ఈ శాసనసభ ఉండటమే మంచిది కాదని అంటామా ? వారియొక్క వోటు తీసుకొని వచ్చినపుడు, వారికి మేలు కలిగే పనులు చేయవలెను. "ప్రజలు ఆ పనులు చేయమంటున్నారు, ఈ పనులు చేయమంటున్నారు. వారి బాధ పడలేకుండా ఉన్నాము" అని చెప్పి, ఎన్నికల పద్ధతిని ఎత్తివేయమనే ధోరణిలో వాదించడం ఈ ఇరవైయో శతాబ్దంలో, ఈ ప్రజాస్వామిక యుగంలో ఎంతవరకు సబబో ఆలోచించాలి. ప్రజలచేత ఎన్నుకోబడిన శాసన సభ ఉండకూడదని చెప్పడం ఎంత తప్పో, ఎన్నికలద్వారా కాకుండా నామినేషన్ ద్వారా వైస్-ఛాన్సలర్‌ను నియమించాలనటం అంత తప్పు. ఎన్నికల ద్వారా సరైనటువంటి వ్యక్తిని ఎన్నుకోవటం సాధ్యంకాదని చెప్పే వాదన బట్టి చూస్తే, ఈ నాడు ప్రజలచేతఎన్నుకోబడిన పండిట్ నెహ్రూ ఉండటంకూడ పొరపాటని చెప్పవచ్చును. వారుకూడ కొందరి వోట్లు తీసుకొని ఎన్నిక అయ్యారు. వారికి వోట్లుఇచ్చినవారు వారిని "ఆపని చేయండి, ఈపని చేయండి" అని బాధ పెట్టవచ్చును. కాబట్టి ఎన్నికలద్వారా సరైనటువంటి వ్యక్తిని ఎన్నుకోవడం సాధ్యంకాదని చెప్పే వాదన సరైనది కాదు. ఈ నాడు, యూ

20 వ శతాబ్దంలో, పదేళ్ళనుండి రాజ్యాంగచట్టం అమలు జరుగుతుండగా, ఇటువంటి వాదన చేయటం చాలా అనర్థదాయకము. ఆ వాదంలో అర్థంలేదని చెప్పవలసి ఉన్నది. నిజంగా విద్యావిధానం అభివృద్ధిపొందే రీతిగా ప్రభుత్వం యీ బిల్లు తెచ్చిందా అంటే లేదు, పేరుకు మాత్రమే యూనివర్సిటీస్ అటానమస్‌గా ఉండేటట్లు యీ విశ్వవిద్యాలయాల బిల్లు తీసుకువచ్చారు. యూనివర్సిటీలలో, కాలేజీలలో మాతృభాషలో విద్యాబోధన జరగాలని యీ నాడు ప్రజలు కోరుతున్నారు మాతృభాషలో విద్యాబోధన జరపటానికి ఇంతవరకు యూనివర్సిటీ అధికారులు వ్యతిరేకిస్తూ వచ్చారు. ప్రజలచేత ఎన్నుకోబడిన యీ ప్రభుత్వం కోరిక ప్రకారం, యూనివర్సిటీలలో మాతృభాషలో విద్యాబోధన జరపటానికి వీలయ్యే రీతిగా యీ బిల్లులను సవరించవలసి ఉంటుంది. "ఈ విధంగా యూనివర్సిటీ చేయాలి" అని శాసించే దానికి ప్రభుత్వానికి అవకాశం ఉండాలి. మద్రాసు యూనివర్సిటీ విషయంలో అటువంటి పేచీలు ఉన్నవి. అటువంటి పేచీలు ఇక్కడ రావచ్చును. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా, విద్యావిధానం ఏ విధంగా ఉండాలనేది — ఒక జనరల్ పాలసీ — నిర్దేశించే అధికారం ప్రభుత్వానికి, ఈ శాసనసభకు ఎప్పుడూ ఉంటుంది. ఆ విధంగా ఖచ్చితంగా ప్రభుత్వం చేయవచ్చును.

ఒక పర్యాయము general policy ని నిర్దేశించిన తరువాత ఆ policy ని అమలుపరచడములో ప్రభుత్వం కాని, Vice-Chancellor గాని జోక్యము కలిగించుకోకూడదు అని చెప్పడము ప్రభుత్వముమీదఉన్నది. ప్రజలచేత ఎన్నుకోబడిన వ్యక్తి విశ్వవిద్యాలయము యొక్క స్వాతంత్ర్యాన్ని ఏ విధముగాను పాడుచేస్తాడని నేను అనుకోవడములేదు. ఒకసారి general policy ని నిర్దేశించిన తరువాత దానిప్రకారము విశ్వవిద్యాలయము అమలు జరపటానికి నాకేమీ అభ్యంతరములేదు ఆ general policy ని గందరగోళముగా వినియోగించినట్లయితే, దానికి ఒక Inquiry Committee ని వేసి, దాని ద్వారా Inquiry చేయించి, ఆ విషయాలను తీసుకునివచ్చి చెప్పటానికి ప్రభుత్వానికి ఒక general power ఇస్తే అందుకు నాకేమి అభ్యంతరములేదు. విశ్వవిద్యాలయము యొక్క దైనందిన వ్యవహారాలలో జోక్యము కలిగించుకోవడమే కాదు. లోపాలు ఏవైనా ఉంటే, వాటిని విచారించి, సరిచేయటానికి కావలసిన మార్గాలను సూచించటానికి అవకాశము ప్రభుత్వము కలుగజేయవచ్చు. శ్రీ రంగారెడ్డిగారు యిచ్చిన వాగ్దానము యొక్క సారాంశమేమిటో నిన్న వారే వివరించారు. వెంకటేశ్వర యూనివర్సిటీలో ఏ విధముగా ఉన్నదో ఆక్షేపకారము చేస్తామని

వాగ్దానము చేశానని అన్నారు. వారు ఇచ్చినది వాగ్దానము కాదు. సలహా అనే చెప్పాలి. వారుయిచ్చిన వాగ్దానమును సర్దుకోటానికి వారావిధముగ చెప్పారు. అది వారియొక్క సాహసము తప్ప మరేమికాదు. వారు చేసిన వాగ్దానమును ఆ విధముగ సమర్థించుకున్నారంటే, ఎవరికైనా నమ్మకముఉంటే ఉండవచ్చు గాని, నాకు మాత్రము వారు చెప్పినది సంతృప్తి కలగడములేదు. Nominated Vice-Chancellor యీ రోజున తీసుకునిరావడమా, లేకపోతే Elected Vice-Chancellor ఉండాలా అనే సమస్య వచ్చినప్పుడు ఏమైనాసరే యీ రోజున ఆంధ్ర తెలంగాణాల మధ్య ఉన్న విభేదాలను బట్టి యీ సమస్య తెలంగాణా ప్రజలముందు ఏ రీతిగా వచ్చిందో అది మనస్సులో పెట్టుకున్నప్పుడు Nominated Vice-Chancellor ను తీసుకునిరావడము సరైనపద్ధతి కాదు. దీనిని విద్యావేత్తలు అందరు అంగీకరించినప్పటికినీ యీ రోజున అలాంటి బిల్లును తీసుకునిరావద్దు, అది ఆంధ్ర, తెలంగాణాల మధ్య సమైక్యానికి దారి తీయదు అని చెప్పినప్పుడు, యీ బిల్లును తీసుకునిరాకుండావుండాల్సింది. ఎందుకంటే డాక్టరు డి. యస్. రెడ్డిగారిని నియమించేటప్పుడే అనవసరమైన ఆందోళన, గందరగోళము బయలుదేరింది. ఆ గందరగోళము అంతా పోయి, ఒక విధమైన సద్భావము వారియందు కలిగేటంతవరకు యిలాంటి మార్పులు చేయకండి. ఇక్కడ ఉన్న విద్యావేత్తలు అందరు ఎన్నికల ద్వారానే Vice-Chancellor నియామకము కోరుతున్నారు అని చెప్పడము జరిగిందని శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు ఇక్కడ శాసనసభలో చెప్పారు. దానిని అనుసరించే ప్రభుత్వం Osmania University యొక్క Charter ను మార్చి, ముందు ఎన్నికలు జరిపిన తరువాత, రెండు మూడు సంవత్సరములు జరిగిన తరువాత అప్పుడు కావాలంటే యీ nominated Vice-Chancellor పద్ధతే విద్యావిధానాన్ని ముందుకు తీసుకుని పోవటానికి సరైన పద్ధతి అని ఇది వారియొక్క మెజారిటీ అనుకునే టట్లయితేగాని, లేకపోతే విద్యావేత్తలు అధిక సంఖ్యాకులు అనుకునేటట్లయితే గాని, ఆ రోజున దాన్ని తీసుకునివస్తే అప్పుడు దానికి మొదట్లో తప్పుడు అర్థము చేసుకున్నామని అనుకోటానికి వీలుంటుంది. కాని అలాంటి Osmania University లో ఎన్నికలు రద్దుచేస్తూ, Vice-Chancellor ను నామినేషన్ పద్ధతిలో చేస్తూ, ఆ రెండు University లలో కూడ మేము nominated Vice-Chancellor పద్ధతే పెట్టాము. అని మంత్రిగారు చెప్పారు. మూడు Universities కు ఒకే విధమైన పద్ధతిలో చేయాలనే వాదన ఎవ్వరినీ కూడ సంతృప్తిపరచడము లేదు. ఇంతవరకు తాత్కాలికంగా ఆంధ్ర తెలంగాణ ప్రజల మధ్య కూర్చిన సుహృద్భావాన్ని చెడగొట్టటానికి మాత్రమే

అది దారి తీస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ప్రతిపక్షము తరఫున ప్రభుత్వానికి తెలియజేశాను. ఇది క్రొత్త విషయము ఏమీ కాదు, ప్రతిపక్షముయొక్క మాటలకు విలువ ఉన్నట్లుగా కన్పించదు. అందుకే నిన్నటి దినము సంజీవరెడ్డిగారు కూడ "ప్రతిపక్షమువారు శ్రీ చెన్నారెడ్డిగారిని బలపరుస్తున్నారు. బలపరిస్తే దానివల్ల ప్రతిపక్షమువారికి చెన్నారెడ్డిగారికి మధ్య ఉన్న సంబంధము ఏమిటో నాకు అర్థము కావడములేదు. బలపరుస్తూన్నందువల్ల మాకు కొంపమునిగిపోయేది ఏమీలేదు. It matters very little." అని చెప్పారు. ఇదేనా, ప్రతిపక్షమునకు ఇచ్చే విలువ అని అడుగుతున్నాను. వారి పక్షములో వారు విమర్శిస్తూ మాట్లాడుతూన్నప్పుడు వారు చూపించే అసహనము - అది బహుశః వారి పార్టీ వ్యవహారాలు అనుకోండి - మరేమైనా కానివ్వండి. కాని ప్రతిపక్షమునకు అంతకంటే ఎక్కువ సహనము కాని, గౌరవము కాని చూపిస్తారని అనుకోటానికి వీలుకాదు. అందువల్ల ఈ రోజున ఇలాంటి బిల్లును తీసుకునిరావడమువల్ల ప్రజానీకములో కలిగిన అభిప్రాయము ఏమిటంటే— శ్రీ డి. యస్. రెడ్డిగారు పెద్ద విద్యావేత్త కాదని మేము దెబ్బలాడదలచుకోలేదు —కాని ఆయన ఆంధ్రలో సంపాదించుకున్న గౌరవాన్నిబట్టి ఆంధ్ర తెలంగాణాల ప్రజలమధ్య విభేదాలు ఉంటున్నప్పుడు, యిలాంటి nominated Vice-Chancellor తీసుకుని వచ్చేపద్ధతి ఇక్కడున్నవారు ఇష్టపడకుండా ఉండిన సమయములో, అలాంటి పెద్ద విద్యావేత్తను తీసుకుని వస్తే, అది వారియొక్క గౌరవానికి, ప్రతిష్టకు భంగముకలగబోతుందని అవి చెడగొట్టటానికే దారి తీస్తుందని స్పష్టముగ తెలిసిన తరువాతకూడ, ఆయనను నామినేటుచేసి ఇక్కడ Osmania Universityకి వేశారు. అది తప్పు అని తెలుసుకున్న తరువాత, ప్రభుత్వము తను చేసిన తప్పును సర్దుకోటానికి బదులు ఈ పద్ధతి యీ ఉస్మానియా యూనివర్సిటీకే గాదు, ఇది మిగతా రెండు యూనివర్సిటీలకుకూడ ఇదే పద్ధతి పెట్టుతున్నామని యీ బిల్లు తెచ్చారు. అక్కడ విద్యావేత్తలు, సెనేటులో వ్యతిరేకిస్తూ తీర్మానము చేసినప్పటికినీ, అక్కడకూడ ఇదే పద్ధతి అవలంబించుచున్నామని చెప్పి యిక్కడ చేసిన తప్పును సర్దుకోటానికి చేసినపని ఇది. ఈ విధముగ చేయడము, సమర్థించుకోటానికి ప్రయత్నము చేస్తున్నారంటే, అది బహుశా మాకు శాసనసభలో మెజారిటీ ఉన్నది, దీనిని ప్యాసు చేయించుకోగలము అన్న ధైర్యముతో తెచ్చారని చెప్పవలసి ఉంటుంది. ప్రజలు ఎన్నికద్వారానే కావాలి, nomination ద్వారా వద్దు అని తెలియజేస్తున్నప్పటికినీ, ఈవిధముగ ప్రభుత్వం చేయడము వాంఛనీయము కాదు. ఈ విధముగ చేయడమంటే యూనివర్సిటీలకు అదివరకు ఉంటున్న ఉన్నతను, ప్రతిష్టను,

స్వాతంత్ర్యమును ఎంతవరకు గౌరవప్రదముగ ఉంచగలరో. దానిని ప్రజలు ఎంతవరకు గౌరవిస్తారో చూడాలి. రోజురోజు ఉన్న వ్యవహారములలో ఎంత వరకు గౌరవిస్తున్నదినీ స్పష్టముగ కనబడుతున్నది. అసలు యీ బిల్లును చూస్తే Chancellor కు నామినేటుచేసే అధికారాలు చాలా ఇచ్చారు అందులో ముఖ్య మంత్రిగారు చెప్పినదేమిటంటే Governor by virtue of his office chancellor అవుతారు గాని, he does not act as Governor, అంటే Chancellor ను చేసిన తరువాత గవర్నరుగా పనిచేయరు. దానికి సమాధానంగా Chancellorగా ఉన్నప్పుడుఆయన విచక్షణాపూరితంగా పనిచేస్తారని అంటున్నారు. ఈ position constitutional అవునా కాదా అనే ప్రశ్న వస్తున్నది. By virtue of his office అనే పదములు చేర్చినప్పుడు, ఆయన విచక్షణతో పనిచేయాలన్నప్పుడు, అది Legal Department సలహాతీసుకుంటే, వారు విచక్షణతో వ్యవహరించవచ్చునని అన్నారట. కాని అందులో నాకు ఇంకొక అనుమానముకూడ కలుగుతున్నది. ఒక వేళ నిజముగ విచక్షణతోనే, మంత్రివర్గము సలహాలపైన కాకుండా, లేకపోతే మన రంగారెడ్డిగారు చెప్పినట్లు కాకుండా, మంత్రివర్గము ఇచ్చే సలహాలనుబట్టి కాకుండా స్వతంత్రముగ విచక్షణతోనే వ్యవహరిస్తారనేటట్లయితే ప్రజలతో సంబంధము లేకుండా ఏవిధముగ వ్యవహరించగలరు ? రాజ్యాంగచట్టము ప్రకారము గవర్నరు పదవికి ఏ రాష్ట్రములవారు ఆ రాష్ట్రమునకు గవర్నరుగా ఉండ కూడదని ఉన్నది. అంటే గవర్నరుగ ఉండేవారు ఆ రాష్ట్రములోని వ్యవహారాలు తెలియటానికి వీలుండదు. గవర్నరు పదవికి వచ్చే ఆయన పొరుగు రాష్ట్రమునుంచి వచ్చినవారుగా ఉండాలని అంటున్నారు. అప్పుడు మన విశ్వ విద్యాలయముల వ్యవహారములలో విద్యావిధానమును గురించిన విషయాలలో అందులో రోజు రోజు వ్యవహారాల సంబంధము లేకుండా ఉన్న ఆయన ఈ మూడు యూనివర్సిటీలకు ఎవరు ఎక్కడ Vice-Chancellor గా ఉండాలి, ఏ professor ను నామినేటు చేయాలి ? ఏ ఏ విషయాలలో జోక్యము కలిగించుకోవాలి ? అనేటటువంటి విషయాలలో వేలుపెట్టేటట్లయితే అది ఉపయోగముగ ఉంటుందా ? లేకపోతే అలాంటి విధానము యూనివర్సిటీలకు ఎక్కువ నష్టదాయముగ ఉంటుందా ? లేకపోతే కేవలము మంత్రివర్గము వారి సలహాల పైననే ఆయన వ్యవహరించేటట్లయితే, అప్పుడు యీ Chancellor పదవి అవసరమే ఉండదు. దానిని తీసివేసి, ప్రభుత్వం యొక్క సలహాల ప్రకారము చేయవచ్చు. అప్పుడు ఏ గొడవ లేకుండా పోతుంది గదా. అందువల్లనే యిలాంటి విధానాన్ని మా పార్టీ ఒప్పుకోదు గనుక దీనిని వ్యతిరేకిస్తున్నది.

ఆంధ్రరాష్ట్రం వేరుగ ఉన్నప్పుడు తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీ బిల్లు వచ్చినప్పుడు ప్రతిపక్షం చాల బలంగా ఉన్నది. కాబట్టి గవర్నరు Vice-Chancellor గా ఉండడానికి వీలులేదు. Chief Justice ను పెట్టాలని ఆరోజు ఒక ప్రతిపాదన తీసుకురావడం జరిగింది. అది pass అయింది. మళ్లీ ఎన్నికలయి కాంగ్రెసు ప్రభుత్వానికి మెజారిటి వచ్చినతరువాత దానిని రద్దుచేశారు. ఎందుకు రద్దుచేశారు అంటే ఆరోజు స్పష్టంగా శాసనసభావేదికలోనే చెప్పారు. "Chief Justice గారు, మేము చెప్పినరీతిగా నియామకం చేయడంలేదు. కొన్ని యిబ్బందులు కలుగుతున్నాయి." అని. అందుచేత Chancellor ను చేస్తే మా అభ్యర్ధన ప్రకారం చేయవలసి ఉంటుంది కాబట్టి తప్పనిసరిగా Chancellor ను చేస్తున్నాం అనేదికూడా ఆరోజు అంగీకరించక తప్పిందికాదు. దానినిబట్టి ఈ Chancellor చేత nominate చేయబడినటువంటి Vice-Chancellor కూడా ప్రభుత్వం ఏరీతిగా చెపితే ఆరీతిగా చేయడంతప్ప ఇంకొకటేమి కాదనేది స్పష్టం అవుతున్నది. అసలీ అలంకారప్రాయమైన Chancellor పదవే లేకుండాచేసి Vice-chancellor కే సర్వాధికారాలు ఎందుకు యివ్వకూడదు? ఏవ్యక్తికి ఐనాసరే కొన్ని qualifications ఉండాలి. Vice-Chancellor కు కూడా కొన్ని qualifications పెట్టి అటువంటివానినే Senate ఎన్నుకోవాలని ఎందుకు పెట్ట కూడదు? అల్లాపెట్టి ఎన్నుకొన్న తరువాత Vice-Chancellor కే అన్నివిష యాలలో సర్వాధికారాలు కలిగి ఉండే రీతిగా Syndicate కు లోబడి, Senate కు లోబడి వ్యవహరించేదానికోసం ఎందుకని అధికారాలు యివ్వ కూడదు? మధ్యలో ఈ Chancellor బెడద ఎందుకు? అసలీ Senate కు ఈ బిల్లులో మొదటి నుంచి ఆఖరువరకు ఏమైన విలువ యిచ్చారా, అంటే నాకేమి కనపడలేదు. Senate కు సంబంధించిన బ్రహ్మాండమైన గ్రంథమంతా దీనిలో ఉన్నది. కాని Senate అధికారాలుమాత్రం పూజ్యం. సర్వాధికారాలు Syndicate కు, Vice-Chancellor కే ఉన్నాయి Syndicate, statutes చేయ వచ్చు. Ordinance చేయవచ్చు. ఈ Ordinance, statutes రోజురోజు వ్యవహా రాలలో చేసిన తరువాత Senate కు పోతుంది. అక్కడ మూడింట రెండు పాళ్ళు యిదితప్పు అని తోసేస్తేనే syndicate చేసినది గాని, Vice-Chancellor చేసినదిగాని పోతుంది. Senate లో మూడింట రెండు పాళ్ళు చేస్తేనే యిది జరుగుతుంది. ఒకపాలు మాత్రమే అనుకూలంగా ఉన్నా ఉపయోగంలేకుండా పోతుంది. అందుచేత ఎప్పుడుకూడా Syndicate చేసిన దానిని senate కాదనే దానికి వీలులేకుండా కిrd ప్రభుత్వం చేతులలో పెట్టుకొని Syndicate చేత, Vice-Chancellor చేత సర్వం వ్యవహారింపచేస్తూ కిrd

majority ఉంచేటేనేగాని తోసేసేందుకు వీలులేని విధంగా **Senate** ను నిర్మాణం చేసినప్పుడు ఈ **senate** యొక్క ఉపయోగం ఏమి ఉంటుంది? ఇవన్నీ ఆలోచించుకున్నప్పుడు **Senate** ను మరింత ప్రజాతంత్రంగా మార్పుచేసే దానికొరకే ఇప్పుడు ఈ బిల్లు వచ్చినదా అంటే, కాదు రాధాకృష్ణన్ కమిటీ నొకదానిని సూచిస్తారు. పదిపళ్లయిన తరువాత ఆ రాధాకృష్ణన్‌నే మళ్ళీ అన్ని విశ్వవిద్యాలయాలు ఒకసారి తిరగిఉంటే ఆ రోజు చేసిన సూచనలనే ఈ రోజు కూడా బలపరుస్తారని నేను అనుకోను. (**Interruption : Correct**) **Correct** అన్నప్పుడు దానినిబట్టే అనుసరిస్తామని అనుకొన్నవాళ్ళు, రాధాకృష్ణన్ కమిటీ చేసిన సూచనలు యింకా చాల ఉన్నా వాటన్నిటిని తోసిపారేసి, మాకు కావలసింది ఇది ఒక్కటే, **Vice-Chancellor** ఎన్నిక అవసరంలేదు. నియామకం మాత్రమే కావాలి. అని ఆ ఒక్క వాక్యాన్ని మాత్రమే పట్టుకొని చేయడం రాధాకృష్ణన్ కమిటీని, ఆయనయొక్క విద్యాగౌరవాన్ని రెండింటినీ కూడా భగ్నం చేయడం తప్పితే యింకొకటేమీకాదు. ఎప్పుడో 1948 లో చేసిన సూచనలను ఈనాటి పరిస్థితులలో వాటిని అమలులో పెట్టడం తప్పు. ఈ రకంగా **Cabinet** చేతులలోను. **Cabinet** లో కూడా **Majority group** చేతుల లోను అధికారం ఉంచుకొని ఎవరినో ఒక విద్యావేత్తను తీసుకొచ్చి **nominate** చేసి ఆ తప్పును దిద్దుకోవడము చేతకాక ఈ విధముగా బిల్లులకు బిల్లులే మార్చేపద్ధతికన్న సరాసరి **Senate** నే మరింత ప్రజాతంత్రంగా చేస్తే మంచి దనే అభిప్రాయానికి ఆయన కూడా వస్తారేమో. రాధాకృష్ణన్ గారిని ముందు ఆయన అభిప్రాయం ఏమిటో కనుక్కున్నారా ? ఈ రకంగా మేము చేశాము, దీనిని ఈ రకంగా సమర్థించుకోబోతున్నాం, ఈ కమిటీని ఉదాహరణగా తీసుకుని శాసనసభలో చర్చించబోతున్నాం, దీనికంతా అంగీకారమేనా? అని ఆయన అభిప్రాయం తీసుకున్నారా ? ఆయన దీనితో అంగీకరించడంలేదు, దీనితో అంగీకరిస్తున్నాం అని. ఫలానా సంగతి చెప్పవచ్చు. కావలసినదానికి మాత్రమే రాధాకృష్ణన్ కమిటీని తీసుకుని. మిగిలినవాటిని త్రోసిపారేసే పద్ధతి ఈ బిల్లును సమర్థించుకోడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. అందుకనే మా పార్టీ తరఫున రావినారాయణరెడ్డిగారు మాట్లాడుతూ **Senate** ను మరింత ప్రజాతంత్రంగా చేయాలని, ఏ రకంగా దానియొక్క **composition** మారాలి అనే విషయాన్ని గురించి ఒక్క ఉదాహరణ చెప్పారు.

Graduates కు ప్రాతినిధ్యం యివ్వాలని అన్నారు. నిజమే, తప్పకుండా యివ్వాలి. **Graduates** ఏ రకంగా **function** చేస్తున్నారు. **University** యొక్క వివిధ **body** లు ఏ విధంగా **function** చేస్తున్నాయి మొదలైనవన్నీ **Select**

Committee లోకి వెళ్ళినప్పుడు పరిశీలనకు వస్తాయి. Registered graduates కు మేము ఓట్లు యిస్తున్నాము అన్నారు University కి register చేసుకొన్న వాళ్ళకు అని 15 దాకా provide చేశారు. 500 తక్కువ ఉన్నట్లయితే 5 గురు మాత్రమే అన్నారు. అది ఏమిటో మాకు అర్థం కాలేదు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఏమిటి ? మొన్న ఎన్నికలు చూచుకున్నప్పటికి కూడా దాదాపు 4 వేల మంది Graduates ఓటర్స్‌గా తయారైతే యింకా ఎక్కువే ఉండవచ్చునుగదా ! 500 లోపు ఉన్నట్లయితే అయిదుగురికి స్థానం అంటారు. ప్రభుత్వాని కేమైనా మతి పోయిందా ? యిటువంటి clause పెట్టింది అనుకున్నాం. కాని ప్రభుత్వానికి మతి పోలేదు. మన దేశానికే మతి పోయినట్లు కనబడుతున్నది. లెక్కలు చూచినట్లయితే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 165 మంది మాత్రమే registered Graduates ఉన్నారు. Pass అయినవాళ్లు వేలకొలది ఉన్నారు. వాళ్లందరికి ఓటు లేదు. ఎవరో 165 మంది register చేసి పెట్టుకున్నారు. ఎవరు రిజిష్టరుచేసి పెట్టుకొన్నారో, ఎట్లా జరిగిందో తెలియదు. దానిని మార్పుచేసి Graduates అందరికీకూడా ఓటు యిచ్చేదాని కోసం ప్రభుత్వం ఆలోచించడం లేదు ఆ 165 మందిని మాత్రమే మనస్సులో పెట్టుకొని, ఆ 165 మందికే 5 స్థానాలు యివ్వడ మనేది democracy యా ? ఇది ప్రజాతంత్రంగా Senate ను తీసుకోవడమా ? Graduates విశ్వవిద్యాలయాల గురించి తగిన శ్రద్ధ తీసుకోకపోతే వాళ్లకు ఎందుకు ఓటు యివ్వాలి అని చాల మంది చెపుతూ వచ్చారు. Graduates ను తీసివేయమనికాదు నేను చెప్పేది. ప్రతివాళ్ళకు ఓటు యివ్వండి, విశ్వవిద్యాలయం గురించి శ్రద్ధ తీసుకోవలసిన బాధ్యత మీది అని చెప్పండి. ఎంత మంది voters ఉంటే దానిని బట్టి యివ్వాల్సి ఉంటుంది. పంచాయితీ బోర్డు అధ్యక్షులకు, పంచాయితీ బోర్డు సభ్యులకు, గ్రామస్థులకు ఏమి తెలుసు విద్యా విషయం గురించి. అందులో విశ్వవిద్యాలయం గురించి ఏమి తెలుసు ? వాళ్ళకు ఓటు ఎందుకు అని గౌరవ సభ్యులు మాట్లాడారు. Graduates కు ఓటు యిచ్చినప్పుడు ప్రజాతంత్రంగా పంచాయితీ బోర్డు అధ్యక్షులకు, పంచాయితీ బోర్డు సభ్యులకు ఎందుకు యివ్వకూడదు ? అయితే ప్రభుత్వం యింకొకటి చెప్పవచ్చు "ఎన్నికలు, ఎన్నికలు ఎక్కడికివెళ్ళినా మీకు ఎన్నికలే" అని ఎక్కడికి వెళ్ళినా nominations కన్నా, ఎక్కడికి వెళ్ళినా గ్రూపులో ఉన్నవాళ్ళనే పెట్టుకొనే దానికోసం చేసే ప్రయత్నాలకన్నా సరాసరి ఎన్నికలు పెట్టి ప్రజలముందు ఆ విషయాలన్నీ స్పష్టంగా చెపితే అది ఎక్కువ ప్రజాతంత్రంగాను, దేశాన్ని ముందుకు తీసుకుపోయే దానికి వీలుగాను ఉంటుంది.

Vice-Chancellor కే సర్వాధికారం, ఆయనను బలపరుస్తూ వెంకాల కొమ్ము తేసుకొని వచ్చేదానికి Syndicate 14 మందిలో 8 మంది nominated సభ్యులు ex-officio సభ్యులు, Government departmental heads ఈ రకంగా ఉన్నారు. ఈరకంగా nominated సభ్యులతో ఉన్న Syndicate, Vice-Chancellor చెప్పినట్లుగాను, ప్రభుత్వం చెప్పినట్లుగాను కాకుండా స్వతంత్రంగా విద్యా విషయాలగురించి ఏరీతిగా నిలబడగలుగుతుంది ?

Academic Council గురించి చెప్పారు. ఈ Academic Councils ఏరకంగావనిచేస్తున్నాయనే విషయంకూడా చూడాల్సి ఉంటుంది. నాటక కళా సమితి,సాహిత్య అకాడమి, లలితకళా అకాడమి ఈ ముగ్గురు అధ్యక్షులనుకూడా ex-officio members గా చేశారు. ఈ ముగ్గురుకూడా nominated మెంబర్సే. ఎన్నుకోబడ్డటువంటివారు కారు. సాహిత్య అకాడమికి గాని, నాటక కళా అకాడమీకి గాని, లలితకళా అకాడమీకిగాని దానిలో ఉండేటటువంటి వాళ్ళకు కొన్ని qualifications పెట్టి, ఇన్ని నాటకాలు వ్రాసినవారికి ఓటు ఉన్నదనో. లేకుంటే యిన్ని నాటకాలు వేసినవారికి ఓటు ఉన్నదనో, యిన్ని పాటలు పాడినవారికి ఓటు ఉన్నదనో, లేక యిన్ని చిత్రాలు గీసినవారికి ఓటుఉన్నదనో పెట్టాలి. ఆ రకంగా ప్రజాతంత్రంగా Council ను ఎర్పాటు చేయాలి. వాళ్ళకు Academic council లో గాని, Senate లో గాని స్థానాలు యిచ్చేదానికి మా పార్టీకి ఏమీ అభ్యంతరం లేదు ఆరీతిగా కాకుండా గవర్నమెంటు తన యిష్టం వచ్చినవాళ్ళతో Council ను ఏర్పాటు చేసి—దానిలో కళావేత్తలు, విద్యావేత్తలు లేరని నేను అనడంలేదు - తమ యిష్టమైన వాళ్లను అధ్యక్షులుగా నియమించి వాళ్లందరిని University కి యిస్తాం అనేటటువంటిది సరైన పద్ధతి కాదు. ఇది ప్రజాతంత్ర పద్ధతి కాదు. ప్రతిస్థానంలోను కూడా Nominations, Nominations. Syndicate లో nominations, Senate లో nominations, నాటకకళా Academy లో nominatins, అన్నీ నామినేషన్ లే. ఈ తతంగానికన్నా కూడా సరాసరి ఒకే clause తో బిల్లు అంతా తీసుకువస్తే ఈ గొడవ అంతా లేకుండా పోతుంది. కాబినేట్ ఒక Vice-Chancellor ను నియమిస్తోంది. Vice-Chancellor తన యిష్టంవచ్చిన వాళ్ళతో Syndicate ను ఏర్పాటుచేసుకుంటాడు. ప్రభుత్వం చెప్పినరీతిగా వ్యవహారాలన్నీ నడుపుతారు అని రెండు clause ల బిల్లుగాని తీసుకొచ్చినట్లయితే ఏ గొడవా లేకుండా శాంతంగా సుఖంగా మీకు చిక్కులు లేకుండా మాకూ గందరగోళంగా చర్చించేదానికి వీలులేకుండా పోయేది. ఈ బిల్లు యొక్క సారాంశం అది. ఆచరణలో జరిగేదికూడా అంతే. ఆ రకంగా ఉన్నది ఉన్నట్లుగా చెప్పకుండా

దీనికి అనేక ముసుగులు పెట్టి, అనేక అలంకారాలు, చీని చీనాంబరాలు కట్టి, యిది ఏదో University కి ... (Interruption) నేర్చుకోవాలి. లలితకళా అకడమిక్ వాళ్ళతో కుస్తీ పట్టాల్సివచ్చినప్పుడు కాస్తో కూస్తో కవిత్వం చెప్పక పోతే అసలు వీళ్లకు చదువురాదు, చదువురానివాళ్లు వచ్చి విశ్వవిద్యాలయాల గురించి మాట్లాడతామని అంటారేమిటి అని అనిపించుకోకుండా ఉండే దాని కొరకైనా చెప్పాల్సివస్తూ ఉంటుంది.

నేను కొన్ని క్లాజులను తమ ముందు పెడతాను 42 (4) లో సిండికేటుకూ, Vice-Chancellor కూ ఇచ్చిన అధికారాలు చూడండి. అందులో

"Any draft of a Statute proposed by the Syndicate and rejected by the Senate may, if the Syndicate so wishes, be submitted to the Chancellor who may refer it back to the Senate for further consideration.

Every Statute passed by the Senate shall be submitted to the Chancellor who may give or withhold his assent thereto or refer it back to the Senate for reconsideration.

No Statute passed by the Senate shall be valid or shall come into force until assented to by the Chancellor."

అంటే అర్థం ఏమిటి ? ఇదివరకు గవర్నరుకు వీటో అధికారాలున్నప్పుడు యిట్లా ఉండటానికి వీలులేదని మనమంతా దెబ్బలాడాము. కాంగ్రెసు కూడా దెబ్బలాడింది. ఇప్పుడు 100 మంది తోనో, 150 మంది తోనో సెనేటును ఏర్పాటుచేస్తున్నారు. దానికి ఎన్నికల తతంగం పెడుతున్నారు. కొన్ని కొన్ని వర్గాలనుంచి సభ్యులుగా వస్తున్నారు. సిండికేటు ఒక statute ఇస్తుంది. దానిని reject చేయాలంటే 2/3 చేయాలి. సెనేటు ఏవిధంగాచేస్తే అది అమలులోనికి రానవసరంలేదు అంటే Chancellor ఇష్టం, Vice-Chancellor ఇష్టం, గవర్నరు ఇష్టం. అంటే గవర్నమెంటు ఇష్టమన్నమాట. ఇటువంటి నాటకం జరుపడానికి సెనేటుకు అంత డబ్బు అనవసరంగా ఖర్చు చేయడం ఎందుకు ? సెనేటుకు విద్యావిషయకంగా తగిన హోదా కావాలంటే నిజమైన హోదా, నిజమైన హక్కులూ ఇవ్వండి. ఊరికే నామమాత్రంగా, అలంకారప్రాయంగా చేసి, మెజారిటీ ఎప్పుడూ మా చేతిలోనే ఉంటుంది, ఏమీ ప్రమాదంలేదు అనుకోవడం పొరపాటు. "ఈ శాసనసభలో మాకు 4 ఏళ్ళ వరకూ ఫరవాలేదు, ఎవరేమనుకున్నా నాకు భయంలేదు; 'It matters little to me'." అని సంజీవరెడ్డిగారు చెప్పిన రీతిగా చేస్తే ఏమీ ప్రయోజనం ఉండదు. ఆ Senate 6 నెలలకొకపర్యాయం సమావేశం అవుతుందంటున్నారు. దానికిచ్చిన

అధికారాలను చూచినట్లయితే అది రోజూ session లో ఉంటేనేగాని ఆ అధికారాలను అమలు పరచడం సాధ్యంకాదు. కాని, రెండు పర్యాయాలే సమావేశం కావాలట. ఒకసారి convocation address జరిగి, డిగ్రీలు ఇచ్చేటప్పుడు meet అవుతుంది అది annual meeting అంటారు. రెండవది మళ్ళా వారి ఇష్టం. Meet అయితే కావచ్చు లేకపోతే లేదు అనేపద్ధతిలో జరుగుతోంది. ఇటువంటి అలంకారప్రాయమైన Senate ఎందుకు ? చేస్తే నిజమైన అధికారాలతో, బాధ్యతలతో ఉండేవిధంగా ఏర్పాటు చేయండి; లేకపోతే ఊరుకుంటే మంచిదితప్ప ఇటువంటి నిరుపయోగమైన సెనేట్ వల్ల ఏమీ ఉపయోగంఉండదు.

"The Senate shall have power, by a resolution passed by a majority of not less than two - thirds of the members present at such meeting, to cancel or modify any such Ordinance or refer it back to the Syndicate for reconsideration.

The Chancellor may direct that the operation of any Ordinance shall be suspended until such time as the Senate has had an opportunity of considering the same."

ఈ పై proviso కళ్ళుతుడవడానికే అన్నట్లుగా ఉంది. Vice-Chancellor 3 ఏండ్లదాకా తన ఇష్టంవచ్చిన వారిని appoint చేసుకోవచ్చు. Select Committee తో సంప్రదించకుండా, ఏ ఉద్యోగంలో అయినాసరే, 3 ఏండ్లదాకా తన ఇష్టంవచ్చినవారిని నియమించవచ్చు. 3 ఏళ్ళు అయినతరువాత Academic Council, Syndicate ల యొక్క approval కావాలి. Temporary గా 3 ఏళ్లదాకా approval లేకుండానే నియమించుకోవచ్చు. Vice-Chancellor కు ఉన్న ఉద్యోగకాలము 5 సంవత్సరములు. Re-appoint చేసుకోడానికి అధికారం తీసుకున్నాము. కాబట్టి తప్పకుండా మరొక 5 ఏళ్ళు ఉండవచ్చు. లేకపోతే, తమ ఇష్టంవచ్చిన వారిని nominate చేయవచ్చు. ఈ రీతిగా ఉన్న యీ బిల్లును ఈ మూలనుంచి ఆ మూలకు చూచినట్లయితే, ఈ వాడున్న విశ్వవిద్యాలయాలను మెరుగుపరచి, విద్యాబోధనను అభివృద్ధి చేయడానికి ఉపయోగపడే బిల్లుకాదు అని తెలుతుంది విశ్వవిద్యాలయపు దైనందిన వ్యవహారాలలో కూడా ప్రభుత్వంవారే అధికారం తీసుకోడానికి పూనుకొంటున్నారు. మన ప్రభుత్వమంత reactionary ప్రభుత్వమును నే నెక్కడా చూడలేదు. అందులోనూ మన విద్యామంత్రి అంత reactionary విద్యామంత్రి మరేదేశంలోనైనా ఉంటాడని నేను అనుకోవడం లేదు. మిగిలిన విద్యామంత్రులకందరకూ సాహసం లేదు. మన విద్యామంత్రికి మట్టుకు మహాసాహసం ఉన్నది అని అందరూ ఒప్పుకోవాలి. మిగిలిన ఏ విద్యామంత్రు

లకూ—రావి నారాయణరెడ్డిగారు చెప్పినట్లుగా—హిందీ ఉన్మాదులకు కూడా లేని సాహసం "విశ్వవిద్యాలయాలలో హిందీలోనే బోధన జరగాలి" అనే విషయంలో మన విద్యామంత్రికి ఉన్నది. మిగిలినవా రెవ్వరూ అట్లా చెప్ప డానికి సాహసించ లేకపోతున్నారు. ఇంగ్లీషు పోయిన తరువాత, ఆంధ్ర దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో, విశాలాంధ్ర ఆంధ్రప్రదేశ్‌లో—అన్ని విశ్వవిద్యా లయాలలో కూడా హిందీలోనే విద్యాబోధన జరగాలి అని చెప్పడానికి సాహ సము కలిగిన మంత్రి నెవ్వరినీ నేను చూడలేదు. వీ రొక్కరినే చూచాను. వారు మనస్సులో ఉన్నది ఉన్నట్లుగా సాహసంతో చెబుతున్నారు. కాని, యీ సాహసంవల్ల ప్రజలకు ఉపయోగం ఏమీలేదు. విద్యావిషయంలో — ఒక స్పష్టమైన అభివృద్ధికరమైన విధానాన్ని, దేశమంతా, విద్యార్థులంతా కోరుతూన్న విధానాన్ని నిరాకరించి యూనివర్సిటీ యొక్క దైనందిన వ్యవ హారాలలో జోక్యం చేసుకుంటూ, యూనివర్సిటీని తమ గుప్పిటిలో పెట్టుకో డానికీ, యూనివర్సిటీ ఉద్యోగస్థులను తమ గుప్పిటిలో పెట్టుకోడానికి మాత్రమే ఈ బిల్లు ఉపయోగపడుతుంది తప్ప ఇంకొకటి ఏమీలేదు, ఇప్పుడు బిల్లు వచ్చింది. చర్చిస్తున్నాము. వారిదే మెజారిటీ కనబడుతోనేవుంది. వారిపక్షం అటు210మంది ఉన్నారు. ఇటు, ప్రతిపక్షము అంతా కలిపినా 100 మందికంటే ఎక్కువ కనబడుటలేదు. ఈ పరిస్థితిలో వారి ఇష్టంవచ్చినట్లే బిల్లు నడు స్తుంది. కాని, దీనివల్ల విద్యావిషయంలో దేశం ముందుకు పోవడమనేది ఏమా త్రమూ జరుగదు సెలక్టు కమీటీలో ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పరిశీ లించాలి. "మాకు మెజారిటీ ఉంది, ఆంధ్రనుంచి వచ్చిన వారిలో చాలా మంది నావైపే ఉన్నారు. నాకు ఏమీ భయంలేదు. 'It matters little to me'" అనే విధంగా వ్యవహరిస్తే ఈ బిల్లు నిరుపయోగమై పోతుంది. అనేక క్లిష్టపరి స్థితులకు దారితీసినవారవుతారు తప్ప మరొకటి కాదు. ఈ బిల్లును సెలక్టు కమిటీలో ఆలోచించేటప్పుడు "విమర్శనా పూర్వకంగా చూచేవారికీ, మాకు వ్యతిరేకంగా చెప్పేవారికీ, వారి సూచనలకూ ఎందుకు స్థానం ఇవ్వాలి" అనే దృష్టితో ప్రభుత్వం వ్యవహరిస్తేమాత్రం విద్యావిషయంలో అభివృద్ధికి పోలేము. ఆంధ్ర-తెలంగాణాల మధ్యన ఐక్యత తెచ్చేందుకు సంవత్సరాలకొలదీ చేస్తున్న కృషికి ఆటంకం కలుగజేయడానికి ప్రయత్నించినవా రౌతారు అని హెచ్చరిక చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు: అధ్యక్షా, ఈ బిల్లులపైన మూడు రోజులుగా, ప్రతిపక్షనాయకులతోసహా ౩౩ మంది గౌరవసభ్యులు మాట్లాడారు. సమగ్రంగా చర్చించారు. విషయాలన్ని వారికి తెలిసినంత దృష్టిలో ఎరుక

చెప్పారు. ప్రభుత్వం తరఫున, ఈ బిల్లులు ఏ విధంగా వచ్చాయో, ఎందుకోసం తీసుకురాబడ్డాయో, బిల్లులను move చేస్తూ మొదటిలోనే క్లుప్తంగా మనవి చేశాను. ఇదివరకు నేను చెప్పినదానివలన సరిగా అర్థంకాకుండా ఉండిఉంటే, ఇంకా కొంచెం వివరంగా ఇప్పుడు చెబితే బాగుంటుందని తోస్తోంది.

ఉస్మానియా విశ్వవిద్యాలయపు ఛార్టర్‌ను revise చేయాలని వెనుకటి ప్రభుత్వాలు ఎంతో ప్రయత్నం చేశాయి. అయితే, ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని హిందీ నిర్బంధభాషగా, హిందీ విశ్వవిద్యాలయంగా తయారుచేయడం కోసం, కేంద్ర విశ్వవిద్యాలయంగా చేయడంకోసం కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నందువల్ల revise చేయలేకపోయామని చెప్పారు వెనుకటి ప్రభుత్వాలలో ఉన్న మాజీ మంత్రులు నిన్ననూ, మొన్ననూ ఎంతో విమర్శనాపూర్వకంగా వారివారి అభిప్రాయాలను వెల్లడించారు. అయితే, వచ్చిన చిక్కు ఏమిటంటే— వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఈ విశ్వవిద్యాలయాన్ని కేంద్రం పట్టులోంచి విడిపించుకోలేకపోయారు.

ఈనాడు ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత, మన ముఖ్యమంత్రి ఎంతో పట్టుదలతో పనిచేసి, నెహ్రూపండితునితో మాట్లాడి, ఆయనను ఒప్పించి, విశ్వవిద్యాలయం కేంద్రం స్వాధీనంకాకుండ చేసుకోగలిగారు. ఆ వెంటనే విశ్వవిద్యాలయ charter ను మార్చడానికి ప్రయత్నించేశాము. దానికోసము విద్యారంగంలో పెద్దలైన మూడు విశ్వ విద్యాలయాల ఉపాధ్యాయులను రప్పించాము. ప్రభుత్వంలో యింతవరకు విశ్వవిద్యాలయాలతో సంబంధం ఉన్న నలుగురు మంత్రులు కలిశాము. విశ్వవిద్యాలయాలలో ఇదివరకు పనిచేసి, ఎక్కువ అనుభవం గడించిన పెద్దలను కూడ ఆ కమిటీలో వేశాము. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్, శక్రటరీ ఆఫ్ ఎడ్యుకేషన్ కూడ అందులో ఉన్నారు. విద్యావేత్తలతో కూడి జాగ్రత్తగా పరిశీలనచేసి, ఈనాడు ఉన్న విద్యావిధానాలను ఏవిధంగా మార్చినట్లయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వీలుగా ఉంటుంది, ఉచితముగా వుంటుందో ఈ కమిటీ చర్చచేసినది. ఎన్నోసార్లు ఈ కమిటీ కలిసినది. ఈ కమిటీలో రాధాకృష్ణ పండితుని రిపోర్టుతో సహా అన్ని రిపోర్టులు మాకు దొరికినంతవరకు జాగ్రత్తగా పరిశీలించాము. నిన్న మొన్నటివరకు తయారైన విశ్వవిద్యాలయాల రూపాలు వాటి Acts కూడ చూశాము. అన్ని చూచి ఒక సమగ్రమైన రిపోర్టును తయారు చేశాము. అది ఏకగ్రీవమైన రిపోర్టు అని మనవి చేస్తున్నాను. ఆ రిపోర్టుయొక్క అభిప్రాయాన్ని అనుసరించే యీవేళ ఉస్మానియా విశ్వ

విద్యాలయాల బిల్లును తయారు చేశాము, ఈ అవకాశాన్ని పురస్కరించుకొని ఎప్పటినుంచో అనుకుంటున్నట్లుగా తక్కిన విశ్వవిద్యాలయాల్లో కూడ నేటి పరిస్థితులకు తగినట్లుగా మార్పులు తీసుకొచ్చి, ఆంధ్రప్రదేశ్‌లో విశ్వవిద్యాలయ విద్యను, బాగా ఉంచడానికి అవకాశం కల్పించాలనే అభిప్రాయంతో, ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర, విశ్వవిద్యాలయ చట్టాలకు అమెండుమెంట్సు తెచ్చాము. అయితే ఈనాడు దేశంలో వీటికంటె ముందుగా ఏర్పడిన విశ్వవిద్యాలయాలు వాటినిర్వహణ అందులో జరుగుతున్న కార్యక్రమం అన్ని దృష్టిలో ఉంచుకొని, ఒకచోటజరిగిన తప్పులు యింకోచోటజరగటానికి వీలులేకుండా ప్రివెంటివ్ మెజర్సు తీసుకొంటున్నాము. ఇప్పుడు "Prevention is better than cure" అన్నారు కాబట్టి— అవసరమైన మార్పులు తెచ్చాము. ఆ విధంగా చేసినటువంటి బిల్లులను ఈ సభముందు ఉంచాము. ఈమధ్య ప్రజాభిప్రాయానికి కూడ కొంతకాలం వాటిని వదలిపెట్టాము. విశ్వవిద్యాలయాల అభిప్రాయాలనుకూడ ఈ బిల్లులను గూర్చి పొందాం ఎన్నో విషయాలు పరిశీలించినతరువాత నే ఈబిల్లులను తయారు చేశామని మనవిచేస్తున్నాను. ఈ బిల్లులను ప్రవేశపెడుతూ మీముందు ప్రవేశ పెట్టామని నేను ఒకవిషయం మనవిచేశాను. ఇప్పుడు వీటిని సెలక్టుకమిటీకి పంపిస్తున్నాము. అవసరమైనట్లయితే అక్కడ కొన్ని మార్పులు చేసుకోవచ్చునని ఆ ఉద్దేశ్యంతోనే సెలక్టుకమిటీకి పంపాలని, నిశ్చయించాము. గౌరవ సభ్యులు చాలాక్లాజులపై చర్చలుచేశారు. ముఖ్యంగా చర్చ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని అప్పాయింటుమెంటుమీద కేంద్రీకరించబడింది. చాలమంది ఉపాధ్యక్షుని, ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విద్యాలయాలలో మాదిరిగా, ఎన్నికలోఎన్నుకొంటేనే బాగుంటుందని అభిప్రాయం వెలిబుచ్చారు. ఐతే ఎన్నిక ఒక పద్ధతి. ఇటువంటి ఎన్నిక పద్ధతి, ఇండియాలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలలో గాని లేక పాశ్చాత్య దేశాలలోని విశ్వవిద్యాలయాలలో గాని ఎచ్చటా లేదు. ఈ రెండు విశ్వవిద్యాలయాలలోనే ఉపాధ్యక్షుని ఎన్నికద్వారా ఎన్నుకొనడం అనే పద్ధతి ఉన్నది.

అధ్యక్షా! నేను విద్యార్థిదశనుంచి బయటకు వచ్చినది మొదలు రాజకీయాలలోకి వచ్చేవరకు విశ్వవిద్యాలయాలతో దగ్గర సంబంధం ఉన్నవాణ్ణి. విశ్వవిద్యాలయాలలో జరిగిన పనులను కళ్ళారా చూచినవాడిని. దానిలో బాధ్యత వహించి నేను చేసిన పనులు కూడ కొన్ని ఉన్నాయి. ఈ విషయాలు యిక్కడ, యిప్పుడు చెప్పడం అప్రస్తుతం కాదనుకుంటాను. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 12 సంవత్సరాలు నేను పనిచేశాను, అంతకుముందే రాధాకృష్ణ పండితులు ఆంధ్రలో ఉపాధ్యక్షులుగా ఉండి, వేరేచోటకు వెళ్ళారు. అంత సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు జిల్లాబోర్డు అధ్యక్షపదవి వదలి, ఉపాధ్యక్షపదవిని స్వీకరించారు;

డాక్టరు రాధాకృష్ణకు పూర్వంకూడా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆయన ఉపాధ్యక్షులుగా చేశారు అనుకోండి. వారితో కలిసి పనిచేసే భాగ్యం 1938 నుండి నాకు కలిగింది. వారు ఎన్నికలలో నిలచిన తంతు నాకు తెలుసు. ఎన్నికలు జరిగిన తీరు కూడ నాకు తెలుసు. రాధాకృష్ణ పండితుని ఎన్నికకూడ నాకు తెలుసు. ఆనాడు విశ్వవిద్యాలయం లోపల నేను లేకపోయినప్పటికి, ఆ విషయం చూస్తూనే ఉన్నాను. ఆనాడు బొబ్బిలిరాజాగారు ముఖ్యమంత్రిగా మద్రాసులో వుండి, రాధాకృష్ణ పండితునకు సహాయంచేసి, గట్టిగా పనిచేసి ఉండకపోయినట్లయితే రాధాకృష్ణ పండితులు గెలిచేవారో లేదో చెప్పడం కష్టమే! సాక్ష్యం కావలసివస్తే మన ఈ సభలోనే ఉన్నటువంటి సోషలిస్టు పక్ష సభ్యులు, మిత్రులు గొట్టిముక్కల జగన్నాథరాజుగార్ని అడిగి తెలుసుకోవచ్చు. అప్పుడు మిక్కిలి శ్రమకోర్చినవారిలో నొకరు వారు. ఎంతో ప్రయత్నంచేస్తేతప్ప రాధాకృష్ణ పండితునిలాంటివారికి కూడా కష్టసాధ్యమైన విషయం అయింది ఎలక్షనులో నిలిచి గెలవటం. సరే కట్టమంచి రామలింగారెడ్డిగారి విషయం చెప్పనక్కరలేదు. సభ్యులు అక్కడక్కడ ముచ్చటించారు. గెలిచినమాట వాస్తవమే! ఎంత తంతు జరిగినతరువాత, ఎంత కష్టపడిన తరువాత, ఎంత 'ఎక్సైట్‌మెంటు' వచ్చినతరువాత, ఎన్నో పార్టీలుగా విడిపోయిన తరువాత ఎలక్షన్స్ అయ్యాయో పరిశీలించాలి కూడా. 1949 లో శ్రీ రామలింగారెడ్డిగారు వెళ్ళిపోతూ, నాకు, విశ్వవిద్యాలయానికి వ్రాశారు. "ఈ ఎన్నికలపద్ధతి యికనుంచి అయినా తీసివేయాలి. ఈ పద్ధతి ఉంటే ఈ విశ్వవిద్యాలయము సరిగా నడవడానికి వీలుపడదు" అని ఖచ్చితంగా విశ్వవిద్యాలయానికి సిఫారసు చేశారు. అయినప్పటికి అప్పుడు ఉన్న చట్టంప్రకారం ఈ విశ్వవిద్యాలయంలో ఎన్నికపద్ధతే ఉంటూవచ్చింది. ఉంటే విపరీతమైన పోటీ ఉంటుంది లేదా 'జీ హుజూర్' అని వదిలివేస్తారు. అది ఏ పద్ధతిలోనూ, ఎన్నిక అని చెప్పడానికి వీలైన పద్ధతిలో నడువదు. కాని కర్నూలులో మాకు ఖచ్చితమైన మెజారిటి లేకపోవడంవల్ల, ప్రతిపక్షాలు పట్టుబట్టడంవల్ల శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కూడ ఈ ఎన్నికపద్ధతికి మేము అంగీకరించవలసి వచ్చింది. నమ్మినా, నమ్మకపోయినా దానివల్ల లాభం ఉన్నా, లేకపోయినా ఆనాడు ఒప్పుకోవలసి వచ్చింది. రాధాకృష్ణ పండితులు, కమీషన్ రిపోర్టులో ఆయన అందులో వ్రాసిన విషయాలు కొంతవరకు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు చదివారు. ఆ నాలుగు వాక్యాలు చదివి వినిపించినట్లయితే విశదమవుతుంది.

"The change from part-time honorary to full time paid Vice-Chancellors necessarily affects both the method of their appointment and their tenure of office. Open canvassing and voting for rival

candidates may have been tolerable while the post was not much more than a compliment which the university could bestow, though even so it was undignified and led to the formation of actions. But as a means of securing a man of character and reputation for an arduous and highly-skilled service it is, to put it bluntly, disastrous folly. So far as we know no other country chooses the heads of its universities by such methods.

The deplorable effects on a university when the appointment of its chief officer becomes a prolonged intrigue for power have led many of our witnesses to urge that the task of choosing the Vice-Chancellor should be taken out of the Universities' hands and given to an external body like the Public Services Commission. In the State Universities, as it is, the Vice-Chancellor is externally appointed. After careful consideration, we reject this idea, feeling in the first place, that a Vice-Chancellor for whose appointment the University is responsible will find it easier to gain the respect and confidence of his collegues; and secondly, that it is really a part of a University's duty to learn how to choose its own Vice-Chancellor wisely and that therefore to deprive it of this duty would be a counsel of despair. But we recommend that certain safeguards in the method of choosing the Vice-Chancellor shouid be laid down by each University in its Statutes:

(i) The Chancellor should appoint the Vice-Chancellor upon the recommendation of the Executive; ("Executive" meaning Syndicate)

(ii) The Executive should send forward one name only to the Chancellor. He can of course refer the name back but cannot initiate the appointment himself;

(iii) The Executive should be charged to maintain strict privacy in their deliberatiods concerning the appointment. No doubt there may be differences of opinion and actual voting inside the Executive but they must keep this to themselves until they emerge with the name of the man whom they are requesting the Chancellor to appoint (It is: "Chancellor to appoint" but not "elect"). There is of course no objection to their privately approaching the man of their choiceto see if he is willing to serve, before their choice to see if he is willing to serve, before they send his name forward to the Chancellor;

(iv) The whole idea of "standing as a candidate" for the Vice-Chancellorship must be suppresse, The Executive must in no way be limited to considering the names of would be candidates. On the contrary they should regard a man's declared intention of

seeking the Vice-Chancellorship as *prima facie* evidence of his unfitness for the post.

We realize that this means a revolutionary change from the procedure now current in many of our universities. But it is a necessary revolution if India is to place this highly important matter on a base comparable with that in other countries whose universities command the greatest respect."

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): అధ్యక్షా, ఒక చిన్న information అండి.

Sri S. B. P. Pattabhi Rama Rao: I am not yielding Sir I must have my say. Later on they may say what they like. It is a very important matter and I am doing it very seriously.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, వారుచెప్పినది విన్నతరువాత ఆ రిపోర్టులో ఇంకా ఏమి ఉందో నేను చదివి వినిపించుటకు అవకాశమివ్వండి.

Sri S. B. P. Pattabhi Rama Rao: No, I am not yielding please.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, ఆర్డరు ఇచ్చునది మీరా లేక వారంటారా?

మిస్టర్ చైర్‌మన్: ఏదైనా point of information నో లేక point of order ఉంటే తప్ప మాట్లాడుటకు వీలుండదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: On a point of information అండి.

Sri S. B. P. Pattabhi Rama Rao: What is that point of information? Whatever it may be I am not going to yield at this stage.

మిస్టర్ చైర్మన్: మీరు కూర్చోండి.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు: ఆ విధంగా రాధాకృష్ణ కమిటీ వారు సిఫార్సు చేశారు. బెనారస్ విశ్వవిద్యాలయంలో గూడ ఈ విధంగానే panel of names అవి రెండు కానివ్వండి, లేక మూడు కానివ్వండి పంపిస్తే, ప్రసిడెంటు అందులోనుండి ఒకరిని appoint చేయడం జరుగుతూవచ్చింది. ఆ appointment గూడ సామాన్యమైన appointment కాదు. బెనారస్ విశ్వవిద్యాలయంవారు ఒకప్పుడు రాధాకృష్ణపండితులనే appoint చేశారు. అంతకుముందు మాళవ్యాజీ ఉన్నారు. తరువాత సర్ సి. పి. రామస్వామి అయ్యర్ ఉన్నారు. ఈ లోపల పెద్ద లెంతోమంది ఉన్నారు. ఐతే రానురాను అక్కడ జరుగుతున్న

తంతు, భాగవతం నిన్న వచ్చిన ఆర్డినెన్సే చెప్పుతున్నది— ఏ విధంగా ఆఖరుకు సిండికేట్ లో గూడ canvas చేసుకొని, ఆ Executive Committee లో గూడ వారివారి ప్రయోజనాల కొరకు విడిపోయారో, రెండు పక్షాలు అయ్యారయో, ఇప్పుడు ఆర్డినెన్సు రాకపూర్వమే ఏ పద్ధతి మంచిగా ఉంటుందనే విషయం కొన్ని సంవత్సరాలుగా కేంద్రములో ఉన్న విద్యావేత్తల దృష్టిని ఆకర్షించింది. అందుకోసం ఢిల్లీ pattern ను ఏర్పాటు చేశారు. ఈ పద్ధతి ప్రకారం సిండికేట్ వారు ఆ విశ్వవిద్యాలయానికి సంబంధంలేని, పెద్ద లైనవారి రెండు పేర్లను పంపిస్తే, ఛాన్సలర్ ఒక పేరు పంపిస్తారు. ఈ ముగ్గురు కలిసి విద్యావేత్తలైన వారి మూడు పేర్లను పంపుతారు. వారిలోనుండి ఛాన్సలర్ ఒకరిని ఎన్నుకుంటారు.

Sri Pillalamarri Venkateswarlu: Is it mentioned in the Radhakrishnan Committee report?

Sri S. B. P. Pattabhi Rama Rao : This is the improvement on the Radha Krishnan Committee's report. Perhaps Mr. Radha Krishnan is also a party to it. ఈ విధంగా జరిగిన తరువాత ఆ పద్ధతి బాగుంటుందనే ఉద్దేశంతో మనం కూడా ఆ పద్ధతిని అనుకరించదలిచాం. దానికి కొందరు ఏమేమో వ్యాఖ్యానాలు అల్లినారు ఎక్కోబేగారు కూడ దానికి అపార్థాలు ఆపాదించడం జరిగింది. కాని పాపం, వారు మంత్రిగా ఉండుకాలంలో విశ్వవిద్యాలయ బిల్లును ప్రతిపాదించే అదృష్టం వారికి దక్కలేదు. అందుచేత మాజీమంత్రి ధోరణిలోనే మాట్లాడినారని అనుకుంటున్నాను. Administration లో కొంత అనుభవం గడించినవారు constructive criticism యివ్వాలి. విషయాలన్నీ కూలంకషంగా, సమగ్రంగా చర్చించిన మీదటే ఈ పద్ధతిని మేము అవలంబించామని మనవి చేస్తున్నాను. సిండికేట్ పంపు రెండు పేర్లు "educationists" అని వేసిన బాగుంటుందని శ్రీ వాసుదేవనాయక్ అన్నారు. దానినిగురించి కూడ వైస్-ఛాన్సలర్స్, మేము అంతా విమర్శచేసే ఈ పద్ధతిని పెట్టినాము. ఢిల్లీ యూనివర్శిటీ వారుకూడ ఇట్లే వేసినారు. అందుకు కారణంకూడ చదివి విని పిస్తాను. "The Vice-Chancellor shall be appointed by the Visitor (meaning Chancellor) from a panel of not less than three persons selected by a Committee as constituted under Clause 2.

The Committee referred to in clause 1 shall consist of three persons two of whom shall be persons not connected with the University or a recognised college or an institution nominated by the Executive Council (meaning Syndicate) and one person nominated by the Visitor.

The Visitor shall appoint one of the three persons to be the Chairman of the Committee :

Provided that if the Visitor does not approve of any of the persons so recommended, he may call for fresh recommendations" ఆ ప్రకారంగా దానిలో ఉన్నదానినే కాపీ చేశాము, వాసుదేవ్ నాయక్‌గారు educationists ఐ ఉండాలి. కారణం వారు సిండికేట్ సభ్యులు కనుక. కానివారు చెప్పిన సలహా ప్రకారం జరిగినచో educationists ను ఏవిధంగా define చేయగలము? చాలా కష్టమైన విషయం. డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు ఉన్నారు. వారు educationist ఔనో కాదో ఎలా నిర్ణయించడం? రాజగోపాలచారిగారు educationist ఔనా ? కాదా ? ఎలా చెప్పడం ? సుప్రీంకోర్టు జడ్జిని తీసుకవచ్చి వేస్తాము ఆ కమిటీలో. ఆయన educationist ఔనా ? కాదా ? అనే విషయం నిర్ణయించుటకు ఎలా సాధ్యమౌతుంది ? శ్రీ దేశముఖ్ గారు ఉన్నారు. ఆయనను ఢిల్లీయూనివర్శిటీలో Select Comitteeలో వేశారు. దేశముఖ్ educationist అంటారా? Non-educationist అంటారా? ఆయన I. C. S. Officer. మంత్రిగా పనిచేశారు. రాజకీయాలలో ఉన్నారు అందువల్ల ఈ definition చాలా కష్టమని యోచనచేసే వదలి వేయడం జరిగింది. Two persons అని వేశాము కనుక ఆ విధంగా ఉండడమే మంచిదనీ, వాసుదేవ్ నాయక్‌గారి సలహా ఆచరణ సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. తరువాత వైస్-ఛాన్సెలరు నియామకం విషయంలో ఎలెక్షన్ పద్ధతికంటె సెలెక్షన్ పద్ధతి మంచిదని బాగా పరిశీలన చేసిన తరువాతనే నిర్ణయానికి వచ్చాము. ఎన్నికల పద్ధతిలో ఎన్నో చిక్కులు ఉన్నాయి. ఈ రెండు విశ్వవిద్యాలయాలలో తప్ప ఎక్కడా ఎలెక్షన్ పద్ధతి లేదని ముందే చెప్పాను. కమ్యూనిస్టువారు ప్రజాస్వామ్యమని చెప్పుతున్నారు. గత సంవత్సరం ఈ రోజులలోనే కేరళలో యూనివర్శిటీ బిల్లును చర్చచేశారు. వారుకూడ ఆపద్ధతిని పెట్టలేదు. వారుకూడ దాదాపు ఇదే పద్ధతిలో పెట్టారు. ప్రజాస్వామ్య మని చెప్పుతున్నవారు. ఆంధ్రలో యిప్పుడున్న ఎలెక్షన్ పద్ధతి పెట్టలేదు. అందుచేతను వారు చేసింది తప్పు అనను. రైటు చేశారు. ఇచ్చట వారి పార్టీవారికి తెలియకపోతే పోవచ్చు. కమ్యూనిస్టు నాయకులైన కేరళ మంత్రులు ముఖ్యమంత్రి ఆ పని ఎంతో ధైర్యంతోను, తెలివితేటలతోను చేశారని నా అభిప్రాయం. ఇండియాలో పేరుపొందిన ఢిల్లీ యూనివర్శిటీని అనుకరించి ఆ పద్ధతిలో నడిస్తేనే బాగుంటుందని విద్యావేత్తల సలహాపైనే వారు ఆ విధంగా చేసి ఉంటారు. అధివిజ్ఞత.

శ్రీ పి. సుందరయ్య : కేరళలో చేసినవాటి కన్నింటికి మేము బాధ్యులము కాదు. కాని వారు చేసినవన్నీ మీరు చేస్తారా ?

శ్రీ యస్. బి పి పట్టాభిరామారావు : బాగానే అడిగినారండి ప్రశ్న. ప్రతిపక్షనాయకులు హుందాతనంగానే అడిగినారు ......

శ్రీ పి సుందరయ్య : మంత్రిగారు కూడ హుందాతనంగానే జవాబు చెప్పాలి.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : కేరలో చేసినవాటికన్నిటికి ఇక్కడి ప్రతిపక్షానికి బాధ్యత లేకపోవచ్చు. మా play యిది : ఇండియాలోఉన్న మంచి విశ్వవిద్యాలయాలలోని మంచి అంతటిని స్వీకరించి మనం యిచ్చట ఉపయోగించుకొనటమే మా లక్ష్యం.

శ్రీ పి. సుందరయ్య . కేరళ ప్రభుత్వంచేసిన దానిలో ఒక్క విషయమే మంచిది. తక్కినవన్నీ చెడ్డవన్నమాటా ?

శ్రీ ఎస్ బి. పి. పట్టాభిరామారావు : నేను ఆ మాట అనడంలేదు. వాటిలో కూడ మేము మంచివుంటేవాటిఅన్నింటినిఅంగీకరించుతున్నాం. బెనారెస్ యూనివర్శిటీ అనుభవాలను పురస్కరించుకొని ఒక్క కేరళేకాదు తక్కిన యూనివర్శిటీలలోని మంచివిషయాల నన్నింటిని సంగ్రహించి యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్‌కుకూడ పంపించి వారియొక్క అభిప్రాయాలను స్వీకరించినతరువాతనే ఈ బిల్లును ఈ సభముందు వుంచాము.

శ్రీ పి. సుందరయ్య : యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్‌కు దీనివెనకాల జరిగిన కథకూడ తెలియచేశారా ?

శ్రీ ఎస్ బి. పి. పట్టాభిరామారావు : వారికి పూర్తిగా తెలుసు. మన తతంగమేకాదు. కేరళ విశ్వవిద్యాలయంలోని తతంగం ఇండియాలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలలోని తతంగాలను వారు గమనిస్తూనే ఉన్నారు.

రావి నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్‌కు 2 వేల రూపాయలు, అలవెన్సులు ఇందులోనే provide చేశారు. అంటూ అవిచేశారు, ఇవి చేశారని విమర్శచేశారు యిదేదో మహా ద్రోహమన్నట్టు.

బరోడా విశ్వవిద్యాలయం చాల చిన్నదైనా వైస్-ఛాన్సలరు 2 వేల జీతం ఇస్తున్నారు, పైగా rent free quarters కూడ ఇస్తున్నారు. సాగర్ విశ్వవిద్యాలయం చాలా చిన్నదైనా rent free quarters and convyance allowance ఇచ్చి రెండువేలజీతం ఇస్తున్నారు. కలకత్తా విశ్వవిద్యాలయంవారు 2500 రూపాయలు ఇస్తున్నారు. జాదవపూర్ విశ్వవిద్యాలయం మరీ చిన్నదైనా

2500 రూ॥లు ఇస్తున్నారు. తరువాత honourary sumptuary allowance అనే పేరుతో బొంబే యూనివర్సిటీ ఐదువేల రూ॥లు మాత్రం ఇస్తున్నది. బీహార్ యూనివర్సిటీ రెండు వేల రూపాయలు, ఆగ్రాయూనివర్సిటీ రెండు వేల రూపాయలు ఇస్తున్నారు. పైగా rent free quarters provide చేస్తున్నారు. మరి జమ్ము-కాశ్మీర్ యూనివర్సిటీ కూడ రెండువేల కంటే ఎక్కువే ఇస్తున్నారు. కాని తక్కువమాత్రం కాదు. బెనారెస్ విశ్వవిద్యాలయం rent free quarters, electricity and water free, car and driver free గాక రెండు వేలు ఇస్తున్నారు. ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలు రెండు వేలు ఇస్తున్నవి మద్రాసులోగూడ ఇంతకంటే ఎక్కువే ఉంటుందిగాని తక్కువ కాదు. కాబట్టి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులకు ఇచ్చు వేతన విషయం మనం discuss చేయవలసినదికాదు. కాబట్టి మేము అందులోనే వేశాము. మనకు పెద్ద educationists కావాలి. కాని జీతంమాత్రం తగినట్లు ఇవ్వకుండా 12 వందలు, 5 వందలు ఇస్తామంటే ఆ Vice-Chancellor కు Inter University Board లో ఏమి గౌరవం ఉంటుంది ? ఆ పదవికి పెద్ద విద్యావేత్తను నియమిస్తాంగదా! ఏ position లో వున్నవారు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులౌతారో, ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని చేశారని మనవిచేస్తున్నాను. దుబారాఖర్చు చేసే ఉద్దేశం ఎన్నడూ మాకు లేదు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సెలరుకు కావలసిన అవసరాలనుబట్టి వారి status ను బట్టి యీ ఏర్పాటు చేయడమయింది.

ప్రతిపక్షంనుండి, ప్రభుత్వపక్షంనుండి అనేకమంది అనేక విషయాలు సూచించివున్నారు, వారందరికి విడివిడిగా సమాధానాలు యివ్వడం ఈ స్వల్ప వ్యవధిలో సాధ్యంకాదుగనుక, వాటిని మనస్సులోపెట్టుకొని మాట్లాడుతాను.

ఇంతకుపూర్వం, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వైస్-ఛాన్సెలరును direct గా ప్రభుత్వమే appoint చేసుకునేవారు. ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విద్యాలయాలు ఈ రెండుచోట్ల మాత్రమే senate నుండి direct election పద్ధతి అమల్లో వుంది. అయితే యిప్పుడు కొత్తగా తెచ్చిన Delhi pattern successful గా వుందని అంటున్నారు. కాబట్టి ఆ పద్ధతి యిక్కడ adopt చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతోనే ఆ విధంగా చేశాము. దానివల్ల విశ్వవిద్యాలయాలకు చాలా లాభం వుంటుందనే నేను భావిస్తున్నాను.

శ్రీ రత్నసభాపతిగారు, శ్రీ లక్ష్మణస్వామి ముదలియార్ గారి report ను కొంతవరకే వారి ఉపన్యాసంలో వుదహరించారు; అయితే యింకా లోతుకు పోయి చూచినట్లయితే—Teachers political గా విద్యార్థులను ఏ విధంగా రెచ్చగొట్టి పాడుచేసే వాతావరణాన్ని అచట కల్పించేవారో దాన్ని గురించి

శ్రీ లక్ష్మణస్వామి ముదలియార్ గారు చాలా వివరంగా వ్రాశారు. నిజానికి గొప్ప విద్యావేత్త, విద్యవిషయములలో ఎక్కువ అనుభవము గలవాడు వైస్ ఛాన్సలరుగా వస్తేతప్ప విశ్వవిద్యాలయాలు బాగుపడడానికి వీలుండదు. అటువంటివారు వచ్చినప్పుడు ఎలక్షన్‌లో నిలవండి చూస్తాం; గెలవండి చూస్తాం; అనేట్లుగా మనము వ్యవహరిస్తే ఆయన అట్టి విశ్వవిద్యాలయాల దాపుకే వెళ్లడానికిగాని, వాటి వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనడానికి సాహసించడు. వైస్ ఛాన్సలరు నియామకం విషయంలో direct appointment గురించి శ్రీ సుందరయ్యగారు విమర్శించారు. శ్రీ ఎక్బోటే, చెన్నారెడ్డిగార్లు కూడా ప్రభుత్వమేదో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నట్లుగా మాట్లాడారు. ప్రజాసామ్యంగురించి యిన్నిసంగతులు మాట్లాడినప్పటికి local bodies నుంచి సెనేట్‌కు సభ్యులను ఎన్నుకొనడానికి వారు వ్యతిరేకిస్తూ మాట్లాడారు. శ్రీ చెన్నారెడ్డిగారు students ను అయినా సభ్యులుగా తీసుకోవడానికి అవకాశం యివ్వవలెను, local bodies కు అవకాశం యివ్వడానికి వీల్లేదని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇక ఎక్బోటేగారు, వాసుదేవ నాయక్‌గారు, ప్రతిపక్షంనుండి యింకా కొంతమంది ఆ విధంగానే మాట్లాడారు. ఈ విషయములో మద్రాసులో గాని, మన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గాని, చివరకు కేరళ రాష్ట్రంలో కూడా, ఇంత దేనికి, దక్షిణ ఇండియాలోని ఏ విశ్వవిద్యాలయంలో చూసినప్పటికి, వారందరూ local bodies కు ప్రాతినిధ్యం యిస్తున్నారు. పైగా వారు విశ్వవిద్యాలయాలకు ఎంతో సహాయపడుతున్నారు. విశ్వవిద్యాలయాలు, సెనేట్‌లు ఏ విధంగా నడుస్తున్నదీ తెలుసుకొనడానికి వారికి అవకాశం ఉంటుంది. Local boards administration లో అనుభవ పూరితులై ఉంటారు. గనుక వారినుండి విశ్వవిద్యాలయాలు సహాయాన్ని పొందడానికిగాను సావకాశముంటుంది. అయితే కేరళలోవారు జిల్లాకు యిద్దరిచొప్పున తీసుకోవాలని వారి Act లో ఏర్పాటుచేశారు. ఇక్కడ ఆయా యూనివర్శిటీ పరియాలలో మాత్రం జిల్లాకు ఒకరి చొప్పున, తక్కిన రెండు యూనివర్సిటీ areas నుండి ముగ్గురు ముగ్గురు చొప్పున nomination system ప్రకారం తీసుకోవలయునని నిశ్చయించాము. ఈవిధానాన్ని గురించికూడా విమర్శించారు. దానినిగురించి తరువాత మనవిజేస్తాను. కేరళలో మాత్రం local boards నుండి యిద్దరిని తీసుకోవాలని నిశ్చయించారు. అయితే వారు ఎకడమిక్ మెంబర్సో నాన్-ఎకడమిక్ మెంబర్సో కూర్పు ఐందీ లేనిదీ సభ్యులే ఆలోచించాలి. ఐతే యిది ఎకాడమీయా; నాన్-ఎకాడమీయా అనే విషయం అకడమిక్ కౌన్సిల్ లో చర్చకురావాలని గాని, దాన్ని గురించి Senate లో గాని, Syndicate లో గాని తర్కించడం అనవసరమని నా అభిప్రాయం. ఎకడమిక్ లో

sufficient members వుండాలి అందులో కూడా నీతి నియమాలు ఉన్న సభ్యులే ఉండాలి. అయితే non-academic members ఎందుకూ పనికిరారనీ, academic members యే పనికివస్తారని అభిప్రాయపడడం పొరపాటు అని నా ఉద్దేశం Academic members politicians కనుక కాకపోతే ఈరోజున యూనివర్శిటీస్ కొన్ని యీ దౌర్భాగ్య స్థితికి వచ్చి వుండేవి కావు. అందుకు వుదాహరణగా బెనారస్ యూనివర్శిటీని తీసుకోవచ్చు. అందుచేత కేవలం అంతా అకడమిక్ మెంబర్సు వున్నట్లయితేనే యూనివర్శిటీలు బాగుపడతాయని అనుకోవడం పొరపాటే అవుతుంది

తరువాత ప్రతిపక్ష నాయకులు మరొక విషయంలో కూడా objection తీసుకవచ్చారు. సాహిత్య అకాడమీలోనుండి, లలితకళల అకాడమీలోనుండి, సంగీతనాటక అకాడమీలలోనుండి ముగ్గురు presidents ను ex-officios గా తీసుకోవాలని వుదహరించాము. అది బాగుగాలేదు అన్నారు. నేను మనవిజేసే దేమిటంటే—అసలు అకాడమీలలో ఎంతో పెద్దలు, అనుభవంవున్నవారు తప్ప presidents stage కి రావడానికి అవకాశంవుండదు. అందువలన అటువంటివారిని ex-officios గా తీసుకోవడం మంచిదేననుకుంటాను. అయితే ఈసారి మాత్రం ప్రభుత్వమే Academics ను Presidents ను nominate చేసినమాట వాస్తవమే. ఇప్పుడున్న Presidents చాల సమర్థులు, సర్వవిధాలా అర్హులు. ఇకముందు Academies లో presidents ఎన్నికయివస్తారు. వారే Academic Council కు ex-officio members గా ఉంటారు. కనుక వారికి Academic Council లో ex-officio membership యిచ్చినంతమాత్రాన దానికి objecton తీసుకరావడం న్యాయంకాదనుకుంటాను.

మనం కేరళ బిల్లును గనుక యీ సందర్భంలో ఒక్కసారి పరిశీలించినట్లయితే—అక్కడ వారు ఏరకమైన వారిని Senate కు nominate చేశారో తెలుస్తుంది.

"Not more than 12 members nominated by the Chancellor of whom not less than 3 members shall represent recognised cultural organisations, associations or societies."

మనం యిక్కడ ఆంధ్ర అకాడమీలనుంచి ఒక్కొక్క ప్రెసిడెంటును ex-officio గా తీసుకుంటే ప్రతిపక్షనాయకులు దాన్ని వ్యతిరేకించారు. కాని కేరళలో మాత్రం వారు "Three members shall represent cultural organisations". They are nominated by the Chancellor.

Cultural organisations అంటే—దానిని ఎట్లా define చేస్తారో మరి నాకు తెలియదు. పార్టీకోసమే ఆవిధంగా చేశారో, మరి దేనికోసం ఆవిధంగా

వారు చేశారో, ఆవిషయంగురించి నేను ఇక్కడ విమర్శించ దలచుకోలేను. తరువాత "Associations or societies" అన్నారు, దీని definition చాలా పెద్దది.

"Two members shall represent authors" మరిఅన్నారు Authorsను ఎలా define చేస్తారో, ఎక్కడనుంచి తెస్తారో, తెలియదు.

"Three members shall represent Chamber of Commerce in the State. Two members shall represent Industries in the State." ఈవిధంగా వారు distribute చేశారు—potronage.

అయితే యిందులో academic people నే distribute చేశారో, non-academic people నే distribute చేశారో, వారిని సెనేట్ లోనే వేశారో, మరెక్కడ వేశారో ఆవిషయాలన్నీ సభ్యులే యోచించాలి.

అయితే మనంమాత్రం "Three Presidents of the Academies shall be ex-officio members of the Academic Councils" అన్నాం Academic Council లో అంటే - వున్న 90 మందిలోను సాధారణంగా 80 మంది టీచర్సు అయివుంటారు. ఇక తక్కినపదిమంది Syndicate Members, Senate Members, Academic Members కానివారు - Ex-officio Membersఅయి వుండవచ్చు. అలా ముగ్గురో, నలుగురో వుండి వుండవచ్చు. దీనికోసం objection rise చేయడం అనవసరమని మనవిజేస్తున్నాను.

శ్రీ సుందరయ్యగారు, రావి నారాయణ రెడ్డిగారు, డోనర్సునుంచి మెంబర్సుగా తీసుకోకూడదని వారంతా డబ్బుపెట్టి సెనేట్ ను కొనేస్తారనే పద్ధతిలో మాట్లాడారు. ఆవిధంగా ఊహించడం సరియైన విధానం కాదని మనవిజేస్తున్నాను. 25 వేల రూ॥లు యిచ్చినవారికి సెనేట్ లో సభ్యత్వం కలిగించడం ఒక గొప్పవిషయంకాదు. అసలు 25 వేల రూ॥లు వరకు యిచ్చేవారే జాస్తిగా లేరు. ఇంతకుముందు ఉస్మానియా యూనివర్శిటీ చార్టర్ లో సెనేట్ లో సభ్యత్వానికి 50 వేల రూ. ల వరకు donation కు సావకాశం పెట్టారు. కాని ఒక్కరుకూడా అంతంత మొత్తాలు యివ్వలేదు. అందుకని దాన్ని యిప్పుడు 25 వేల్ల రూ.ల వరకు తగ్గించాము. ఆంధ్రలోను యీ 30 ఏళ్ళ బట్టి అప్పుడప్పుడు మొత్తం 25 వేలు యిచ్చి సభ్యత్వాన్ని స్వీకరించినవారు యింతవరకు 5 గురు మాత్రమే. ఆ అనుభవాన్ని పురస్కరించుకొని, విశ్వవిద్యాలయాలకు ఆర్థికంగా యీనాడు ప్రభుత్వమేమీ సహాయంచేయలేని పరిస్థితిలో వుంది గనుక వుదారులైనవారు—వారు పారిశ్రామికవేత్తలు కానివ్వండి, మరొకరు కానివ్వండి—ఆవిధంగా ధనంయిచ్చినవారికి సభ్యత్వం కలిగించినందువల్ల ప్రమాద

మేమీలేదు. అదిగాక, vice-chancellor election principleకు తీసివేసినతరువాత వారు మెంబర్సుగా వున్నందువల్ల నష్టమేమీ లేదని మనవిజేస్తున్నాను. అయితే కేరళలోవారు Bill లో ఒక తమాషా clause పెట్టారు. అధ్యక్షా, నేనీవిధంగా ప్రతిసారీ కేరళను గురించి ప్రస్తావిస్తున్నందుకు తమరు అన్యథా భావించవలదు. కేరళనుచేర్చి అన్ని విశ్వవిద్యాలయాలవారూ మనలాగే కష్టపడి, అన్ని విషయాలు పరిశీలించి, తుదకుదీనిని Act గా చేసివుంటారనే వుద్దేశంతోనే నేనీవిధంగా ప్రతిసారీ వారిని వుదహరిస్తున్నాను. ఇటువంటి Bill ను వారు క్రిందటి సంవత్సరమే Act గా చేశారు. కేరళ Act లో ఒక type of life membersకు provision వుంది. అది యీవిధంగా ఏర్పాటయింది.

"Such persons not exceeding five in number as may be appointed by the Chancellor to be life members on the ground that they have rendered eminent service to education."

అని వారు 5 గురుని life members గా చేశారు. కేరళలో కమ్యూనిస్టు పార్టీవారు ఆ విధంగా చేస్తూ యిక్కడ Bill ను opposition వారు ఆక్షేపించడం చూస్తూవుంటే—'గురువింద గింజ తన క్రింద నలుపును ఎరుగదు' అనే సామెత గుర్తుకువస్తున్నది

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఇంతకుముందు నేనీ విషయం స్పష్టంగా చెప్పివున్నాను. మా Central Committee లో Bill ను గురించి నిర్ణయమేమీ చేయలేదు కేరళలో చేసిన పనులకు మేము బాధ్యులముకాము, అదిఅంతా ఆ ప్రభుత్వానికి సంబంధించిందే. వారికి ఆ Bill లోని విషయాలు బాగున్నాయో, లేవో, అవన్నీ అక్కడివారే విమర్శిస్తారు. ఇక్కడి పరిస్థితులను బట్టి, యిక్కడ మా పార్టీకి అధికారం వుంది కాబట్టి మేము విమర్శిస్తాము. నేను ఒకవేళ ఆ విధంగా చెప్పివుండకపోతే మంత్రిగారు ఆ విధంగా వ్యాఖ్యానించడంలో అర్థంవుంది. కేరళ ప్రభుత్వం చేసిన ఏ పనికి మేము బాధ్యులము కామని నేను స్పష్టంగా చెప్పివున్నాను. అక్కడ వుండే పరిస్థితులను బట్టి వారావిధంగ చేస్తే అది తప్పో, ఒప్పో అక్కడే విమర్శిస్తారు. ఇక్కడ ఆంధ్రప్రదేశంలోవుండే పరిస్థితులను బట్టి యిక్కడ ఎలాంటి కార్యక్రమాలు కావాలనే విషయం ఆంధ్ర కమిటీకి సంబంధించినది. ఒకవేళ యీ రెండింటికిసంబంధించి భేదాభిప్రాయాలు గనుక వుండివుంటే వాటిని సెంట్రల్ కమిటీ పరిశీలిస్తుంది. అది లేనప్పుడు ఆంధ్ర దేశానికి సంబంధించిన విషయాలు నిర్ణయించుకొనే హక్కు మాకు వుంది. ఈ వివరాలన్నీ నేను యింతకుముందు చెప్పినప్పటికీ మంత్రిగారు యీ విధంగా తిరిగి 'గురువిందగింజ తనక్రింద నలుపు నెరగదని' వ్యాఖ్యానించడంలో అర్థంలేదు.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : ఒక విషయం మనవిచేస్తున్నాను. కేరళలోని కమ్యూనిస్టులు వేరు, మేము వేరు అని వారు చెబుతున్నారు. కమ్యూనిస్టు పార్టీ తరఫున మేము చెబుతున్నామని అన్నారు కదా అని నేను చెప్పాను. ఒకవేళ నాది తప్పే కావచ్చును. ఆ కమ్యూనిస్టులు వేరు, మేము వేరు అని శ్రీ సుందరయ్యగారు చెబితే సరే, కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన చట్టాలు మంచి ఉద్దేశంతోనే చేసి ఉంటారేమోనని నేను చెబుతున్నాను కాని వేళాకోళం చేయడానికి కాదు.

శ్రీ పి. సుందరయ్య : కాంగ్రెసు పార్టీలోనే ఒకరు ఒక విధంగాను మరొకరు మరొకవిధంగాను ఎందుకు చెబుతున్నారు? ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాంగ్రెసులో ఒకరు చెప్పినట్లు మరొకరు చెప్పడంలేదు. ఏ పరిస్థితులవల్ల ఇట్లా జరుగుతోంది? ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ రెండు అభిప్రాయాలు చెప్పడం లేదు కదా!

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : సరే. సెనేట్‌కు అధికారాలు తగ్గించారు అని కొందరు చెప్పారు. ఆఖరుకు ఆనరరీ డిగ్రీలను ఇచ్చే విషయంలో కూడా ఇబ్బందిని కలుగజేశారని రాజేశ్వరరావుగారు, మాజీమంత్రి చెన్నారెడ్డి గారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఏమేమో మాట్లాడారు ఆ ఏర్పాట్లన్నీ అవసరమని తోచి చేసినవే. మాజీమంత్రి మాట్లాడుతూ ఆనరరీ డిగ్రీలు రాజకీయ వేత్తలకు ఇవ్వకూడదని అన్నారు. అసలు డాక్టరేటు విలువను తెలిసి మాట్లాడతేదేమో అనుకుంటున్నాను. Phd., D. Sc, D. lit, M. D, M. S.—ఇవి డాక్టరేటు నియమాలలోనికి వచ్చేవి. నాలుగు మాత్రలు ఇచ్చే హోమియోపతి వైద్యుడూ డాక్టరే; M. B. B. S. చదివినవాడు డాక్టరే. వీరు ఆపద్ధతిలో డాక్టర్లు కారు. దేశానికి తగినంత సేవ రాజకీయ రంగములోనో, సాంస్కృతిక రంగం లోనో, విద్యారంగంలోనో చేసి గణనకెక్కినవారికి మనరాష్ట్రంలోను, మన దేశంలోనూ కాదు, అన్ని దేశాలలోను అన్ని విశ్వవిద్యాలయాలలోను డాక్టరేటు ఇవ్వడం ఉన్నది. ఎన్నో విశ్వవిద్యాలయాలు జవహర్ పండితునికి డాక్టరేటు ఇచ్చాయి. రాధాకృష్ణన్‌గారికిచ్చాయి. గోపాలరెడ్డిగారికి ఆంధ్ర విశ్వవిద్యా లయం ఇచ్చింది. సి. ఆర్. రెడ్డిగారు వగయిరా అనేకమంది administrators కు డాక్టరేటు ఇచ్చినారు. ఇది ప్రతి విశ్వవిద్యాలయంలోను ఉంటున్నదే; ఈ వేళ మార్పుచేసుకోవాలంటే కాదు. మంచిది కాదుకూడా, నిన్న కాక మొన్న వే ఉస్మా నియా విశ్వవిద్యాలయం కృష్ణమీనన్‌గారికి, రామకృష్ణారావుగారికి, దేశముఖ్ గారికి డాక్టరేటులను ఇచ్చింది. అధికారాలను తగ్గించేవిషయం ఏమీ ఇందులో లేదు. ఒకవిషయం మార్పుచేయవలసివచ్చింది. విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సెలర్లు

ఒక embarassing position ను గూర్చి మా దృష్టికి తెచ్చినారు. రహస్యం ఏమీ లేదు; ౖజైటపెట్టకంలో తప్పులేదు. ఎవరో నైహూగారో, స్టాలిన్‌గారో ఈ రాష్ట్రం వచ్చారనుకోండి. సరే, స్టాలిన్ చచ్చిపోయినాడనుకోండి; పోనీ, కృశ్చేవ్‌గారుకాని రాజకీయాలలో పేరుపొందినవారు మరొకరో వచ్చినారనుకోండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : స్టాలిన్ చచ్చిపోయినట్లు మంత్రిగారికి ఇప్పుడే తెలిసినది అనుకుంటాను.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : కమ్యూనిష్టుపార్టీ ఏలుబడిలో నున్న దేశాలలో బ్రతికి ఉన్నవా రెవరో, చచ్చిపోయినవా రెవరో తెలుసుకోవడం కష్టం మరి.

[*Smt. Lakshmi Kanthamma in the Chair*]

మిస్టర్ ఛైర్‌మన్ : స్పుత్నిక్‌లో ఏమైనా పంపిస్తారా పైకి ?

శ్రీ పి. సుందరయ్య : వారిని, అధ్యక్షురాలితో సహా శాసనసభ వారిని స్పుత్నిక్‌లో పైకి పంపిస్తారు.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : చెప్పినది repeat చేయడంలో అందం లేదు. అటువంటివా రెవరో వచ్చారనుకోండి, వారికి ఏదైనా ఆనరరీ డిగ్రీ ఇవ్వాలనుకుంటారు అనుకోండి, ఆ సంగతి వచ్చిన అతిథులకు తెలియదు గదా. అటువంటి సందర్భాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలోను, ఇతర విశ్వ విద్యాలయాలలోను నాకు తెలిసినంతవరకు యిప్పుడు అమల్లో వున్న సాంప్రదాయం ఏమిటంటే – దానినే convention అంటారు. వైస్-ఛాన్సెలరు ఎవరికి ముందు చెప్పకుండానే - లేకపోతే canvass చేసుకుంటారు, prejudices ఏర్పడుతాయి – సిండికేటు ముందుకు ప్రతిపాదన తెస్తారు. ఫలానా వారికి ఆనరరీ డిగ్రీ ఇవ్వదలచుకున్నామని, అంత, సిండికేటులోని సభ్యులందరు ఏకగ్రీవంగా అంగీకరిస్తే తప్ప అటువంటి డిగ్రీ ఇచ్చేపద్ధతి లేదు ఏ ఒక్కరు dissent చెప్పినా ఆ డిగ్రీని ఇవ్వరు. అదీ నియమం. అలా Syndicate ఏకగ్రీవంగా అంగీకారం అయినప్పుడే సెనేటుకు formal గా రిపోర్టు చేస్తారు. సిండికేటు సిఫార్సు చేసినట్లు సెనేటుముందు పెడతారు. సాధారణంగా pass చేస్తారు. అట్లా కాకుండా ఏ personal prejudices కారణంగానో ఆ వ్యక్తులమీద discussions చేయడం, దుయ్యబట్టడం ప్రారంభిస్తే ఏ విశ్వవిద్యాలయ సుసాంప్రదాయాలకు సరియైన పద్ధతికాదు అది. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఇట్టి ప్రతిపాదనలను సెనేటులో తేవడం, వాటిని అచ్చట తర్జనభర్జనలు చేసేపద్ధతి పనికిరాదు. అది సరియైన పద్ధతి కాదు; పాశ్చాత్య దేశాల విశ్వవిద్యాలయాలలో అట్లే ఉన్నది అని చెప్పారు. అందుచేత ఆ విధంగా పెట్టవలసి వచ్చినది. అంతేకాని Senate అధికారాలు తగ్గించాలని, ఒకరికి హెచ్చు చేయాలని అర్హత లేనివారికి డిగ్రీలు

ఇవ్వాలని అభిప్రాయాలు లేవు. అర్హత లేనివానికి డిగ్రీలున్నా విమర్శ చేయడానికి సులువే. ఈ పద్ధతి అనుసరించడం న్యాయం, సరి అయినదని మనవి చేస్తున్నాను. విద్యార్థులకు సెనేటు సిండికేట్లలో ప్రాతినిధ్యం ఇవ్వబడలేదని ఒక రిద్దరు సోషలిస్టు పార్టీ నుండి సూచనలు చేశారు. డాక్టర్ చెన్నారెడ్డిగారు కూడా ఇట్టి సూచనలే చేశారు దీనికి నేను జవాబు చెప్పనక్కర లేకుండానే, శ్రీమతి అమ్మన్నరాజాగారు కొంతకాలం విశ్వ విద్యాలయం వ్యవహారాలలో అనుభవం ఉన్నవారు కాబట్టి జవాబు చెప్పేశారు. "పరీక్షకు వెళ్ళేవారే పరీక్షా పత్రాలను దిద్దేవారిని ఏర్పాటు చేసుకునేపద్ధతి ప్రపంచములో ఎక్కడా ఉండదు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులుగా ఉంటూ ఆ విశ్వవిద్యాలయపు సెనేటు, సిండికేటులలో సభ్యత్వాన్ని పొందడం సాధ్యం కాదు, మంచిదీకాదు" అని చెప్పారు. అదే సరియైన జవాబు. అంతేకాక విశ్వ విద్యాలయంలో 25 సంవత్సరాలు దాటితేనే కాని సభ్యుడు కాకూడదని ఉన్నది. ఒక విశ్వవిద్యాలయంలో విద్యార్థిగా ఉంటూ మరొక విశ్వవిద్యా లయంలో సభ్యుడుగా ఉంటే బాధ లేకపోవచ్చు; అంతగా సిండికేటులోనికి వెళ్ళడం అంటే కష్టమైనవిషయం. Examiners ను appoint చేయాలి, Paper setters ను appoint చేయాలి. ఎన్నో confidential విషయాలుంటాయి. వాళ్ళంతా పెద్దవాళ్ళే; జాగ్రత్తగానే ఉంటారని చెప్పవచ్చు. We should not only do justice, Madam - but we should appear to do justice. ఈ దృష్ట్యా చెన్నారెడ్డిగారి సూచన మంచిది కాదేమో అనిపిస్తుంది. ప్రపంచంలో ఏ విశ్వవిద్యాలయంలోను ఇట్టి అవకాశం ఇవ్వబడలేదు. నిన్నగాక మొన్న చట్టంచేసిన కేరళములో కూడా ఇట్టి అవకాశం ఇవ్వబడలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: కేరళ రామనామమైపోయిందే!

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: మరొకరు మాట్లాడుతూ- కె.ఎల్. నరసింహారావుగారు అనుకుంటాను- ఆనాడు మంత్రులు విద్యార్థులను face చేయలేక దొడ్డిత్రోవన వెళ్ళిపోయారు. విద్యార్థుల movement ను చూసి భయపడ్డారు. అవి ఏవో ప్రగల్భాలు పలికారు. దొడ్డిత్రోవన వెళ్లడంకాదు; భయపడడం ముందేకాదు. సంజీవరెడ్డిగారి మంత్రివర్గం వచ్చిన తరువాత ఒక్క తుపాకి కాల్పు లేకుండా, ఆఖరుకు ఒక లాఠీ ప్రయోగమైనా లేకుండా ప్రభుత్వాన్ని నడుపుకుంటూ వస్తున్నాము. ఎదర ఇంటిలో నాలుగు ఆకులు లేస్తే సంతోషించేవ్వారున్నారు. అవకాశం వస్తే బాగా ఉంటుందని చూస్తుంటారు-ఎక్కడో నక్క కాచుకుని ఉన్నట్లు. కాని అటువంటిది సాధ్యపడలేదు. యిక్కడ, వారికి disappointment కలిగింది పాపం! ఏంచేస్తాం. సీతాకుమారిగారు ఈ విషయమై చక్కగా చెప్పినారు, "ఒక బిడ్డడు సంబంధంలేని అల్లరులలో పడి ఏ తుపాకులకో గురియై

ప్రాణం నష్టం కలగడమో మరొక ఆపదో తటస్థించినట్లయితే తల్లి హృదయం తండ్రి హృదయం ఏవిధంగా బాధపడుతుంది" అని అదే బాధలో మంత్రివర్గం పడ్డది ఆలోచన. వారందరు మన బిడ్డలు. వారికి పాపం తెలియదు. ఎవరో పురిగొల్పి వారు వెనుకనుండి వీరిని ముందుకు త్రోసినారు. వారి బిడ్డలను జాగ్రత్తచేసుకుని వీరిని ముందుకు త్రోసినారే. అందరి పిల్లలకీ సంగతి తెలిసి ఉంటే వారి అల్లరులు చేయరుగదా. వారిపై ఏమి చర్య తీసుకోవడం ? అమాయకులైన ఆ బిడ్డలను అల్లరిపాలు చేయడమేమిటి అని మంత్రివర్గం భావించినది. విద్యార్థిలోకం సంగతి నాకు తెలుసును. వారిలోని మంచితనం నాకు తెలుసును. అమాయకులను రెచ్చగొట్టి పురిగొల్పి ముందుకు త్రోసిన పరిస్థితి అది. ఆ situation ను జాగ్రత్తగా guard చేసినది ప్రభుత్వం. మంత్రులు పారిపోయారు. చేతకాలేదు అనడంలో అర్థం ఏమీ లేదు. చూడమనండి, వారికే తెలుసును. నేను ఒకసారి ఉపన్యాసం ఇస్తే నరసింహారావుగారు object కూడా చేసారు. వారికీ తెలిసిన విషయమే. విద్యామంత్రికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యాయుల మీద నమ్మకం పోయింది అని మాజీ విద్యామంత్రి సెలవిచ్చి నారు. నాకు ఆశ్చర్యం వేసినది. వారికి 'మహ' ఉన్నట్లు, మాకు పోయినట్లు నేను ఉపాధ్యాయలోకంతో (Teacher community) కలిసియే యున్నాను ; నాతో ఉపాధ్యాయలోకం కూడా కలిసియే యున్నది. నేను ఘంటాపథంగా సంతోషపూర్వకంగా తెలియజేస్తున్నాను ఈ విషయాన్ని. పండ్రెండు సంవత్స రాలుగా నేను ఏ విశ్వవిద్యాలయంతో సంబంధం కలిగిఉన్నా ఉపాధ్యాయులు నా వెనుకనే ఉన్నారు; నేను వారి వెనుకనే ఉన్నాను. వారి interests ను పూర్తిగా safeguard చేస్తున్నాను - వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కూడా, ఉపాధ్యాయ లోకంతో నాకు లంకెఉన్నది. మేముజాగ్రత్తగా వ్యవహారాలను నడిపించుకొంటు న్నాము. వారికి ఏవిధంగా ఎంతవరకు లాభం కలుగచేయాలో నాకు తెలుసును. అయితే వారిని గిల్లిముందుకు త్రోసి చిక్కులువస్తే తప్పుకునే పరిస్థితి నేను ఎరుగను. ఉపాధ్యాయులకు ఎంతవరకు స్థానం ఇవ్వాలనే విషయం ఆలోచించి ఎన్నో క్లాజులు ఇందులో పెట్టినాము. అవన్నీ వదలిపెట్టి ఎక్కడో ఆకాశంలో విమాన యానం చేసినారు పాపం ! ఎక్కోటేజీ. అన్ని ప్రయోజనాలను సమన్వయపరచి చక్కటి విశ్వవిద్యాలయ బిల్లులను చేయాలనే ఇట్లు చేసినాము. ఇంతకీ ఈబిల్లులు సెలక్టు కమిటీముందు చర్చకువస్తాయి. అంతా మాకే తెలుసును, మేమే సర్వజ్ఞుల మని అనుకోవడంలేదు. మంచి అనుకున్నవి, అవసరమైనవి మార్పులు చేసుకో వచ్చును. తప్పకుండా చేసుకుందాము. అందులో నష్టం ఏమీలేదు. అధికారాన్ని

అంతా ప్రభుత్వమే చేతులలో పెట్టుకొనే అభిప్రాయంతో ఉన్నదని అనుకోవడం పొరపాటు. ప్రభుత్వానికి ఉన్నంత అధికారమేదో ఉన్నది. ప్రభుత్వమన్న తరువాత ప్రభుత్వమే కాంగ్రెసు అధికారంలో ఉన్నా, కమ్యూనిస్టుపార్టీ అధికారంలో ఉన్నా, స్వతంత్రులు అధికారంలో ఉన్నా, ఉన్న అధికారమేదో ఉన్నది దానిని దుర్వినియోగం చేస్తారు. లేని అధికారం సంపాదిస్తున్నారు, విశ్వవిద్యాలయాలమీద పెత్తనం చేయడానికి చూస్తున్నారు. ప్రభుత్వంలోని ఒక డిపార్టుమెంటుగా చేసుకోవాలని చూస్తున్నారనే విమర్శరావడం దురదృష్టం. అందులో శ్రీ ఎక్బోటేగారిలాంటి అడ్మినిస్ట్రేటరు మాజీ మంత్రి యీవిధముగా చెప్పడం మరీ అన్యాయం. వారు ఉస్మానియా యూనివర్శిటని ఒక డిపార్టుమెంటుగా యింతకాలం చూశారు గనుకనే అనుభవపూర్వకంగా తెలిసినప్పటికి పదోరంగు అద్దాలు పెట్టుకుని మాట్లాడారేగాని విశ్వవిద్యాలయాలు యీ విధంగా మంచికే మారుతున్నాయి అనేది ఆలోచించకుండా మాట్లాడినందుకు విచారిస్తున్నాను. ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచాలనే, ఎన్నికలలో పెట్టి వాళ్లను obligation లో పెట్టి, చిన్నరకం మనుష్యులు పెద్దవాళ్ళు రాకుండా prevent చేసే పద్ధతిలేకుండా వారి appointment దర్జాగా, హుందాగా, మంచిపద్ధతిలో చేయాలనే అభిప్రాయంతో చేసిన ఏర్పాటిది. వారికి అధికారాలు హెచ్చు చేయాలనీ, autonomy పెంచాలనీ, అన్న అభిప్రాయాలతో ఈ బిల్లును చులకనగా విమర్శించడం న్యాయంగా లేదని మాత్రం మనవిచేస్తున్నాను. విమర్శించడం ధర్మం కనుక ప్రతిపక్షాలవారు విమర్శించారు. విమర్శించాలని అనుకున్నారు కనుక ఈ పక్షంలోనివారు కొందరు విమర్శిస్తున్నారనే అనుకుంటున్నానుగాని అందులోనిజముగా point వుండి తప్పకుండా అంతా విమర్శించారని అనుకోడం లేదు. ఏవయినా మార్చవలసిన విషయాలుంటే మార్చుదాము; అందులో అనుమానంలేదు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎక్కువమంది బయటివారికి స్థానం యిచ్చారు, ఆ area దాటి బయటికి యివ్వడం ఎందుకు, అదేపద్ధతిలో బయటి విశ్వవిద్యాలయాలలో మా కెందుకు అని ఏ విశ్వవిద్యాలయానికావిశ్వవిద్యా ఒక island క్రింద మనం వుండాలనుకుంటే అదికూడా పొరపాటు, ఒక రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు మూడు వున్నప్పుడు ఆ సంస్కృతి కలిసి పెంచుకోవడంలో గొప్పతనంవుంది. ఒక ప్రత్యేకకోర్సును ఒక విశ్వవిద్యాలయం specialize చేస్తున్నదనుకోండి. దానిని ఇంకొక విశ్వవిద్యాలయంలో ఎందుకు repeat చేయాలి? అందుకే మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయులను Ex-officio members గా

చేశాము. ఆవిధముగా కలిసినవారుంటే వారంతా కూర్చుని యోచించుకోడానికి వీలుంటుంది. ఎవరినో ఇద్దరిని పంపించి యోచన చేయుమంటే ఎలా నడుస్తుంది ? ఆ ఉపాధ్యాయులు వుండడంలోనే ఉపయోగం వుంటుంది. కాబట్టి ఆ area లో వున్న members ను యిక్కడకు యిక్కడ వున్నవారిని అక్కడకు వేయడంలో ప్రత్యేకంగా కలకాలం మూడు విశ్వవిద్యాలయాలు 3 islandsగా వుండిపోకుండా, ఆ మూడు విశ్వవిద్యాలయాలు ఎప్పటికైనా ఆంధ్ర ప్రదేశ్ అంతా, తెలుగుగడ్డమీద ప్రజలంతా జాతి విచక్షణ లేకుండా, మత విచక్షణలేకుండా జనాభా అంతాఒకటి అనే సంస్కృతి తెలుపాలనీ, ముక్కోటి ఆంధ్రులకు మూడు విశ్వవిద్యాలయాలున్నాయని సగర్వంగా చెప్పుకోవాలనే అభిప్రాయంతో చేశామే కాని "మాకే ఒక విశ్వవిద్యాలయం వుంది" అని ఏ ప్రాంతంవారు ఆ ప్రాంతంలో చెప్పుకోవాలనే అభిప్రాయం కాదు. అది మంచిఆశయము కాదు. మనందరకుకలిసి మూడు విశ్వవిద్యాలయాలున్నాయనడంలో యివ్వాళ మదరాసుకంటె ఎక్కువ స్థానంలో వున్నాం. మదరాసుకు రెండే విశ్వవిద్యాలయాలున్నాయి. అందుచేత ఆ మూడు విశ్వవిద్యాలయాల సంస్కృతి అభివృద్ధి సమంగా కావడం కోసమని యీ విధమైన ఏర్పాటు చేశాము. అది మంచిదనేఅభిప్రాయం పెద్దలంతా చెప్పారు. ఇందులో senators కు ఒకచోట ఎన్నికపెట్టి యింకోచోట నామినేషనుపెట్టారనే విమర్శ చేశారు. దానికి కారణం విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయులు ముగ్గురూ చెప్పారు. "Senate ఎన్నికలకోసమని విశ్వవిద్యాలయాలలోని డబ్బంతా ఖర్చుపెట్టడం న్యాయంకాదు. ఏ విశ్వవిద్యాలయానికి ఆ area లో పంచాయతీలకు వారిని ఎన్నుకునే హక్కు యివ్వండి; తక్కినచోట్ల ముగ్గురుముగ్గురుని nominate చేసి పంపిస్తే అనవసరంగా ఖర్చులేకుండాపోతుంది. లేకుంటే సంవత్సరం పొడుగునా ఎన్నికలే అవుతా"యని సూచన చేశారు. ఆ సూచనను అంగీకరించాము. తరువాత Registered Graduates యిచ్చట 150 మంది వున్నారు. ఎవరో registration చేస్తారుకదా 150 మాత్రమే వుండడం యేమిటి, 15 వుంచారు, మొట్టమొదట 5 అన్నారుకదా, బాగులేదని ప్రతిపక్ష నాయకులు విమర్శించారు. ఆ విషయం కూడా బాగా తర్జనభర్జన చేశాము. ఇపుడున్న 150 మందికి 15 అంటే 10 మందికి ఒకడని అనుకునే పరిస్థితివస్తే అది సరియైనపద్ధతికాదు. వారు ఇంకోటికూడా అన్నారు. ఎప్పుడైతే యీ అవకాశం కల్పించామో Graduates పెరుగుతారు. ఎక్కువ మంది register చేసుకుంటారు. Registration చేసుకుంటే అధనం విశ్వవిద్యాలయానికే వస్తుంది. "Graduates అయిన తరువాత వారందరిని రిజిష్టరులో

మీరే ఎందుకు చేర్చుకూడదు ?" అని వారన్నారు. మీరు చెప్పినట్లు ప్రభుత్వం చేస్తే విశ్వవిద్యాలయ autonomyకి భంగంకదా ! వారొకప్రక్క విశ్వవిద్యాలయాల autonomyకి భంగం కలిగించకూడదని చెబుతూనే "విశ్వవిద్యాలయాలలో ప్యాసయిన Graduatesను automatic గా రిజిష్టరు చేయాలని ప్రభుత్వం చెప్పాలి" అనడం సరియైన పద్ధతి కాదు. కేరళలో కూడా Registered Graduates విషయంలో యీవిధముగానే చేశారు

శ్రీ పి. సుందరయ్య : కేరళలో నేను వుంటే వాటన్నిటికీ సవరణలు పెట్టే వాడిని.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : ఇప్పుడైనా వారక్కడికి వెళ్ళవచ్చు.

శ్రీ పి. సుందరయ్య · నేను అక్కడ అసెంబ్లీ సభ్యుడను కాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : వారు చేర్చుకుంటే కావచ్చుగదా ! కేరళ University Act లో ఇట్లున్నది.

The following personnel shall be deemed to be registered graduates of the University. All registered graduates (not graduates) of the Travancore University on the date of the commencement of the Act, all registered graduates af the Madras University who on the date of the commencement of this Act are ordinarily residents in the State provided only such of those registered graduates (he is not saying graduates) of the Madras University referred to in clause 2 who apply to the Kerala University and get their names registered within one year from the date of the commencement of rhe Act and shall be entitled to be deemed to be registered.

Registered graduate means registered under the provisions of this Act and the Statutes and includes graduates deemed to be registered graduates.

అంతేగాని గవర్నమెంటు అందులో ప్యాసైన వారందరిని registered Graduates అనలేదు. ఆమాత్రం freedom Universityకి యిచ్చారు. ఆవిధముగా మనంకూడ యివ్వడం ధర్మం. ఆవిధముగానే యిచ్చాం. అంతే ఒకవిషయం ; ఇది శాసనసభ కనుక ప్రభుత్వాన్ని విమర్శన చేయడం న్యాయమే అనే పద్ధతిలో విమర్శన చేయడం సరియైన పద్ధతి కావచ్చు. కాని యివన్నీ సమగ్రంగా పరిశీలనచేసి, రేపు సెలెక్టుకమిటీలో జాగ్రత్తగా యోచన చేసిన తరువాత నిర్ణయాలు చేసుకోవచ్చు. అయితే కొంతమంది విశ్వవిద్యాలయాలతోటి అనుభవం ఉన్నవారు మాత్రం practical aspect తీసుకుని చెప్పారు.

Criticism అవసరం. Constructive criticism చాలామంచిది. దానివల్ల లాభాలున్నాయి. శ్రీమతి అమ్మన్నరాజాగారు, శ్రీమతి సీతాకుమారిగారు, శ్రీ శేషాద్రిగారు, శ్రీ పి. గోపాలురెడ్డిగారు, శ్రీ కూర్మయ్యగారు, శ్రీ లక్ష్మణదాస్ వగయిరాలు constructive గా మాట్లాడారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : శ్రీ రాజేశ్వరరావు గారో ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : శ్రీ రాజేశ్వరరావుగారికి ఇంకా చాలా అనుభవం కావాలి. అంతా మొత్తంమీద అభిప్రాయం యిచ్చారు. అందరికీ నా ధన్యవాదాలు. శ్రీ నరసింహారావుగారు బనారస్ యూనివర్సిటీని misquote చేశారు. బనారస్ యూనివర్సిటీని example గా తీసుకొండని చెప్పారు. అది తీసుకునే యివన్నీ చేయవలసి వస్తే, అలాగే Ordinance చేస్తే ఆ Ordinance ప్రకారం యూనివర్శిటీని నడిపే యోగ్యత రాకూడదని నా అభిప్రాయం. ఇందులో రెండు కమిటీలు వేశారు; Section 8 and Section 20 తీసి వేయాలని శ్రీ ఎక్బోటే లాంటివారు కూడా వాదన చేశారు. అది న్యాయమైనది కాదు. ఆ కమిటీలు ఎప్పుడైన వచ్చే difficult situation గురించి ఉద్దేశించబడినవి. శ్రీ సుందరయ్యగారు గ్రహించారు. ఎప్పుడయినా dificult situation వస్తే ప్రభుత్వం సరిగా నడవకపోతే ఆ కమిటీలు అధికారాన్ని exercise చేయడానికి ఒక provision కల్పించారు. సభవారికి నేను మనవి చేసేది గత 30 సంవత్సరాలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపన అయినప్పటికీ యీనాటివరకూ ఒకసారైనా ఆ కమిటీ exercise చేయలేదు. ప్రభుత్వం interfere కాదనడానికి యింతకంటె వేరే తార్కాణం అక్కరలేదు. కాని safe guard clauses అవసరం. Student population కంటె politician teacher యొక్క పరిస్థితులు dangerous గా వున్నాయి. ఇవ్వాళ Vice-Chancellorship కి ఎన్నిక పెడితే వీరు divided అయి ఎంతవరకు తీసుకువెళ్ళాలో అంతవరకు తీసుకువెళ్ళుతారనే అభిప్రాయం చొప్పున మన అనుభవాన్ని పురస్కరించుకుని యీ బిల్లు తయారుచేశాము. ఈ విషయంలో మీకు చెప్పగలిగినంత యీ కాలములో మనవిచేశాను. ఇంకా చెప్పవలసిన విషయాలుంటే మనం సెలక్టు కమిటీ stage లో మాట్లాడుకుందాం. సందేహాలు తీర్చాననే అనుకుంటున్నాను. ఈ విషయాలు మనస్సులో పెట్టుకుని యీ బిల్లులను Select Committee కి పంపించడానికి ఆమోదం యిప్పించమని కోరుతున్నాను.

[*Mr. Speaker in the Chair*]

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : On a point of information, Sir,

మిష్టర్ స్పీకర్ : ఆమె ruling యిచ్చారు అయిపోయింది.

Mr. Speaker : The question is :

"That the Osmania University Bill 1958 be read a first time."

The motion was adopted.

Sri S. B. P. Pattabhirama Rao : Sir, I beg to move :

" That the Osmania University Bill, 1958 be referred to a Joint Select Committee consisting of 32 members of whom 24 shall be from the Assembly, namely:

1. Sri K. V. Ranga Reddy, Minister for Home
2. Sri J. V. Narsinga Rao, Minister for Irrigation and Power
3. Sri K. Brahmananda Reddy, Minister for Finance
4. Sri N. Ramachandra Reddy
5. Smt. Masooma Begum
6. Sri P. V. Narasimha Rao
7. Smt. T. N. Sada Lakshmi
8. Sri Shukur Baig
9. Sri M. R. Appa Rao
10. Sri T. V. Raghavulu
11. Sri A. C. Subba Reddy
12. Sri Vadrevu Gopalakrishna
13. Sri P. Anthony Reddy
14. Sri Peddinti Ramaswamy
15. Sri K. Vijaya Bhaskara Reddy
16. Sri Baddam Yella Reddy
17. Sri P. Sundarayya
18. Sri Pillalamarri Venkateswarlu
19. Sri Ch. Rejeswara Rao
20. Sri P. Narasinga Rao
21. Sri B. Sreerama Murthy
22. Sri Vavilala Gopalakrishnayya
23. Sri R. B. Ramakrishna Raju

and

24. myself (Sri S. B. P. Pattabhirama Rao)

and 8 members from the Legislative Council; that this Assembly recommends to the Council that Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of members to be appointed by the Council to the said Joint Select Committee."

Mr. Speaker: The question is:

"That the Osmania University Bill, 1958, be referred to a Joint Select Committee consisting of 32 members 24 of whom shall be from the Assembly, namely:—

1. Sri K. V. Ranga Reddy, Minister for Home
2. Sri J. V. Narsinga Rao, Minister for Irrigation & Power
3. Sri K. Brahmananda Reddy. Minister for Finance
4. Sri N. Ramachandra Reddy
5. Smt. Masooma Begum
6. Sri P. V. Narasimha Rao
7. Smt. T. N. Sada Lakshmi
8. Sri Shukur Baig
9. Sri M. R. Appa Rao
10. Sri T. V. Raghavulu
11. Sri A. C. Subba Reddy
12. Sri Vadrevu Gopalakrishna
13. Sri P. Anthony Reddy
14. Sri Peddinti Ramaswamy
15. Sri K. Vijaya Bhaskara Reddy
16. Sri Baddam Yella Reddy
17. Sri P. Sundarayya
18. Sri Pillalamarri Venkateswarlu
19. Sri Ch. Rajeswara Rao
20. Sri P. Narasinga Rao
21. Sri B. Sreerama Murthy
22. Sri Vavilala Gopalakrishnayya
23. Sri R. B. Ramakrishna Raju

and

24. Myself (Sri S. B. P. Pattabhi Rama Rao)

and 8 members from the Legislative Council; that this Assembly recommends to the Council that Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of members to be appointed by the Council to the said Joint Select Committee."

The motion was adopted.

Mr. Speaker: The question is:

"That the Andhra University (Andhra Pradesh Amendment) Bill 1958 be read a first time."

The motion was adopted.

Mr. Speaker: Now there are two amendments of Srı Vavilala Gopalakrıshnayya.

The question is:

" That the Bıll be deferred for one year."

The motion was negatived.

Sri Vavilala Gopalakrishnayya: Sir, I demand a division.

The House then dıvided.

Ayes: 39 Noes 105

The motion was negatived.

Mr. Speaker: The question ıs:

" That the Bill be circulated for the purpose of eliciting public opinion."

The motıon was negatived.

Srı S. B. P. Pattabhi Rama Rao: Sir, I beg to move:

"That the Andhra Uuniversity (Andhra Pradesh Amendment) Bill, 1958 be referred to a Joint Select Committee consisiiug of 32 members 24 of whom shall be from the Assembly, namely:

1. Sri K. V. Ranga Reddy, Minister for Home
2. ,, J. V. Narasıng Rao, Minister for Irrigation & Power
3. ,, K. Brahmananda Reddy, Minister for Finance
4. ,, N. Ramachandra Reddy
5. Smt. Masooma Begum
6. Sri P.V. Narasimha Rao
7. Smt. T.N. Sada Lakshmi
8. Sri Shukur Baig
9. ,, M.R. Appa Rao
10. ,, T. V. Raghavulu
11. ,, A.C. Subba Reddy
12. ,, Vadrevu Gopalakrishna
13. ,, P. Anthony Reddy
14. ,, Peddinti Ramaswamy
15. ,, K. Vijaya Bhaskara Reddy
16. ,, Baddam Yella Reddy
17. ,, P. Sundarayya
18. ,, Pillalamarri Venkateswarlu
19. ,, Ch. Rajeswara Rao
20. ,, P. Narasinga Rao

21. „ B. Sreerama Murthy
22. „ Vavilala Gopalakrishnayya
23. „ R. B. Ramakrishna Raju

and

24. myself (Sri S.B.P. Pattabhi Rama Rao)

and 8 members from the Legislative Council; that this Assembly recommends to the Council that Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of members to be appointed by the Council to the said Joint Select Committee."

Mr. Speaker: The question is:

"That the Andhra University (Andhra Pradesh Amendment) Bill, 1958 be referred to a Joint Select Committee consisting of 32 members 24 of whom shall be from the Assembly, namely:

1. Sri K. V. Ranga Reddy, Minister for Home
2. „ J. V. Narasinga Rao, Minister for Irrigation and Power
3. „ K. Brahmananda Reddy, Minister for Finance
4. „ N. Ramachandra Reddy
5. Smt. Masooma Begum
6. Sri P. V. Narasimha Rao
7. Smt. T. N. Sada Lakshmi
8. Sri Shukur Baig
9. „ M. R. Appa Rao
10. „ T. V. Raghavulu
11. „ A. C. Subba Reddy
12. „ Vadrevu Gopalakrishna
13. „ P. Anthony Reddy
14. „ Peddinti Ramaswamy
15. „ K. Vijaya Bhaskara Reddy
16. „ Baddam Yella Reddy
17. „ P. Sundarayya
18. „ Pillalamarri Venkateswarlu
19. „ Ch. Rajeswara Rao
20. „ P. Narasinga Rao
21. „ B. Sreerama Murthy
22. „ Vavilala Gopalakrishnayya
23. „ R. B. Ramakrishna Raju

and

24. Myself (Sri S. B. P. Pattabhirama Rao)

and 8 members from the Legislative Council; that this Assembly recommends to the Council that Council do join the said Joint Select

Committee and communicate to the Assembly the names of members to be appointed by the Council to the said Joint Select Committee."

The motion was adopted.

Mr. Speaker : The question is :

"That Sri Venkateswara University (Andhra Pradesh Amendment) Bill 1958 be read a first time."

The motion was adopted.

Mr. Speaker : Now, Sri Vavilala Gopalakrishnayya's amendments on Sri Venkateswara University (Andhra Prndash Amendment) Bill 1958.

The question is :

"That the Bill be deferred for one year."

The motion was negatived.

Sri Vavilala Gopalakrishnayya : Sir, I demand a division.

The House then divided.

Ayes : 39 Noes : 105.

The motion was negatived.

Mr. Speaker : The question is :

"That the Bill be circulated for the purpose of eliciting public opinion."

The motion was negatived.

Sri S. B. P. Pattabhi Rama Rao : Sir, I beg to move :

"That the Sri Venkateswara University (Andhra Pradesh Amendment) Bill, 1958 be referred to a Joint Select Committee consisting of 32 members 24 of whom shall be from the Assembly, namely :

1. Sri K. V. Ranga Reddy, Minister for Home
2. ,, J. V. Narasing Rao, Minister for Irrigation & Power
3. ,, K. Brahmananda Reddy, Minister for Finance
4. ,, N. Ramachandra Reddy
5. Smt. Masooma Begum
6. Sri P. V. Narasimha Rao
7. Smt. T. N. Sada Lakshmi
8. Sri Shukur Baig
9. ,, M. R. Appa Rao
10. ,, T. V. Ragahvulu

11. „ A. C. Subba Redddy
12. „ Vadrevu Gopalakrishna
13. „ P. Anthony Reddy
14. „ Peddinti Ramaswamy
15. „ K. Vijaya Bhaskara Reddy
16. „ Baddam Yella Reddy
17. „ P. Sundarayya
18. „ Pillalamarri Venkateswarlu
19. „ Ch. Rejeswara Rao
20. „ P. Narasinga Rao
21. „ B. Sreerama Murthy
22. „ Vavilala Gapalakrishnayya
23. „ R. B. Ramakrishna Raju

and

24. „ Myself (Sri S. B. P. Pattabhi Rama Rao)

and 8 members from the Legislative Council; that this Assembly recommends to the Council that Council do joint the said Joint Select Committee and communicate to the Assembly the names of members to be appointed by the Council to the said Joint Select Committee."

Mr. Speaker: The question is:

"That the Sri Venkateswara University (Andhra Pradesh Amendment) Bill, 1958 be referred to a Joint Select Committee consisting of 32 members 24 of when shall be from the Assembly, namely:

1. Sri K. V. Ranga Reddy, Minister for Home
2. „ J. V. Narasing Rao, Minister for Irrigation & Power
3. „ K. Brahmananda Reddy, Minister for Finance
4. „ Ramachanbra Reddy
5. Smt. Masooma Begum
6. Sri P. V. Narasimha Rao
7. Smt. T. N. Sada Lakshmi
8. Sri Shukur Baig
9. „ M. R. Appa Rao
10. „ T. V. Raghavulu
11. „ A. C. Subba Reddy
12. „ Vadrevu Gopalakrishna
13. „ P. Anthony Reddy
14. „ Peddinti Ramaswamy
15. „ K. Vijaya Bhaskara Reddy
16. „ Baddam Yella Reddy

17. „ P. Sundarayya
18. „ Pillalamarri Venkatewarlu
19. „ Ch. Rajeswara Rao
20. „ P. Narasinga Rao
21. „ B. Sreerama Murthy
22. „ Vavilala Gopalakrishnayya
23. „ R. B. Ramakrishna Raju

and

24. Myself (Sri S. B. P. Pattabhi Rama Rao)

and 8 members from the Legislative Couucil; that this Assembly recommends to the Council that Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of members to be appointed by the Council to the said Joint Select Committee."

The motion was adopted.

HALF - AN HOUR DISCUSSION REGARDING THE PRUNING OF PLAN EXPENDITURE

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, జనం అంతా వెళ్ళినతరువాత ప్రారంభిద్దాము. వెళ్ళేవాళ్లంతా జనం. ఉండేవాళ్ళు సభ్యులు.

శ్రీ యల్. లక్ష్మణదాసు (పాతపట్నం-జనరల్): అధ్యక్షా, గౌరవ సభ్యులు వెళ్లుతుంటే జనము అంతా వెళ్ళుతున్నారని గోపాలకృష్ణయ్యగారు అంటున్నారు. అది (జనం వెళ్ళుతున్నారనేది) సవ్యమైనపదమేనా? దానిని గురించి రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : బాగానే ఉన్నది. ఫరవాలేదు. మనం అంతా జనమే.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, మన ఆంధ్రప్రదేశ్ కు ప్లానింగ్ కమిటి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఈ సంవత్సరానికి 30 కోట్ల రూపాయలు ఇచ్చుటకు అంగీకరించిందని చెబుతున్నారు. కాని మొట్టమొదట మనకు కావలసినవిగా కోరినవి 42 కోట్ల 14 లక్షలు. దానికి తగిన ఆదాయం మన ప్రభుత్వం చూపించుకుంటే ఆమొత్తం ఇస్తామని కేంద్రప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ అన్నది. దానికిగాను 12 కోట్ల రూపాయలు మాత్రమే మనకు ఆదాయం వస్తుందని అంచనావేశాం. దానిప్రకారం లెక్కచూచుకుంటే ఇంకా 20 కోట్ల రూపాయలు కావలసియున్నది. అది వారిచ్చే పరిస్థితులలో వస్తుందికనుక ఇంతవరకు కోరాము అని అంటున్నారు. నిన్న రిజర్వుబ్యాంకు తరఫున విదేశాలకు వెళ్ళిన శ్రీ అయ్యంగార్ ప్రపంచమంతా తిరిగివచ్చి మన ఆర్థిక స్థితి చాలా సమున్నతముగా ఉన్నదని, నిరాశపడనక్కరలేదని ఇతర దేశాలనుంచి వచ్చే

ద్రవ్యముకూడా తప్పకుండా వస్తుందని ఇచ్చిన రిపోర్టు చాలా ఉత్సాహజనకంగా ఉన్నది. దానినిబట్టి మన పంచవర్ష ప్రణాళికలో దమ్మిడి తగ్గించవలసిన అవసరం లేదని తెలుస్తున్నది.

ఈ పరిస్థితులు పురస్కరించుకొని, మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో "మీరు ప్రధానంగా ఆలోచించవలసినవి మూడు సమస్యలున్న"వని చెప్పాలని కోరుతున్నాను. మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని మూడు విషయాలు అడగవలసి ఉన్నది. (1) నాగార్జునసాగర్ ప్రాజెక్టు రాష్ట్రప్రభుత్వం ప్రాజెక్టుగా కాకుండా, కేంద్రప్రభుత్వ ప్రాజెక్టుగా తీసుకోవాలని లేకపోతే, ఆ ప్రాజెక్టు నిర్మాణము పూర్తి అయి, అది అమలులోకి వచ్చేంతవరకు దానిమీద వడ్డీ వసూలు చేయకుండా ఉండేపద్ధతి అమలు జరపాలని కోరవలసిఉన్నది. (2) ఎలక్ట్రిసిటీ విషయంలో మనం ముందుకు వెళ్ళామని అనుకొంటున్నాము. నిజమే. కాని ఈ టెంపో మెయిన్‌టెయిన్ చేయాలంటే, ఇంకా ఎక్కువగా సమగ్రంగా కేంద్రప్రభుత్వం డబ్బుఇవ్వవలసినటువంటి అవసరము ఉన్నది. ఏమాత్రం డబ్బు ఇవ్వకపోయినా, తయారు చేసిన మొత్తము పథకాలన్నీ దెబ్బ తింటాయనేది కేంద్రప్రభుత్వానికి తెలియజేసి, వారిని ఎక్కువ డబ్బును అడగవలసి ఉన్నది. (3) కోర్ ఆఫ్ ది ప్లానులో, ఆంధ్రప్రాంతానికి చెందినది ఒకటికూడా లేకపోవటము చాలా విచారకరమైన విషయము. సింద్రీ ఫ్యాక్టరీ మాదిరిది మాకుకూడ ఒక ఎరవుల ఫ్యాక్టరీ ఇవ్వాల్సిందని ఇదివరకు అడిగాము. దాని విషయము ఏమీ తేల్చకుండా ఉంచారు. పేపర్ ఫ్యాక్టరీ, న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్నారు. కాని, అదికూడ వెనక్కుపోయింది. వీటన్నింటివల్ల ఆంధ్ర అభివృద్ధి చాలా కుంటుపడుతున్నది. ఆంధ్రదేశం చాలా వెనకబడిఉన్నదికనుక, దానికి కావలసిన ప్రాజెక్టులకు సమగ్రమైనడబ్బు ఇవ్వవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరవలసివుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఇవాళ ఉన్నటువంటి టెంపో పోయినట్లయితే, మళ్ళీ అందుకోవటం చాలా కష్టమౌతుందని ప్రభుత్వం కూడ తన అనుభవంలో తెలుసుకొన్నది. ఈ ప్రభుత్వమే కాదు. కేంద్రప్రభుత్వానికి సంబంధించినవారు కూడ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వర్కు చూసి "ఇతర రాష్ట్రాలకన్నా తక్కువ డబ్బుతో, చౌకగా, చాలా ఎఫిషియంట్‌గా త్వరగా పని జరుగుతున్నద"ని చెబుతున్నారు. ఇదివరకు కేంద్ర ఇరిగేషన్ మంత్రిగా ఉన్న యస్. కె. పాటిల్ ఆ ప్రాజెక్టు చూసి, అక్కడ టెంపో చూసి, అక్కడ ఉత్సాహంగా జరుగుతున్న పనిచూసి తమ సంతృప్తిని వెల్లడించారు. కేంద్ర జల, విద్యుచ్ఛక్తి సమితి తరఫున వచ్చినవారు కూడ అదేవిధంగా చెప్పారు. అక్కడ ఉన్న టెంపో చూసి, అక్కడ చాలా చౌకగా, త్వరగాపని జరుగుతున్నదని చెబుతున్నారు. అటువంటి సర్టిఫికేట్ వారు ఇచ్చారు. అటువంటప్పుడు, దానికి తగిన టెంపోను మెయిన్‌టెయిన్ చేయకుండా యీ

ఉన్నటువంటి వర్కర్సు అందరూ వెనక్కుపోయి, పని పాడైతే, ఇక మళ్ళీ ఆ టెంపో అందుకోవటం చాలా కష్టమైపోతుంది. అందువల్ల మనకు ఇస్తామన్నటు వంటి ఏడు కోట్ల రూపాయలు మాత్రమే కాకుండా, ఇంకా ఎక్కువ డబ్బు మనం వారిని అడగవలసి ఉన్నది. మన ప్రభుత్వంవారు సంవత్సరానికి 11 కోట్ల రూపాయలు అడుగుతున్నారు 11 కోట్ల రూపాయలు న్యాయంగా చాలదని నా నమ్మకము. ఉదాహరణకు, క్రిందటి సంవత్సరము జరిగిన పనికి, అప్పుడు మనం డబ్బు ఇవ్వక, ఆ కంట్రాక్టర్సును, వర్కర్సును ఆపి మార్చి 31 వ తేది అయిన తర్వాత, ఏప్రియల్ ఒకటవ తేదిన వారికి డబ్బు ఇచ్చేటప్పటికల్లా, ఇవాళ జరుగుతున్న పనికి మళ్ళీ ఈ సంవత్సరంలో డబ్బు తక్కువ అవుతున్నది. కాబట్టి ఇప్పుడు జరుగుతున్న పని, టెంపో దెబ్బతినకుండా ఉండాలంటే మనం వెంటనే ఎక్కువ డబ్బు కేంద్రప్రభుత్వాన్ని కోరవలసి ఉన్నది.

ఈనాడు ప్లానింగ్ అమలు జరుగుతున్నది. ప్లానింగ్‌కు కావలసినది ఏమిటంటే: ఎప్పుడైతే పని ప్రారంభిస్తామో, ఆ పని వెనక్కు పోకుండా ఉండాలి. ప్రారంభించిన పని ఆగకుండా ఉండాలి. అందుకు కావలసిన, సమగ్ర మైన ధనము చూపించకపోతే పని దెబ్బతింటుంది. ఇంత పెద్ద ప్రాజెక్టు యొక్క పని దెబ్బతిన్నట్లయితే, చాలా నష్టపడతాము. ఇతర ప్రాజెక్టులకు అవుతున్న ఓవర్‌హెడ్. చార్జెస్ చూసుకొంటే, — భక్రానంగల్‌కు దాదాపు 25 పర్సెంట్, 40 పర్సెంట్ వరకు అయిందని అనుకొంటున్నాము. కాని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 8 పర్సెంట్ కాదుకదా, 6 పర్సెంటు కూడ దాటనటివంటిపరిస్థితి ఉన్నది అందువల్ల చాలా ఎఫిషియంట్‌గాను, చాలాచౌక గాను అక్కడ పని జరుపుతున్నారనేదాంట్లో ఎట్టి అనుమానం లేదు. కాబట్టి ఆ ప్రాజెక్టుకు హెచ్చుడబ్బు కేంద్రప్రభుత్వాన్ని అడగమని. అధ్యక్షా మీ ద్వారా, రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను. దానికి ఎక్కువడబ్బు ఇవ్వకపోతే, అక్కడ పని కుంటుపడుతుంది.

పోచంపాడు ప్రాజెక్టుకు సమగ్రంగా విచారణ జరుగుతున్నదని చెప్పారు. చాలా సంతోషము. అయితే, ఆ విచారణను వెంటనే పూర్తిచేసి, దానిని యీ పంచవర్షప్రణాళిక అఖరు దశలోనైనా చేర్చేందుకు ప్రయత్నించాలని కోరుతున్నాను. ముఖ్యంగా గోదావరి నీళ్ళు తీసుకుపోయి దక్షిణప్రాంతానికి అందజేసే ఆలోచన ఏదో జరుగుతున్నదంటున్నారు. కాని యీ శాసనసభలో చెప్పేటప్పుడుమాత్రం, 'ఆంధ్ర ప్రాంతానికి నీరు ఉంది, అదంతా వాడుకొన్న తర్వాత, మిగిలింది సముద్రంలో కలిసేబదులు దక్షిణాదికి ఇస్తే మాకేమి అభ్యంతరంలేదని' అంటున్నారు. ఆమాట మళ్లీచెప్పాలి. అదే జోనల్ కమిటీలో కూడ చెప్పాలి. లేకపోతే మనము దెబ్బతింటాము. అందువల్ల వెంటనే ప్రభుత్వం

పోచంపాడు ప్రాజెక్టు తీసుకోవాలి. అయితే ఇప్పుడు అమలుజరుగుతున్న ప్రణాళికలో జరుగుతున్నటువంటి పనిచూస్తే, మనం ఇంకా ఎక్కువగా పని చేయగలమనే విశ్వాసం నాకు ఉన్నది. దీనికి ప్రజలయొక్క సహకారంకూడ వస్తుందని చెబుతున్నాను.

దాదాపు 12 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని అంచనాలు వేసినామని మొన్న మంత్రిగారు చెప్పారు. బహుశా అది కరక్ట్ అనే అనుకొంటాను ఆ 12 కోట్ల రూపాయలు కేవలం అంచనాయే. ఇంకా ఎక్కువ ఆదాయంవచ్చే అవకాశాలున్నాయనికూడ వారు చెప్పారు. ఆ విషయంలో మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి మూడుకోట్ల జనాభా వెనక్కు తగ్గకుండా, పూర్తిసహకారం ఇవ్వాల్సిందనే దాంట్లో నాకు ప్రభుత్వానికి మధ్య ఎట్టి అభిప్రాయభేదంంలేదు. అదే సంగతిని నేను మీద్వారా ప్రజలకుకూడ విన్నపము చేస్తున్నాను. అయితే ఒకటి ఉన్నది.

"ప్రజాప్రభుత్వంలో పంచాయితీ సమితి" అని ఒక పుస్తకం వేశారు. దాంట్లో "స్వరాజ్యం తర్వాత" అని ఒక ఆధాయం ఉన్నది. సాధారణముగా యీ పుస్తకాలలో బొమ్మలువేస్తారు. అట్లాగే దీంట్లోకూడ బొమ్మలువేశారు. "స్వరాజ్యం తర్వాత" అన్న హెడ్డింగ్ చూసుకొని, చదివే ఓపికలేకుండా, పుస్తకంచూస్తే, రెండు కుక్కలు కొట్లాడుకొంటున్నట్లుగా ఒక బొమ్మ అవుపడుతున్నది. "స్వరాజ్యం తర్వాత" ఫలితం బొమ్మలో చూపించినట్లు కుక్కలు కొట్లాడుకోవటమేనా? అదికాకుండా ఉండే ప్రయత్నం తోటి, మనం యీ ప్రణాళికలు అమలుజరపాలని చెబుతున్నాను. ఒకవేళ ఆబొమ్మ వేయటంలో ప్రెస్‌వారు పొరపాటు చేశారా, అంటే చేయరు. పుస్తకం వేసేటప్పుడు మనం దానికి తగ్గటువంటి బొమ్మలే వేస్తాము. దానికి సూచనగానే బొమ్మలువేస్తాము. ఇట్లాంటి పబ్లికేషన్సులోమాత్రం చాలా జాగ్రత్తగా ఉండవలసిందని చెబుతున్నాను. రెండు కుక్కలు కొట్లాడుకొనేనట్లు, ప్లానింగ్‌లో కొన్ని జరుగుతున్నమాట నిజమే. బహుశా అది ఉద్దేశపూర్వకంగానే చేశారేమోనని అనుకొంటున్నాను. ఎందుకంటే, అక్కడ ఉన్నటువంటి కంట్రాక్టర్సు వగైరాలకు చేసేటటువంటి ప్రయత్నాలు, సమగ్రంగా పథకము జరగకపోవటం—కుక్కల పోట్లాట జరుగుతున్నది.

ముఖ్యంగా, కమ్యూనిటీ డెవలెప్‌మెంటులో కొంత మార్పు వచ్చిందని చెప్పారు. పనులు ఎక్‌స్టెన్‌సివ్‌గా జరుగుతున్నాయని చెప్పారు. ఇదివరకుమాదిరిగా యన్. ఇ. యస్. సి. డి. పోస్ట్ ఎక్‌స్టెన్‌షన్ అనేవేవీ లేకుండా, అమలు జరుపుతున్నామన్నారు. సంతోషము. అయితే, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పని జరుగుతున్నది. అవి వద్దని చెప్పటంలేదు. కాని మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై కాన్‌సెన్‌ట్రేషన్ తగ్గింది. రెండవ పంచవర్ష ప్రణాళిక క్రింద మైనర్

ఇరిగేషన్ ప్రాజెక్టులకొరకు జరగవలసినపని, జరగటంలేదు. రెండవ పంచవర్ష ప్రణాళిక మళ్ళీ సరిచేసి 300 కోట్ల రూపాయలు తగ్గించి ఇచ్చారు. అందువల్ల దాంట్లో జరగవలసిన పని జరగటంలేదు. దానికి ఏదో లెజిస్లేషన్ తీసుకురావా లని ప్లానింగ్ కమీషన్ తమయొక్క ఎప్రయిజల్ ఆఫ్ ది సెకండ్ ఫైవ్ ఇయర్ ప్లాన్‌లో వివరంగా చెప్పారు. ఈ ప్రణాళికలు అమలుజరిపేటప్పుడు, ప్రభుత్వం ప్రజలయొక్క సహకారాన్ని పూర్తిగా పొందుతున్నదా అని అడుగుతున్నాను. ఇవాళ కమ్యూనిటీ డెవలెప్‌మెంట్ వర్కుస్‌లో పూర్తిగా ప్రజల సహకారం రావటంలేదు చాలా డబ్బు వేస్ట్ అవుతున్నది. ఇది నేనేకాదు చెబుతున్నది, ఫిఫ్త్ ఎవల్యూయేషన్ రిపోర్టులో ప్రభుత్వము యొక్క ప్లానింగ్ కమీషన్ కూడ చెప్పిందనేది మరచిపోవద్దు. మనం వచ్చిన డబ్బును మాత్రం పోనివ్వకూడదు. ఆ డబ్బును ఎక్కువ ఉపయోగపర్చాలి. ప్రజలకొరకు ఖర్చుపెట్టాలి. కాని, ప్లానింగ్‌లో ప్రజలయొక్క సహకారం రాలేదంటే, దానికి ప్రధానకారణం, దానిని జరుపుతున్నటువంటి విధానమేనని చెబుతున్నాను. ప్లానింగ్‌కు ప్రజల యొక్క సహకారం తీసుకొనేపద్ధతి అవలంభించటంలేదు.

తరువాత, నాగార్జునసాగర్ దగ్గర పెద్ద తగాదాలు వచ్చి జనం వెళ్ళి పోయినారు అని అంటున్నారు. పెద్ద పెద్దప్రాజెక్టుల నిర్మాణంతోపాటు అక్కడ కొన్ని కల్చరల్ కార్యక్రమాలు కూడ ఏర్పాటుచేయాలి.

మేజర్ మీడియమ్ ఇండస్ట్రీస్ విషయంలో ఆంధ్రదేశంలో ఇతరులకు విరాళాలు ఇచ్చే ఐటమ్ మాత్రమే కనుపిస్తున్నదిగాని, ప్రభుత్వం తనంతటతాను చేసిన కృషి అగుపడదు. మనం పరిశ్రమలలో వెనకబడిఉన్నాము. మనకు పెద్ద పరిశ్రమలు లేవు. కోర్ ఆఫ్ ది ప్లాన్‌లో మనం లేము. మనకు చిన్న చిన్న ప్రణాళికలు కూడ లేవు. కాటేజ్ ఇండస్ట్రీస్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ విషయంలో మనకు చాలా అన్యాయం జరిగిందని చెబుతున్నాను. కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇస్తామని చెప్పటం జరిగింది తప్పితే, పెద్ద మొత్తాలు ఇంతవరకు మనకు ఇవ్వలేదు. చాలా కంబర్‌సమ్ ప్రొసీజర్ పెట్టి, డిటెయిల్స్ లోకి పోయి, చివరిరోజులలో ఆ డబ్బంతా లేప్స్ అయిందని చెప్పటం జరిగింది. రెండవ పంచవర్ష ప్రణాళికలోని రెండు సంవత్సరాలలో ఇదేవిధంగా జరుగు తున్నది. దీనికి సమగ్రమైన విధానం కేంద్ర ప్రభుత్వాన్ని అడగాలి. "మీరు ఇచ్చిన డబ్బు మేము పోగొట్టుకోదలచుకోలేదు, మీరు చూపే టెక్నికల్ పాయింట్స్‌తోటి, ఆలస్యమనే కారణంతోటి మాకు వచ్చే డబ్బు పోతున్నది. మమ్మల్ని ఏమి చేయమంటారు?" అని కేంద్ర ప్రభుత్వాన్ని మన ప్రభుత్వం అడగాలని కోరుతున్నాను. వారు ఇచ్చేటటువంటి మొత్తము మనము పోగొట్టు

కోకుండా చూచుకోవాలి. ఆ విషయంలో ప్రభుత్వానికి నాకు అభిప్రాయ భేధము ఉన్నదని నేను అనుకోను. "వారు ఇచ్చిన డబ్బు ఎవరికి ఇస్తారు?, ఎక్కడ ఇస్తారు?" అన్నదాంట్లో అభిప్రాయభేధాలు రావచ్చును గాని, ఆ డబ్బంతా ఆంధ్రప్రదేశ్‌లో ఉపయోగించాలనే దాంట్లో మాత్రం వారికి మాకు అభిప్రాయభేధము ఉన్నదని నేను అనుకోను. కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుండి డబ్బు రాబట్టుకొనుటకు ఇద్దరము కలిసి పనిచేయవలసిన అవసరము ఉన్నది.

చిన్న పరిశ్రమలను అభివృద్ధి పర్చకుండా, మనము నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయగలమని అనుకోవటం పొరపాటు అవుతుంది. మనకు కాటేజీ ఇండస్ట్రీస్‌కు రావలసిన డబ్బు రావటంలేదు. ఆ డబ్బును వెంటనే మనం కేంద్రంనుండి అడిగి తీసుకోవాలి, కాటేజ్ ఇండస్ట్రీస్‌కు మనం కావలసిన పోత్సాహము ఇచ్చి కో-ఆపరేటివ్ పద్ధతులద్వారా ఎక్కువ పనిచేయటానికి ప్రయత్నం చేయవలసి ఉన్నది.

బ్లాక్ డెవలెప్‌మెంట్ కౌన్సిల్స్ ఏర్పరచారు. ఆ కమిటీలన్ని పనిచేయ నటువంటి కమిటీలు అవుతున్నవి. ఇదివరకు ఒకసారి మంత్రిగారు చెప్పారు. శాసనసభ్యులనుండి, ప్రజల దగ్గరనుండి రావలసినంత సహాకారం రావటం లేదని వారు చెప్పారు. నేను కూడ వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను ఇక్కడేదో వాటినిగురించి అడుగుతున్నాము గాని, ఊళ్ళలోకి పోయి తగినటు వంటి ఉత్సాహంతో నిరంతరంగా పనిచేయటంలేదు. ఆ సంగతి నేనుకూడ ఒప్పుకొంటాను. చేసేటటువంటి వారికి ఉన్న చిక్కులు కూడ చెప్పకపోతే న్యాయంకాదు. అక్కడకు వెళ్ళి యీపని చేయండి, అని ప్రజలను అడిగినపుడు వారు ముందుకు వచ్చి పనిసేస్తామని చెప్పిన తర్వాత, మేము ఆ ప్రణాళికలను అమలు జరపమని ఇక్కడకు వచ్చి ప్రభుత్వాన్ని అడిగితే మేము చేద్దామను కొన్న పనులకు, ప్రణాళికలకు డబ్బు లేన్స్ అయినదనో, లేదా ఆ స్కీము పోయిందనో, లేక ఆ స్కీములకు డబ్బు లేదనో ప్రభుత్వం చెప్పటం జరుగు తున్నది. మేము అనుకొన్న స్కీములకు డబ్బులేదని ప్రభుత్వం చెప్పటం జరుగుతున్నది. ఇనుము కావాలంటే, దొరకదనో, ఎరువులు కావాలంటే దొరకవనో. ఆ స్కీములు అమలుజరపడానికి రెడీగా ఆఫీసర్స్ దొరకటం లేదనో, అంటున్నారు. మైనర్ ఇర్రిగేషన్ స్కీమ్సు విషయంలో మా జిల్లాలో జరిగింది చెబుతాను. జిల్లా కలెక్టరు అడిగాడు, డిప్యూటీ కలెక్టరు అడిగాడు, కాని, మైనర్ ఇరిగేషన్ ఓవర్‌సీర్ దగ్గర ఎనిమిది నెలలనుండి ఒక స్కీము పడిఉంది. కాబట్టి చాలా త్వరగా పనిసాగించటానికి ప్రభుత్వం పూనుకోకపోతే మనము ప్లానింగ్‌లో దెబ్బతింటాము.

అందువలన యీ రెంటిని కలిపి మనం సరిపుచ్చకపోతే-మన production దెబ్బతినడం వాస్తవం. ధాన్యం 100 కోట్ల రూపాయల వరకు బయటనుండి తెప్పించుకొంటున్నాము. ఆ పని ఆంధ్రదేశం కూడా చెయగలదు. ఆ డబ్బును సరిపుచ్చగలదు. కేవలం ఉత్పత్తి పెంపుచేయడమే ముఖ్యం అనే విషయం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయవలసిందిగా కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ పి. సత్యనారాయణ (సామర్లకోట) : అధ్యక్షా, ఆదిలో మనం ఆంధ్ర ప్రదేశ్ ప్రణాళికను రూపొందించుటకుగాను, 42 కోట్ల రూపాయలు కావలసి sanction కోసం Planning Commission వద్దకు వెళ్ళినపుడు వారు 30 కోట్ల రూపాయలు మాత్రమే sanction చేశారు. ఐతే, తక్కిన 12 కోట్లరూపాయలు కేవలం ఆంధ్ర ప్రదేశ్‌లో వనర్లు లేకపోవడం వలననే మనం కోల్పోయామనే విషయం అందరికీ తెలిసినదే. అయితే వాస్తవానికి ఆంధ్ర ప్రదేశంలో 12కోట్ల రూపాయల వనర్లు లేక పోలేదు. ఆంధ్ర ప్రదేశంలో డెల్టా జిల్లాలు చాలా వున్నాయి ముఖ్యంగా సికింద్రాబాదు, హైద్రాబాదు జంటనగరాలు చారిత్రికంగా పారిశ్రామిక కేంద్రాలుగా అభివృద్ధి చెందివున్నవి. కాని బెంగాల్, బొంబాయి తదితర యితర రాష్ట్రాలతో గనుక పోల్చి చూచుకున్నట్లయితే, ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికంగా చాలా వెనుకబడివున్నమాట వాస్తవమే. ఆంధ్ర ప్రదేశ్‌లో డబ్బులేక పరిశ్రమలు వెనుకబడలేదు. డబ్బుగలవారిలో యింకా పారిశ్రామికదృక్పథం (Industrial mind) అభివృద్ధి కాలేదు. అయితే డబ్బు అపారంగా వున్నదని మాత్రం నేననలేను. కాని గణనీయమైన, మన అవసరాలకు చాలినంత డబ్బు వున్నమాట మాత్రం వాస్తవం. కాని దానిని బయటకు తీసుకరావడమే ప్రస్తుతం పెద్దసమస్యగా పరిణమించింది మన రాష్ట్రములో డబ్బుగలవారు పార్శ్రామిక అభివృద్ధికి తోడ్పడకపోవడానికి కారణం, వారికి పరిశ్రమలలో initiate చేయడమంటేను, దానిలో వుండే బురాక్రటిక్ యింటర్ ఫియరెన్స్ మొదలైన వాటివల్ల వచ్చేచిక్కులు అంటే వారికి చాలా భయంగా వుంది. ఈసందర్భమును పురస్కరించుకొని, మనము, 1956 వ సంవత్సరంలో-పార్లమెంటులో ప్రతిపాదింపబడిన 'Industrial Policy Statement' కు ఒక చిన్న సవరణను ప్రతిపాదించవలసి వుంటుంది కేంద్రం ఆ statement లో - వెనుకబడిన రాష్ట్రాల గురించి - ఏ రాష్ట్రంలో అయితే తక్కువ పరిశ్రమలు ఏర్పాటుకాబడి వుంటవో - ఆ రాష్ట్రమునకు క్రమంగా న్యాయమును కలుగ జేయవలయుననే పదము నొక దానిని చేర్చి, అంతటితో ఆగిపోయారు. 4, 5 సంవత్సరములనుండి వున్న అనుభవాన్ని బట్టి పరిశీలిస్తే ఈనాడు దేశంలో దాగివున్న డబ్బు బయటకు రాకపోవడంవల్లనే ఈనాడు మనం పారిశ్రామికంగా వెనుకబడి వున్నామనే విషయం బోధపడుతుంది. అందువలన మనం యీనాడు - కేంద్ర ప్రభుత్వాన్ని location తో బాటు, allotment ను కూడా

పెంచి, ఒక joint sector ను open చేయించమని ప్రోద్బలపరచవలసి యున్నది Private capital, state capital రెండూ కలిపి joint sector కనుక open చేసి నట్లయితే - కావలిస్తే కేంద్రానికి అందులో 50% basis మీద పెత్తనం యివ్వవచ్చును. Capital లో కూడా 50% basis మీద పెత్తనం యివ్వవచ్చు. Initiate చేయడం మాత్రం ప్రభుత్వం నిర్వహించినట్లయితే అప్పుడు గుప్తంగా వున్న ధనం కొంతవరకు బయటకు రావడానికి అవకాశం కలుగుతుంది. అందువలన దేశానికికూడా తగినంత ప్రయోజనం చేకూరుతుంది. అందులో 5 సంవత్సరాల పాటు guaranteed dividend కూడా యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించవచ్చు లాభనష్టాలతో నిమిత్తంలేకుండా. 12% లాభం వరకు 8 సంవత్సరాల పాటు యివ్వగలమని అభిప్రాయాన్ని ఖచ్చితంగా కేంద్రానికి పంపితే, ఒకటి, రెండు సంవత్సరాలలో ఆంధ్ర ప్రదేశ్ కు 10 కోట్ల రూపాయల వరకు చేకూరే వీలుకలుగుతుంది. ఈ విషయాన్ని తిరిగి శ్రద్ధగా ఆలోచించి, ఆ విధంగా చేయగలరని ఆశిస్తూ యింతటితో ముగిస్తున్నాను.

*ప్రణాళిక శాఖామంత్రి (శ్రీ వి. బి. రాజు): అధ్యక్షా, సభ్యులు సూచించిన ప్రతి చిన్న విషయానికీ సమాధానం యివ్వడానికి అవకాశంలేదు. ఈ సమయంలో గౌరవ సభ్యులకు మనవి జేయవలసిన ముఖ్యమైనవిషయాలను క్లుప్తంగా వివరిస్తాను.

ఈనాడు ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రణాళిక మొత్తంలోని 175 కోట్ల రూపాయలు పరంగములో ఎంత పంపకం చేయవలయుననే విషయాన్ని పునర్విచారణ చేయవలసి ఉన్నది. అయితే ఈ 175 కోట్ల రూపాయలలో 120 కోట్ల రూపాయలు ఆంధ్రప్రాంతమునకనీ, 55 కోట్ల రూపాయలు తెలంగాణా ప్రాంతమునకనీ విభాగింపబడివున్నది. ఈ అంకెలను percentage ప్రకారం చూపినట్లయితే— ఆంధ్రకు 68%; తెలంగాణాకు 32% ప్రకారం అవుతుంది. మన ప్రణాళికాకాలంలో రెండవ సంవత్సరం ముగిసి ప్రస్తుతం మూడవ సంవత్సరం జరుగుతున్నది. ఈ మూడు సంవత్సరాలలో మనం ఎంత ఖర్చు పెట్టగలిగాము, తక్కిన రెండు సంవత్సరాలలో, ఇంకా ఎంత ఖర్చు పెట్టవలసి యున్నదనే విషయాన్ని యోచించవలసిన తరుణమిది. ఈ మూడు సంవత్సరాలలోను, — అంటే యీ సంవత్సరముకూడా ఖర్చయితే — 120 కోట్ల రూపాయలలో 50% ఆంధ్రప్రాంతంలో ఖర్చయింది. అంటే Plan లోని చివరి రెండు సంవత్సరాలకూ యింకా 50% ఖర్చుకావలసివుందన్నమాట. అదేవిధంగా తెలంగాణాలో 42% ఖర్చయింది. తక్కిన రెండు సంవత్సరాలకూ 58% మిగిలివుంది. ఇప్పుడు మనం ఈ రెండు balance లనూ సమన్వయ పరచుకొనవలసి యున్నది. అందుకు మొదట మనం plan ను item వారీగా

పరిశీలించవలయును అంతే — వ్యవసాయానికి ఎంత కేటాయించవలెను, పరిశ్రమలకొరకు ఎంత కేటాయించవలెను, communications కు ఎంత కేటాయించవలెను, Revenue Account క్రింద ఎంత ఖర్చు పెట్టవలయును? Loan Account క్రింద ఎంత ఖర్చు చేయవలయును, ఈవిధంగా పరిశీలిస్తూ, రాష్ట్రానికి region వారీగా ఎంతఖర్చు కావలసియున్నది కూడా గమనించవలెను. ఆంధ్ర, తెలంగాణా regions లో balance ఏ విష్పత్తిలో వున్నది మొదలైనవికూడా గమనించవలెను; ఈ దృష్టితోనే నేను ఆఖరు విషయానికి ఎక్కువ priority ఇస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని సంపూర్ణంగా ఆలోచించింది. ఆంధ్ర తెలంగాణా ప్రాంతములలో ఖర్చు చేయవలసిన వివరాలనుకనుక చూపినట్లయితే—4½ కోట్ల రూపాయలు గనుక 1958–59 వ సంవత్సరములో తెలంగాణా ప్రాంతములో అధికముగా ఖర్చు చేసినట్లయితే ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల balance ఒక level లోకి వస్తుంది. అయితే, ఈసంవత్సరం తెలంగాణా ప్రాంతమునకు ఇచ్చిన provision గాకుండా ఇంకా అదనంగా 4½ కోట్ల రూపాయలు ఒకేసారి ఈ సంవత్సరములో యింతడబ్బు తెలంగాణాలో ఖర్చుచేయడం సాధ్యమా అనేవిషయంకూడా ఆలోచించాము. అది అసాధ్యమని తేలింది. అందుకని, ఈ సంవత్సరం ప్రణాళికలో తెలంగాణా ప్రాంతముకు కేటాయించిన దానికన్న అదనంగా మూడుకోట్ల రూపాయల వరకు ఖర్చు చేయవలయునని ప్రభుత్వ యంత్రాగానికి ఒక సలహా యివ్వబడినది. దానికి సంబంధించిన schemes తయారు చేయుటకుగాను Planning Commission ను అభ్యర్థిస్తున్నాము. మా అభ్యర్థనలో 1958–59 వ సంవత్సరంలో తెలంగాణా ప్రాంతమునకు కేటాయించిన 9 కోట్ల రూపాయలు చిల్లరగాక అదనంగా 3 కోట్ల రూపాయలు గనుక ఖర్చు చేసినట్లయితే తెలంగాణా, ఆంధ్రప్రాంతాలఖర్చు దాదాపు ఒకే level కు వస్తుందనికూడా సూచించివున్నామని ఈ సమయములో శాసనసభ్యులకు మనవి జేయవలసియున్నది. రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. 1958-59 సంవత్సరంలో 3 కోట్లు అధికంగా యివ్వమని Planning Commission వారిని అర్థించబోతున్నాం.

గౌరవనీయ సభ్యులు ముఖ్యంగా నాగార్జున సాగర ప్రాజెక్టు విషయంలోను, power విషయంలోను, Industries విషయంలోను కొన్ని సూచనలు చేశారు. కొంత విమర్శనకూడా చేశారు. మొన్న నేనొక ప్రశ్నకు సమాధానం చెబుతూ 1958-59 సంవత్సరంకొరకు 42 కోట్ల రూపాయలు అడిగితే 30 కోట్లకే ఒప్పుకున్నారని చెప్పాను. దానికి కారణాలుకూడా అప్పుడే చెప్పాను. కేంద్ర ప్రభుత్వంవారు ఇచ్చే డబ్బుకూడా మనం ఎంత తీసుకురాగలుగుతామో దానినిబట్టే ఉంటుంది. లేక ఎంతశక్తి ఉన్నదో అంతే యివ్వగలుగుతారు గాని అంతకు మించి యివ్వలేరని చెప్పాను.

నాగార్జున సాగర్ ప్రాజెక్టుమీద 175 కోట్ల రూపాయల plan లో మొత్తం 5 సంవత్సరాలకు 32 కోట్ల రూపాయలు కేటాయించబడి ఉన్నాయి. ఎంతవరకయితే ఆ 32 కోట్ల రూపాయలను ఎక్కువ చెయ్యమో, అంతవరకు కూడా మనం 58-59 programme లో దానికి ఎక్కువ చెయ్యలేము. నాగార్జున సాగర్ విషయంలో ఇంతవరకు ఏమి జరిగిందో నేను సూక్ష్మంగా మనవి చేస్తాను. నాగార్జున సాగర్ మీద ఉన్న provision మొత్తం 5 సంవత్సరాలకు 32 కోట్ల 30 లక్షల రూపాయలు మొట్టమొదటి రెండు సంవత్సరాలలో 11 కోట్లు ఖర్చుపెట్టాము. 3 వ సంవత్సరంలో 7 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబోతున్నాం, అంటే 18 కోట్ల రూపాయలు నాగార్జునసాగర్ ప్రాజెక్టు మీద మొట్టమొదటి 3 సంవత్సరాలలో ఖర్చు అవుతున్నది. మిగిలిన 14 కోట్ల రూపాయలు మిగతా రెండు సంవత్సరాలలో సంవత్సరమునకు 7 కోట్ల రూపాయల చొప్పున కేటాయించడానికి అవకాశం ఉన్నది. ఈ planలో నాగార్జున సాగర్ కొరకు ఎంత అయింతే provide చేశామో 32 కోట్ల రూపాయల పై చిల్లర దానికి అనుగుణ్యంగానే phasing జరుగుతున్నది. Planning Commission వారి దగ్గరకు ఎక్కువ డబ్బుకొరకు పోయేదానికి ముందు మన ప్లానును మనం రివైజ్ చేసుకోవాలి. 175 కోట్ల రూపాయల ప్లాన్‌లో తక్కిన పద్దుల మీద డబ్బు తగ్గించి 40 కోట్ల రూపాయలో, 50 కోట్ల రూపాయలో దీనికి కేటాయించి, యింతవరకు ఎంత ఖర్చుపెట్టామో దానిని మినహాయించి మిగతాదానికొరకు యిది యివ్వమని అడగడం సవ్యమైన విషయం. మొత్తం ప్రావిజన్ మార్చుకోకుండా ఫేజింగ్ మార్చడానికి వీలులేదు అని మనవి చేస్తున్నాను. ఒకవేళ మొత్తం డబ్బు మూడుసంవత్సరాలలో ఖర్చుపెట్టేటట్లయితే మిగతా సంవత్సరాలలో నాగార్జునసాగర్‌కు ఖర్చుపెట్టడానికి డబ్బు ఎక్కడనుంచి వస్తుంది? ఆ అడ్మినిస్ట్రేషన్ మెషినరీఅంతా ఏమిచేయాలి? కాబట్టి పంచవర్ష ప్రణాళికలో ఉన్న బేసిక్ ప్రావిజన్‌నే మార్చాలి. దానికొరకు శాసన సభ ముందుకు రావలసిఉంటుందేమో. ఈ సంవత్సరం ప్రోగ్రెస్‌కూడా చూసుకొని రాష్ట్రప్రభుత్వం ఈ 170 కోట్ల రూపాయలలో మిగతా పద్దులలో విషయంలో కూడా ఏ పద్దు క్రింద ఎంత మిగులుతుంది, ఎంత అవసరం ఉన్నది అనేదానిని పునః పరిశీలనచేసి రి అప్రోప్రియేషన్ చేయవలసి ఉంటుంది. అందుచేత నాగార్జునసాగర్ విషయంలో యింతకన్న ఎక్కువ మనవిచేయలేను. రెండవది కేంద్రం తీసుకోవాలా, తీసుకోకూడదా అనే విషయం కూడా మొట్టమొదటే ప్లాన్ తయారుచేసినప్పుడే దానియొక్క పాలసీని డిటర్మిన్ అయిఉండవలె. ఇప్పుడు మధ్యలో కేంద్రంతీసుకోవాలి అన్నట్లయితే అది సంభవముఅవుతుందో కాదో నేను చెప్పలేను. ఇక వడ్డీ విషయం. అసలు మనకు ఎంత మొత్తం అప్పు ఉన్నదో దానిమీద ఫైనాన్స్ కమిషన్‌వారు చేసిన రికమెండేషన్‌ను దృష్టిలో

పెట్టుకొని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తుంది. ఇప్పుడు దొరికిన లెక్కల ప్రకారం మనకు యిప్పుడున్న పబ్లిక్ డెట్ 147 కోట్ల రూపాయలు ఉన్నదని ఉన్నది. ఈ సంవత్సరం యింకా 20 కోట్ల రూపాయలు కావచ్చు. ఈ 160 కోట్ల రూపాయలలో కేంద్రప్రభుత్వ అప్పు ఎక్కువభాగమే ఉండవచ్చు. దీనిలో ఈ వడ్డీని ఏ విధంగా తగ్గించాలి, ఎన్ని ఇన్‌స్టాల్ మెంట్స్‌లో యివ్వాలి అనే విషయాలు భారతదేశంలో మొత్తం అన్ని రాష్ట్రాలకు సంబంధించిన విషయము. ఇరిగేషన్ ప్రాజెక్టులమీద యిచ్చిన అప్పుకు, ఇండస్ట్రియల్ ప్రాజెక్టుకు యిచ్చిన డబ్బుకు ఎంత వడ్డీ ఉండవలెనన్న విషయం కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించవలసిఉంటుంది. ప్రత్యేకంగా ఈ ఒక్కదానికే కాదు. కాని ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం తగిన ఒత్తిడి చేస్తున్నది. తగిన రిప్రజెంటేషన్ చేస్తున్నది.

ఇక పవర్ విషయం కూడా మీతో మనవిచేస్తున్నాను. ఈ పద్ధ కూడా మారవలసిన అవసరం ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు ఎక్కువ కావడంలేదు అనే విషయం పదేపదే చెప్పవలసిన అవసరంలేదు ఇండస్ట్రియల్ ప్లాన్ విషయంలో ఉన్న పాలసీని మీరు గుర్తించాలి. మేజరు ఇండస్ట్రీస్ అన్నికూడ కేంద్ర ప్రభుత్వంయొక్క సెక్టారులోనే ఉన్నాయి. మీడియం ఇండస్ట్రీస్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, కాటేజ్ అండ్ హోమ్ ఇండస్ట్రీస్ ఇవి రాష్ట్ర ప్రభుత్వ సెక్టారులో ఉన్నాయి. దీని కొరకు మన ప్లానులో 14 కోట్ల 42 లక్షల రూపాయలు ప్రావిజన్ ఉన్నది. అందులో కొంతభాగము అప్పులిచ్చేవికూడా ఉన్నాయి. షుగర్ ఫ్యాక్టరీకి, స్పిన్నింగు మిల్సుకు కొంత భాగం అప్పు యివ్వవలసిఉంటుంది. షుగర్ ఫ్యాక్టరీ విషయంలో మనవల్ల కొంత పొరపాటు జరిగింది. ఇతరత్రాకూడా కొంత పొరపాటు జరిగింది. కో-ఆపరేటివ్ సొసైటీస్ సకాలంలో డబ్బు వసూలు చేయకపోవడంవల్ల యీ పొరపాటు జరిగింది. ఇండస్ట్రీస్ ఫైనాన్సు కార్పొరేషన్ సెంటరు దగ్గరనుంచి అప్పుతీసుకుందామని కుతూహలపడ్డాము. కాని వీళ్ళు ఆలస్యం చెయ్యడంవల్ల ఆ డబ్బు ఇతర రాష్ట్రాలవారికిస్తున్నారు. మనం పోయేటప్పటికల్లా డబ్బులేదు. ఇంతలోపల ఫారెన్ ఎక్ఛేంజి డిఫికల్టీస్‌కూడా వచ్చాయి. కాని యీమధ్యనే యీ ఫారెన్ ఎక్స్ఛేంజి డిఫికల్టీ కొంత తగ్గిపోయింది. మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వం యీవిషయంలో ఒత్తిడి చేస్తున్నది. కో-ఆపరేటివ్ బేసిస్‌మీద స్టార్టు చేయాలనుకున్న 5 షుగరు ఫ్యాక్టరీస్‌క్రింద ఇవ్వండి. లేకపోతే 3,4 ఐనా నిర్మాణం చేయడానికి అవకాశం ఇవ్వమని మేము వత్తిడి చేస్తున్నాము.

సింగరేణి కాలరీస్ విషయంకూడ దానికొరకు కేంద్ర ప్రభుత్వాన్ని 6 కోట్లు అప్పు అడిగాము. వారు కంట్రోలింగ్ దాంటో వాయిస్ కావా

అన్నారు. సింగరేణి కాలరీస్ మీద కూడ రాష్ట్ర ప్రభుత్వానికి చాలా పెద్ద షేరు హోల్డింగు ఉన్నది. దానిలోమటుకు రాష్ట్ర ప్రభుత్వం కంట్రోలు వదలుకోదలచుకోలేదు. కనీసం 4 కోట్ల రూపాయలైనా ఇవ్వండి మేము ప్రొడక్షను డబుల్ చేస్తామని చెప్పాము. ఆ విషయముకూడా ఆలోచనలో ఉన్నది. యీ అప్పుయివ్వడానికి త్వరలో ఏర్పాటుచేయవలెనని మేము ఆశిస్తున్నాము.

ఇక ఇండస్ట్రీస్ విషయంలో బోధన్ న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసే విషయం, వైజాగ్‌లో Marine కు సంబంధించిన ఫ్యాక్టరీ విషయం కూడా ఆలోచనలో ఉన్నది. కాని ఇవన్నీ వెంటనే రాగలుగుతాయనే విశ్వాసంలేదు. దీనికి కారణం ఫారెన్ ఎక్స్ఛేంజి డిఫికల్టీస్. ఈ మధ్యనే నేషనల్ డెవలెప్‌మెంట్ కౌన్సిలువారు మూడు వందలకోట్ల రూపాయలు ప్లానులో వేరే భాగంగా ఉంచమని సలహా ఇచ్చారు. ఇంతవరకు ఏ ప్రాజెక్టు అయితే స్టార్టు చేయబడలేదో, వాటిని పునరాలోచన చేయవలెనని చెప్పారు. అందుచేత ఇది ఒక ఆలిండియా ప్రాబ్లెమ్‌గా వచ్చిపడింది. ఆంధ్ర ప్రదేశ్‌లో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కావాలనంటే కేంద్ర ప్రభుత్వమే సెంట్రల్ సెక్టారులోనే ఏదైనా గట్టి పట్టుపట్టి చేయాలి. మనకు స్టీల్ మిల్ కావాలని కూడా రిప్రజెంట్ చేశాము. రాష్ట్ర ప్రభుత్వం ఎంత చేయాలో అంత ప్రయత్నమూ చేస్తూనే ఉన్నది. అన్ని కమిటీస్‌లో, కౌన్సిల్సులో కూడా యీ విషయం కాని మేజరు ఇండస్ట్రీస్ విషయంలో ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వ కంట్రోలు ఉన్నవాటిని పడిపోకుండా ఉత్పత్తిని ఎక్కువ చేయడంలో సహాయం చేస్తున్నది. ప్రైవేట్ సెక్టారులోకూడా ఎక్స్‌పాన్‌షన్ ఆఫ్ సిర్‌పూర్ పేపరు మిల్సు, ఆల్విన్ మెటల్ ఫ్యాక్టరీ, ఏజ్‌బెస్టాస్ ఫ్యాక్టరీ యివన్నీ పడిపోకుండా వాటిని కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నది. ఇండస్ట్రీస్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయగలుగుతుందో నేనేమి చెప్పలేను. స్మాల్ స్కేల్, మీడియమ్ ఇండస్ట్రీస్‌లో ఎక్కువపని జరుగుతున్నది. అది యింకా తీవ్రంగా జరిపిస్తాము. ఆంధ్రప్రదేశ్ ప్లానులో ముఖ్యంగా అగ్రికల్చర్ ప్లాన్ సగానికన్న ఎక్కువగా ఇరిగేషన్ క్రింది వ్యవసాయానికి సంబంధించిన కార్యక్రమాలక్రింద ఖర్చు అవుతున్నది. స్టేట్ సెక్టార్‌లో గల పవర్ ప్రొడక్షన్, నాగార్జునసాగర్ విషయాలు, ఇరిగేషన్ విషయాలు మనవిచేశాను. మైనర్ ఇరిగేషన్ విషయములో ఎక్కువ విశేషమేమీ లేదు. కాన్‌రెఫన్స్ కూడా కాబోతున్నది. చెరువులు బాగుచేయించటం మొదలైన విషయాలలో ఎక్కువ శ్రద్ధ తీసుకోబోతున్నది. కాని పవర్ విషయంలోనే తీవ్రంగా ఆలోచించాలి. 175 కోట్ల రూపాయల ప్లాన్‌లో 28 కోట్ల రూపాయలు మాత్రమే దీనిక్రింద ప్రొవిజన్ ఉన్నది. పవర్ కన్‌సమ్‌షన్ విషయంలో తక్కిన రాష్ట్రాలతో పోల్చినప్పుడు

చాలా లో లెవెల్‌లో ఉన్నాం. మద్రాసుతో పోల్చినప్పటికి మనం చాలా లో లెవల్‌లో ఉన్నాం. వీటికి ఈ ప్రావిజన్ చాలదు. ప్లానులో వీటికొరకు తక్కువ డబ్బు కేటాయించబడింది. 1956 సంవత్సరంలో ప్లాన్ తయారైనప్పుడు ఎందుకు దీనిమీద శ్రద్ధచూపించలేదో, లేక ప్లానింగ్ కమిషన్ వద్దన్నదో నాకు తెలియదుగాని ఈ 28 కోట్లరూపాయలు మట్టుకు చాలదు. ఇంకా ఎక్కువ చేయవలె.

ఈ power క్రింద మొట్టమొదటి రెండు సంవత్సరాలలోనే 15½ కోట్ల రూపాయలు ఖర్చుచేశాము. 1958-59 సంవత్సరంలో 18.39 కోట్ల రూపాయలు provide చేస్తున్నాము. మొదటి మూడు సంవత్సరాలలోనూ 18.6 కోట్ల రూపాయలు ఈ power క్రింద ఖర్చుచేస్తున్నాము. మిగతా రెండు సంవత్సరాలలోనూ సంవత్సరానికి 5 కోట్లుచొప్పున 10 కోట్ల రూపాయలు ఖర్చుచేయవలసియున్నది. ఇప్పుడు plan లో ఉన్న provision కు అనుగుణంగానే రాష్ట్రప్రభుత్వ పక్షాన ఈ phasing చేస్తున్నాము. ఇంతకన్నా ఎక్కువగా provide చేయాలంటే plan యొక్క base నే మార్చవలసిన అవసరం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఇది ఈనాడున్న పరిస్థితి. Community Development ను గురించి చర్చించడానికి అవకాశాలు ఉంటున్నాయి. చర్చిస్తున్నాము. ఇది ఒక్కరోజులో చర్చిస్తే బాగుపడేదికాదు. దీనిని గురించి చాలా చర్చలు సాగించవలసియున్నది. నేను ఇప్పుడు ఎక్కువసమయం తీసుకో దలచుకోలేదు. అసలు మనకున్న resources యొక్క position ను గుర్తుంచుకోవాలి. మొట్టమొదట plan తయారుచేసినప్పుడు 4 రూపాయలు మనం ఇస్తే 7రూపాయలు వారు ఇచ్చేటట్లుగా ఏర్పాటు చేసుకున్నాము. మొత్తం 175 కోట్లలో 120 కోట్ల రూపాయలవరకూ బయటనుంచి రావాలనుకున్నాము. 55 లేక 56 కోట్ల రూపాయలవరకూ మనం ఇక్కడ సేకరిస్తామనుకున్నాము. కాని జరిగినదేమంటే — ఈ సంవత్సరం 18 కోట్ల రూపాయలు ఇస్తామన్నారు; క్రిందటి సంవత్సరం 18 కోట్లు ఇచ్చారు. మొట్టమొదటి సంవత్సరం లెక్కలు ఇంకా సరిగా తేలలేదు, కాని బహుశా 14 కోట్లు ఇచ్చిఉండవచ్చు. ఈరకంగా వారు 50 కోట్లరూపాయలు ఇచ్చారు. తక్కినదంతా మనం తెచ్చుకున్నాము. మన ప్రభుత్వం ఏమీ లోపంచేయలేదు. Budget లో economy చూపించి, addition taxation వేసే కృషిచేసింది. కాని ఎంతమాత్రమూ లోపం చేయలేదు అని మనవిచేస్తున్నాను. కాని మొట్టమొదట అనుకొన్న propostion మారినది. 2 : 3 అంటే — వారు 3 రూపాయలు ఇస్తే మనం 2 రూపాయలు తేవలసియున్నది. మొట్టమొదట plan కు estimates తయారు చేసేటప్పుడు మనకున్న resources దృష్ట్యా వారు 7 రూపాయలు ఇస్తే మనం 4 రూపాయలు తేవడానికి వీలుంటుం దనుకొన్నాము. కాని ఇప్పుడు ఆచరణలో

నున్న పద్ధతిప్రకారం వారు 3 రూపాయలు ఇచ్చి నట్లయితే మనం 2 రూపాయలు తేవలసి యున్నది. State Government మీద ఎక్కువభారం పడుతోంది. State Government ఉన్న resources ను బట్టి non-development works ను అన్నింటినికూడా ఆపి development works కు మాత్రమే డబ్బు సేకరించవలసిన అవసరం ఏర్పడుతోంది. అందుచేత మనం 12 కోట్ల రూపాయలు తెస్తే వారు 18 కోట్లు ఇచ్చినప్పుడు ఇది మనకు గౌరవ ప్రదమే (creditable). State Government విషయంలో ఏమి లోపంలేదని మరో మారు మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం ప్లాను 30 కోట్లు రూపాయలే కాదు. దీనితోపాటు Centrally sponsored schemes చాలా ఉన్నాయి. వాటిని State Government చేయిస్తుంది. Central Government finance ఇస్తుంది. దాదాపు 2½ కోట్ల రూపాయల Schemes ఉన్నాయి. Plan కు బయట కొన్ని development works చేస్తున్నాము. Plan లో వేయకపోయినప్పటికిన్ని పరిస్థితులనుబట్టి కొన్ని development works అవసరమయ్యాయి. రోడ్డు బ్రిడ్జి మొదలైనవి అవసర మవుతున్నాయి. అవి plan రచించేటప్పుడు వారి దృష్టికి రాలేదు. వీటి క్రింద క్రిందటి సంవత్సరం 3 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నాము. 30 కోట్ల రూపాయలే కాకుండా (outside the plan) plan కు బయట క్రిందటి సంవత్సరం 3 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయని మరోసారి చెబుతున్నాను. బహుశా, ఈ సంవత్సరం అంత ఖర్చు ఉండదు. Normal development works లో కొంత progress ఉన్నది. ఇట్టి పనులలోనే ఎక్కువగా ఖర్చు అవుతున్నది. Non-development items లో కూడా ఎక్కువ ఖర్చు అవుతున్నది. Police ను ఎక్కువ చేయాలనో, తాలూకా ఆఫీసుకు building ను కట్టించాలనో, Collectorate Office ను strengthen చేయాలనో-ఈవిధంగా non-planned and non-development works కు కూడా ఎక్కువ ఖర్చుఅవుతున్నది మన దగ్గరున్న resources ను బట్టి తీరా plan వచ్చేటప్పటికల్లా ఇబ్బందికి గురి కావలసి వస్తోంది. కనుక, central contribution, central subsidy ఎక్కువగా కావలసివస్తోంది. ఈ విషయాలన్నీ మనం ఒక అరగంటలోనో, పావుగంట లోనో చర్చించి నిర్ణయాలు తీసుకుంటే జరిగేవి కావు. ఈ financial year close అయ్యేలోపున State Planning Board కానీ, ఇతర bodies గానీ, కూర్చొని సమగ్రంగా చర్చించి plan revision ఎట్లా ఉండాలి అనేది నిర్ణయించాలి. New requirements and new needs ను దృష్టిలో పెట్టుకొని ఆలోచించ వలసిన అవసరం ఉన్నది. నేను ఈ సమయంలో చెప్పగలిగిన విషయం ఇంతే.

మిస్టర్ స్పీకర్ : రేపు ఉదయం 8½ గంటలవరకూ సమావేశం వాయిదా వేయడమైనది.

The House then adjourned till Half past Eight of the clock on Saturday, the 5th July 1958.